RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న  కరీంనగర్  సంపుటి :17  సంచిక :249  శనివారం, జనవరి 3, 2026  పేజీలు 20,  వెల 5/-

## మూసీ పునరుజ్జీవంతో నగరానికి మహర్దశ

- గోదావరి జలాలతో నిరంతరంగా ప్రవాహం
- మూసీ పరివాహకరంలో నైట్ బజార్‌ల అభివృద్ధి
- నిర్వాసితులకు పక్కా ఇళ్లు కట్టించి ఇస్తాం
- మూసీ పొడువునా ఎలివెటెడ్ కారడార్ల నిర్మాణం
- అంతర్జాతీయ కన్సల్టెంట్లతో ప్రణాళికలు
- డిపిఆర్ సిద్ధం కాగానే ఎమ్మెల్యేలకు వివరణ
- కొందు కావాలనే మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు
- అసెంబ్లీలో మూసీ అభివృద్ధిపై సిఎం రేవంత్ వివరణ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మూసీ పునరుజ్జీవనంతో హైదారబాద్ ఖ్యాతిని మరింత పెంచడంతో పాటు, మెరుగైన నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. మూసీ పొడువునా గోదావరి నీటిని పారించి సుందరంగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ క్రమంలో నిర్వాసితులకు పునరావసం కూడా కల్పిస్తామని అన్నారు. నిజాం ఎంతో ముందుచూపుతో మూసీ పొడవునా మంచి కట్టడాలు కట్టి ఆదర్శంగా నిలిచారని అన్నారు. -మిగతా2లో

## అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్

గన్ పార్క్ వద్ద ధర్నా..ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు
సభలో మాట్లాడనీయకుండా మైక్ కట్ చేస్తారా
స్పీకర్ తీరుపై హరీష్ రావు అసహనం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. సీఎం మాట్లాడిన తర్వాత సభలో మాట్లాడేందుకు, నిరసన తెలిపేందుకు అవకాశం ఇవ్వడం లేదని ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఆరోపించారు. సభలో ప్రభుత్వం పెట్టే బిల్లులపై చర్చకు దూరంగా ఉండాలని నిర్ణయించారు. ఎమ్మెల్యేల ప్రవేశద్వారం వద్ద వారు ఆందోళనకు దిగారు. స్పీకర్ -మిగతా2లో



## మూసీకంటే కంపుగా రేవంత్ వ్యాఖ్యలు: హరీష్



## ముఖ్యమంత్రికి డబ్బా కొట్టాలా?

స్పీకర్ తీరుపై జగదీశ్ రెడ్డి అసహనం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై చర్చ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానాలు ఇవ్వలేకపోయిందని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి మండిపడ్డారు. ఈ అంశంపై సీఎం మాట్లాడిన తర్వాత మాట్లాడేందుకు బీఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వలేదు. బీఆర్ఎస్ సభ్యులు ముఖ్యమంత్రిని దూషిస్తున్నారని, ముఖ్యమంత్రిని దూషిస్తానంటే మైక్ 2

## కేసీఆర్ సభకు రాకపోతే బీఆర్ఎస్ పని ఖతం

'హరీశ్ రావు ట్రబుల్ షూటర్ కాదు, బబుల్ షూటర్'
అసెంబ్లీకి కేసీఆర్ మళ్లీ డుమ్మా



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కేసీఆర్ తప్పు చేయకపోతే సభకు రావాలని కవిత అభిప్రాయం వ్యక్తం చేశారు. శాసనమండలి వద్ద మీడియా ప్రతినిధులతో కవిత ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఈ సందర్భంగా కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడంపై కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ సభకు రాకపోతే బీఆర్ఎస్ పని ఖతమైనట్లేనన్నారు. సభకు రాకుండా పిల్ల కాకులకు సభాసమయాన్ని వదలొద్దని కేసీఆర్‌కు -మిగతా2లో

## స్కూలు బస్సు బోల్తా.. తప్పిన ప్రమాదం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం గణెళిశ్‌పాడు వద్ద స్కూల్ బస్సు అదుపుతప్పి కాల్వలో బోల్తా పడింది. వేంసూరు మండలం మద్దులగూడెంలోని వివేకానందా విద్యాలయం నుంచి సుమారు వంద మంది విద్యార్థులతో గణెళిశ్‌పాడు, -మిగతా2లో

## మాంజా పంజా..? తస్మాత్ జాగ్రత్త..

చైనా మంజా వాడితే కఠిన చర్యలు
సోదాలు చేపట్టిన సైబరాబాద్ పోలీసులు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** నైలాన్ 'చైనీస్' మాంజా, గాజు లేదా లోహంతో కోటింగ్ చేసిన పదునైన దారాల వినియోగం వల్ల రాష్ట్రంలోని ఇటీవల వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆకాశంలో ఎగిరే గాలిపటం ఆనంద హేతువైతే, అదే రోడ్డుపై పడే మాంజా దారం మృత్యువకు కారణం అవుతోంది. ఇది శోఛనీయం. మనుషులు, జంతువులు, పక్షుల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తోంది. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మియాపూర్ ? 2



## గూడ్స్‌కి వాహనాలపై 7.5 శాతం లైఫ్ టాక్స్



ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ స్టేషన్స్ ఏర్పాటు
వాహనసారథిలో చేరిన తెలంగాణ రాష్ట్రం
మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో మోటారు వాహనాల పన్ను విధానంలో మార్పులు చోటు చేసుకున్నాయి. శుక్రవారం రవాణా శాఖలో తెలంగాణ మోటారు వాహనాల పన్ను సవరణ చట్టంపై శాసన సభలో చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. 4 వీలర్ తేలికపాటి గూడ్స్ వాహనాలకు త్రైమాసిక టాక్స్ ఉండేదని ప్రస్తావించారు. రవాణా శాఖ నిపుణులతో చర్చించి గూడ్స్‌కి సంబంధించిన వాహనాలపై లైఫ్ టాక్స్ విధిస్తూ 7.5 శాతానికి అమలు చేశామని వివరించారు. ఇది కొత్తగా రిజిస్టకనేషన్ అయ్యే వాహనాలకు మాత్రమే -మిగతా2లో

## కవిత కెసిఆర్ వదిలిన బాణమే

అందులో అనుమానం లేదన్న కోమటిరెడ్డి
సిఎం రేవంత్ అంటే అభిమానమని వ్యాఖ్య

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ వదిలిన బాణం కవిత అని ఆయన అభివర్ణించారు. కవిత కన్ఫ్యూజన్‌లో ఉండి ప్రజలను కన్ఫ్యూజ్ చేస్తోందని వ్యంగ్యంగా అన్నారు. కవిత ఏ పార్టీలో ఉందో స్పష్టం చేయాలంటూ మంత్రి కోమటిరెడ్డి డిమాండ్ చేశారు. తన తండ్రి -మిగతా2లో



## ఆకస్మిక వరదలు..17 మంది మృతి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఆఫ్ఘనిస్తాన్‌ను ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. వరదలు కారణంగా 17 మంది మృతి చెందారని, 11 మంది గాయపడినట్లు ఆఫ్ఘానిస్తాన్ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. హెరాత్ ప్రావిన్స్‌లోని కబ్కాన్ జిల్లాలో గురువారం ఒక ఇంటి పైకప్పు కూలిపోవడంతో ఐదుగురు కుటుంబ సభ్యులు మృతి చెందారు. -మిగతా2లో



## మూసీ ప్రణాళికలను స్పష్టం చేయాలి

- పేదలకు అన్యాయం జరగకుండా చూడాలి
- అసెంబ్లీలో ఎఐఎం సభ్యుడు అక్బరుద్దీన్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మూసీ ప్రక్షాళనతో నిరుపేదల బతుకులు చితికిపోవద్దని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ అన్నారు. అసలు మూసీ ప్రక్షాళన ఎక్కడి నుంచి ఎక్కడి వరకు చేస్తారని ప్రశ్నించారు. వికారాబాద్ నుంచి గండిపేట వరకు ప్లాన్స్ ఏంటో చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ండో రోజు అసెంబ్లీ -మిగతా2లో

## జలవివాదాల పరిష్కారానికి చొరవ

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

జల వివాదాల పరిష్కారానికి కేందప్రభుత్వం సంపూర్ణ సహకారం అందజేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి ఓ కమిటీని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఆ కమిటీని కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ నోటిపై చేసిందని తెలిపారు. -మిగతా2లో



## మూసీకంటే కంపుగా రేవంత్ వ్యాఖ్యలు: హరీష్

-మొదటి పేజీ **తరువాయి** : సీఎం రేవంత్ రెడ్డి మాటలు మూసీ కంటే కంపుగా ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. సభలో ఉన్న సభ్యులందరికీ సమానమైన హక్కులు ఉంటాయని ఆయన తెలిపారు. సభ్యుల హక్కులను కాపాడాల్సింది స్పీకరేనని స్పష్టం చేశారు. ఏడు రోజులు సభ నడుపుతామని బీఏసీలో చర్చించామని హరీశ్‌రావు తెలిపారు. కానీ బీఏసీ కాపీలో 7 రోజులు అని ఎక్కడా లేదని పేర్కొన్నారు. సభ ఎజెండా వివరాలు అర్ధరాత్రి 2 గంటలకు వస్తే.. సభ్యులు ఎలా ప్రిపేర్ అవుతారని ఆయన ప్రశ్నించారు. కాగా, రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మూసీ సుందరీకరణ అంశంపై చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని వ్యాఖ్యానించారు. దీనిపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. సీఎం వ్యాఖ్యలపై చర్చించేందుకు సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు. కానీ అందుకు స్పీకర్ నిరాకరించడంతో బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు.

## ముఖ్యమంత్రికి డబ్బా కొట్టాలా?

-మొదటి పేజీ **తరువాయి** : బీఆర్ఎస్ సభ్యులు ముఖ్యమంత్రిని దూషిస్తున్నారని, ముఖ్యమంత్రిని దూషిస్తానంటే మైక్ ఇవ్వనని స్పీకర్ చెప్పారు. దాంతో బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారని అన్నారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తానంటే మైక్ ఇవ్వనన్న స్పీకర్ వ్యాఖ్యలపై మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి తప్పుపట్టారు. ముఖ్యమంత్రిని విమర్శించకపోతే ప్రతిపక్షం ఎక్కడన్నా ముఖ్యమంత్రికి డబ్బా కొడుతదా..అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తే మైక్ ఇవ్వకపోవడం ఏంటని నిలదీశారు. సభ్యులు ముఖ్యమంత్రిని పొగడడానికి సభకు వస్తారా..? అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి మూసీ కంపును అంతా తీసుకొచ్చి తన నోటి ద్వారా అసెంబ్లీలో వదిలిండని విమర్శించారు. ప్రధానమైన ప్రతిపక్షంగా తాము ప్రజల తరుపున ప్రశ్నలు అడుగుతామని అన్నారు. పేద ప్రజల ఇళ్లు కూలకొడితే వాళ్లకు అండగా ఉంటామని చెప్పారు. ముఖ్యమంత్రి ఇష్టం వచ్చినట్లు దాడిచేసి, మాకు మైక్ ఇవ్వకుండా వేరే ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వడం ఏంటని మండిపడ్డారు. సబితా ఇంద్రారెడ్డిగారు, సునీతా లక్ష్మారెడ్డిగారు మూసీ ప్రస్తావన తీసుకురాగానే వారి మైక్ కట్ చేశారని చెప్పారు. స్పీకర్ వైఖరికి నిరసనగా తాము సభను బాయ్ కాట్ చేశామని తెలిపారు.

## స్కూలు బస్సు బోల్తా..తప్పిన ప్రమాదం

-మొదటి పేజీ **తరువాయి:** గణెళిశ్‌పాడు గ్రామ శివారులోకి రాగానే.. డ్రైవర్ వేగంగా బస్సు నడపంతో అదుపుతప్పి కాల్వలోకి పల్టీ కొట్టిందని స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో దాదాపు 40మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను విద్యార్థుల తల్లిదండ్రులు, వీఎం బంజరు పోలీసులు.. పెనుబల్లి, ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా తిరువూరులోని ప్రైవేటు వైద్యశాలలకు తరలించారు.

## కవిత కెసిఆర్ వదిలిన బాణమే

-మొదటి పేజీ **తరువాయి:** తన తండ్రి మీద సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై స్పందించిన ఆమె.. హరీష్ రావు మీద చేసిన వ్యాఖ్యలపై ఎందుకు స్పందించలేదు? అంటూ కవితను ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. ఇక బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. సీఎం స్పందనపై కవిత శుక్రవారం కాస్తా ఘాటుగా స్పందించారు. దీనికి కోమటిరెడ్డి ఘాటుగా స్పందించారు. తనకు సీఎం రేవంత్ రెడ్డి అంటే గౌరవమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని ఎవరు ఏమన్నా అంటే కౌంటర్ ఇస్తానన్నారు. శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడారు. మంత్రి పదవి కోసం తాను ఏ రోజు పాకులాడలేదని చెప్పారు. మంత్రి పదవి కావాలంటూ తాను ఎవరిని అడగలేదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం మంత్రి పదవినే తాను త్యాగం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తనకు, తన తమ్మునికి మధ్య ఎటువంటి గొడవలు లేవని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో జనవరి 1వ తేదీ గురువారం సాయంత్రం ప్రజాభవన్‌లో జలాలు – నిజాలు అంశంపై తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ఇచ్చారు. దీనికి కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు పార్టీలోని సీనియర్లు పాల్గొన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటా.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌తోపాటు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు వల్లే తగ్గిదంటూ సీఎం రేవంత్ కాస్తా ఘాటుగా స్పందించారు. సీఎం చేసిన వ్యాఖ్యలపై కవిత మండిపడ్డారు. కవిత వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు.

## జలవివాదాల పరిష్కారానికి చొరవ

-మొదటి పేజీ **తరువాయి:** కేంద్ర జల వనరుల సంఘం చైర్మన్ నేతృత్వంలో ఈ కమిటీ పని చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కమిటీలో సభ్యులుగా తెలుగురాష్ట్రాల ఇరిగేషన్ అధికారులు ఉన్నారని వివరించారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు కిషన్‌రెడ్డి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నదీజలాల వినియోగంలో నెలకొన్న వివాదాల పరిష్కారానికి సంబంధించిన కమిటీని ఇవాళ కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ నోట్ఫి÷ చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం.. సహకార సమాఖ్య విధానంతో.. గత 11 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాల పరిష్కారానికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తోందని చెప్పుకొచ్చారు. ఇందుకోసం ప్రత్యేకమైన వేదికలను ఏర్పాటుచేసి సమన్వయంతో సమస్యల పరిష్కారానికి బాటలు వేస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కమిటీకి కేంద్ర జల వనరుల సంఘం చైర్మన్ నేతృత్వం వహించనున్నారు.

## మూసీ ప్రణాళికలను స్పష్టం చేయాలి

-మొదటి పేజీ **తరువాయి:** రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మూసీ ప్రక్షాళనపై జరిగిన చర్చలో అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళన వికారాబాద్ నుంచి చేస్తారా? మధ్యలో నుంచి చేస్తారా అని ప్రశ్నించారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ క్యాచ్‌మెంట్ ఏరియా ఎంత ఉందని అడిగారు. ప్రపంచంలో కాలుష్యంలో మూసీ 8వ స్థానంలో ఉందని తెలిపారు.మూసీ ? ఈసా నదులు కావు.. అవి ఇప్పుడు సీవరేజ్ ఎ÷–లాంట్లు అని అక్బరుద్దీన్ విమర్శించారు. నగరంలోని మురుగు అంతా మూసీ నదిలోకే వెళ్తోందని తెలిపారు. గండిపేట జలాశయంలో కూడా మురుగు నీరు కలుస్తుందని అన్నారు. దశాబ్దాల కింద నిర్మించిన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లో పూడిక తీసి, వాటి సామర్థ్యం పెంచాలని కోరారు. నీటి నిల్వ సామర్థ్యం పెంచితే గోదావరి జలాలను తరలించవచ్చని తెలిపారు. చార్మినార్ వద్ద మూడేళ్ల కిందట మొదలుపెట్టిన పెడస్ట్రేరియన్ ప్రాజెక్టు ఏమైందని ప్రశ్నించారు.

# మూసీ పునరుజ్జీవంతో నగరానికి మహర్దశ

-మొదటి పేజీ **తరువాయి** : ఈ క్రమంలో నిర్వాసితులకు పునరావసం కూడా కల్పిస్తామని అన్నారు. నిజాం ఎంతో ముందుచూపుతో మూసీ పొడవునా మంచి కట్టడాలు కట్టి ఆదర్శంగా నిలిచారని అన్నారు. నిజాంలు నిర్మించిన ప్రాజెక్టులే హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని అన్నారు. గతంలో జలవనరులను కాపాడుకొనే ప్రయత్నాలు జరగలేదని విమర్శించారు. మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో జరగిని చర్చలో సీఎం మాట్లాడారు. గతంలో జల వనరులను కలుషితం చేశారు. కబ్జాలతో ఫాంహౌస్‌లు నిర్మించారు. వాటి డ్రైనేజీలను జంట జలాశయాలకు కలిపారు. నిందితులపై ఉక్కుపాదం మోపాం. డ్రైనేజీలను కూలగొట్టాం. కాకతీయుల నుంచి నిజాం వరకు నదీ పరివాహకంలోనే ప్రాజెక్టులు చేపట్టారు. వరద ముంపు నుంచి నగరాన్ని రక్షించేందుకు 1922 నాటికి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ ప్రాజెక్టులు చేపట్టారు. ప్రపంచ దేశాలతో హైదరాబాద్ పోటీపడేలా నగరాన్ని నిజాంలు తీర్చిదిద్దారు. వారు చేసిన అభివృద్ధిని గత పాలకులు కనుమరుగు చేశారు. నదులను కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా మార్చారు. నగరంలోని మురుగుకాల్వలను మూసీకి కలిపారు. ఇలా కలుషితం చేయడంతో నల్గొండ జిల్లాలోని మూసీ పరివాహక ప్రజలు జీవించలేని దుర్భర పరిస్థితి నెలకొంది. ఆ పరిస్థితి నుంచి కాపాడాలని వేలాది మంది విజ్ఞప్తి చేశారని సిఎం తెలిపారు. ఈ నేపథ్యంలో మూసీ సుందరీకరణపై అధ్యయనం చేశాం. ఏడాదంతా నదిలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు రూపొందించాం. మూసీ ప్రక్షాళనకు కన్సల్టెంట్ కోసం గ్లోబల్ టెండర్లు పిలిచాం. 3 సంస్థలు జాయింట్ వెంచర్ కింద మూసీ పునరుద్ధరణ పనులు చేపట్టాయి. గోదావరి నుంచి 20 టీఎంసీల నీరు నగరానికి తరలించాలనే ప్రణాళిక ఉందని, అందులో ప్రజల దాహార్తిని తీర్చేందుకు 15 టీఎంసీలు, గండిపేటకు మరో 5 టీఎంసీలు తరలించేలా ఆలోచిస్తున్నామని వివరించారు. నదీ పరివాహక ప్రాంతాల్లో సుందరీకరణపై లండన్, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్‌లలో అధ్యయనం చేశాం. ప్రపంచస్థాయి నగరాల్లో నదీ పరివాహక ప్రాంతాలను కాపాడుకొని వ్యాపార కేంద్రాలుగా మార్చారు. ఆర్థికవ్యవస్థ బలోపేతానికి ఆయా దేశాలు పోటీపడుతున్నాయి. గుజరాత్‌లో సబర్మతి నది అభివృద్ధి కోసం 60వేల కుటుంబాలను తరలించారు. యూపీలో గంగా నదిని ప్రక్షాళన చేసి రివర్‌ఫ్రంట్ ఏర్పాటు చేశారు. ఆ అభివృద్ధిని భాజపా ఎన్నికల అజెండాగా మార్చారు. ఆయా రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళనను వ్యతిరేకించడం లేదని రేవంత్ వివరించారు. కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని విపక్ష పార్టీలోని పలువురు కీలక నేతలకు సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు. మూసీ కాలుష్యం కంటే కొందరు మనుషుల కడుపులో ఉన్న విషం అత్యంత ప్రమాదకరమన్నారు. తాను వివరాలు చెబుతుంటే ఎందుకు విషం కక్కుతున్నారంటూ విపక్ష సభ్యులను ఆయన సూటిగా నిలదీశారు. ప్రజలకు నిజాలు తెలియవద్దని చర్చ జరగకుండా చూడాలనుకుంటున్నారా? అని వారిని ప్రశ్నించారు. వివరాలు చెబుతుంటే నొప్పి ఎందుకు మీకు అంటూ విపక్ష సభ్యులపై ఆయన మండిపడ్డారు. మూసీకి అడ్డంగా పడుకుంటామంటున్న వారు..మొన్న వర్షాలు వచ్చినప్పుడు ఎక్కడికిపోయారంటూ వారిని సీఎం రేవంత్ రెడ్డి కడిగేశారు. కొంతమంది తనను రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటున్నారని.. రియల్ ఎస్టేట్ సైతం ఒక ఇండస్ట్రీనే అని ఆయన వివరించారు. హైటెక్ సిటీ నిర్మించాలనుకున్నప్పుడు కూడా ఇలాంటి విమర్శలే చేశారని పేర్కొన్నారు. రోజు రోజుకు పట్టణీకరణ పెరుగుతుందని చెప్పారు. రాబోయే 20 ఏండ్లలో 75 శాతానికి పట్టణీకరణ పెరుగుతుందని తెలిపారు. తెలంగాణలో మూసీ నది 240 కిలోమీటర్లు ప్రవహిస్తుందన్నారు. అనంతగిరి హిల్స్ నుంచి వాడపల్లి వరకు మూసీ ప్రవాహం ఉందన్నారు. మూసీ, ఈసీ నదులు కలిసే చోటు బాపుఘాట్ నిర్మిస్తామని.. అందుకే అక్కడ గాంధీసరోవర్ ప్రాజెక్ట్ చేపట్టామని తెలిపారు. నదీ పరివాహక ప్రాంతంలోనే అభివృద్ధి జరుగు తుందని పేర్కొన్నారు. మూసీ నది ప్రక్షాళనను మొదట 21 కిలోమీటర్లు చేయాలని చూస్తున్నామని.. హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు అభివృద్ధి చేస్తామని చెప్పారు. మార్చిలో తొలి దశ పనులు ప్రారంభిస్తామన్నారు. సంక్రాంతిలోగా తొలి దశ డీపీఆర్‌పై క్లారిటీ ఇస్తామని పేర్కొన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 51 కి.మీ మూసీ అభివృద్ధి చేస్తామని వివరించారు. 51 కి.మీ ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తామన్నారు. మీరాలం ట్యాంక్ కూడా మూసీ అభివృద్ధిలో భాగమేనని స్పష్టం చేశారు. ఈ ట్యాంక్‌పై రూ.450 కోట్లతో బ్రిడ్జి నిర్మిస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. నదులు కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా చేశారని మండిపడ్డారు. నదీ పరివాహక ప్రాంతాల నిర్వాసితులకు ప్రత్యామ్నాయం కోరామని చెప్పారు. మూసీ నది కలుషితం కారణంగా నల్లగొండ జిల్లాలో ప్రజలు జీవించలేని పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కలుషిత నీటి నుంచి కాపాడాలని వేలాదిగా విజ్ఞప్తులు వచ్చాయన్నారు. ఏడాదంతా మూసీలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఆలయాలు, మసీదులు, గురుద్వారాలు, చర్చి నిర్మిస్తామని తెలిపారు. మూసీ నదిని ప్రక్షాళన చేయాల్సిందేనని స్పష్టం చేశారు. వచ్చే మూడు నెలల్లో అంచనాలు ఫైనల్ చేస్తామని ప్రకటించారు. ఏడీబీ బ్యాంకు రూ.4,100 కోట్ల రుణం ఇస్తుందన్నారు. త్వరలో అన్ని వివరాలు వెల్లడిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. డిపిఆర్ పూర్తయ్యాక అసెంబ్లీలో చర్చిస్తామని, సభ్యుల సూచనలు కూడా స్వీకరిస్తామని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచన చేశారు. మీ నియోజకవర్గాల్లో ఎలాంటి అభివృద్ధి కావాలో చెప్పాలని సూచించారు. పేదలకు మంచి ఇళ్లు కట్టించి వారికి మెరుగైన వసతులు కల్పిద్దామని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనేదే తమ సంకల్పమని ఆయన స్పష్టం చేశారు. తాము మంచి పని చేయాలనుకుంటున్నాం? మీ సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. డీపీఆర్ సిద్ధమయ్యాక ఎమ్మెల్యేలందరికీ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చి సలహాలు తీసుకుంటామని గ్రేటర్ పరిధిలోని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్

-మొదటి పేజీ **తరువాయి:** ఎమ్మెల్యేల ప్రవేశద్వారం వద్ద వారు ఆందోళనకు దిగారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్ పక్షపాతంతో వ్యవహరిస్తున్నారంటూ నినాదాలు చేశారు. అనంతరం గన్‌పార్క్ వద్దకు వెళ్లి అక్కడ బైఠాయించి నిరసన తెలిపారు. సభలో సభ్యులకు సమాన హక్కులుంటాయని.. వాటిని స్పీకర్ కాపాడాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఏడు రోజుల సభ నిర్వహణపై బీఏసీలో చర్చకు రాలేదని చెప్పారు. సభలో చర్చించే అంశాలను 24 గంటల ముందు పంపాలని డిమాండ్ చేశారు. తాము అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం ఇవ్వడం లేదని ఆక్షేపించారు. నిరసనలు తెలిపేందుకు మైక్ ఇవ్వకపోవడం.. ప్రతిపక్షం గొంతు నొక్కడమేనన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో నిరసన తెలపడం ప్రతిపక్ష సభ్యుల హక్కు అని చెప్పారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ ఏకపక్ష వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. అసెంబ్లీ నుంచి గన్‌పార్క్ వద్దకు కాలినకడన వచ్చిన ఎమ్మెల్యేలు ఆందోళన చేపట్టారు. స్పీకర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఇదేమి రాజ్యం.. దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం అంటూ నినాదాలు చేశారు. ఇది శాసనసభనా? గాంధీ భవనా అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అంతకుముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో మూసీ సుందరీకరణ అంశంపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని వ్యాఖ్యానించారు. దీనిపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. సీఎం వ్యాఖ్యలపై చర్చించేందుకు సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు. కానీ అందుకు స్పీకర్ నిరాకరించడంతో బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు.

# కేసీఆర్ సభకు రాకపోతే బీఆర్ఎస్ పని ఖతం

-మొదటి పేజీ **తరువాయి:** హరీష్ రావు కు ప్యాకేజీలు, అమ్ముకోవడం తప్ప ఏం తెలియదన్నారు. కేసీఆర్ పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కూడా ఖండించారు. హరీష్ రావు, రేవంత్ రెడ్డి..సీఎం చాంబర్ లో అరగంట మాట్లాడుకున్నారని కవిత ఆరోపించారు. కేసీఆర్ మాత్రమే నీటి పంపకాలపై సమాధానం ఇవ్వగలదని కవిత స్పష్టం చేశారు. అసెంబ్లీలో ఫిక్సుడ్ మ్యాచ్ జరుగుతోందన్నారు. హరీష్ కు మాట్లాడే చాన్స్ ఇవ్వడం సరి కాదని కవిత స్పష్టం చేశారు. రేవంత్ వర్సెస్ హరీష్ అన్నట్లుగా అసెంబ్లీ నడవబోతోందని ఇది చాలా ప్రమాదకరమని కవిత వ్యాఖ్యానించారు. కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో తనకు తెలియదని..తాను మాట్లాడి నాలుగు నెలలు అవుతోందన్నారు. కవిత కేసీఆర్ పై డైరక్ట్ గా ఇలా మాట్లాడటం ఇదే మొదటి సారి. కేటీఆర్, హరీష్ లకు వదిలేస్తే ఆశలు వదిలేసుకోవాల్సిందేనని ఆమె చెప్పడం ఓ పాయింట్ అయితే.. కేసీఆర్ తప్పు చేయకపోతే అసెంబ్లీకి రావాలని అనడం మరో పాయింట్. సాధారణంగా విపక్ష నేతలు .. ఆయన అసెంబ్లీకి రావాలని డిమాండ్ చేసేవారు ఈ పాయింట్ తో విమర్శలు చేస్తారు. కానీ కవిత అలాంటి వ్యాఖ్యలు చేశారు. అంటే కవిత కూడా బీఆర్ఎస్ పార్టీనే కాదు.. కేసీఆర్ ను రాజకీయంగా ఎదుర్కొనేందుకు సిద్ధమయ్యారని అనుకోవచ్చు. బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేసిన తర్వాత కవిత తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. కానీ మండలి చైర్మన్ ఆమోదించలేదు. సాధారణంగా అయితే రాజీనామాను ఆమోదించాలి. కానీ ఇప్పుడు ఆమోదిస్తే ఉపఎన్నికలు వస్తాయి. లోకల్ ఎలక్షన్స్ పూర్తి అయిన తర్వాత ఆమోదించాలన్న ఆలోచనలో ఉన్నారేమో కానీ.. పట్టించుకోలేదు. ఈ కారణంగా కవిత మరోసారి శాసనమండలి స్పీకర్ ను కలిసి.. తన రాజీనామాను ఆమోదించాలని మరోసారి కోరారు.

# గూడ్స్‌కి వాహనాలపై 7.5 శాతం లైఫ్ టాక్స్

-మొదటి పేజీ **తరువాయి:** త్వరలో ఢిల్లీ మాదిరిగా ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ స్టేషన్స్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. డ్రైవింగ్ స్కూల్స్‌పై కూడా ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో వాహన సారథిలో తెలంగాణ చేరలేదని చెప్పుకొచ్చారు. దేశంలో 29 రాష్ట్రాలు వాహన సారథిలో చేరితే తెలంగాణ మాత్రం చేరలేదని.. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని వాహన సారథిలో చేర్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో రోడ్ సేఫ్టీపై సెస్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ,కర్ణాటక , మహారాష్ట్ర ,గుజరాత్ రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్. ద్విచక్ర వాహనాలకు రూ.2 వేలు, లైట్ మోటార్ వాహనాలకు రూ.5 వేలు , హెవీ వాహనాలకు రూ.10 వేలు రోడ్ సేఫ్టీ సెస్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. కొత్తగా రిజిస్టర్ అయ్యే వాహనాలకు మాత్రమే రోడ్ సేఫ్టీ సెస్ విధించినట్లు వివరించారు. ఆటోలు ,ట్రాక్టర్లకు ఇది వర్తించదని స్పష్టం చేశారు. మరణాలు ఎక్కువగా రోడ్డు ప్రమాదాలతోనే జరుగు తున్నాయని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఇటీవల ఒక ప్రకటన చేశారని ప్రస్తావించారు. జనవరి 1వ తేదీ నుంచి జనవరి 31వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తాము రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తామని.. విద్యార్థులు వారి తల్లిదండ్రుల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు. ఇందుకోసం విద్యాశాఖ, సంక్షేమ శాఖ, పలు పాఠశాలలు పాల్గొనేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. రోడ్డు భద్రతాపై విద్యార్థులకు, ప్రతి పౌరుడుకి అవగాహన కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. యూనిసెఫ్ సహకారంతో పలు పాఠశాలల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. తెలంగాణను రోడ్డు ప్రమాదాల రహితంగా మార్చడానికి జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామని వెల్లడించారు మంత్రి పొన్నం ప్రభాకర్. రాష్ట్రంలో వెయ్యి మంది రవాణా శాఖ అధికారులు ఉంటే ..1. 80 లక్షల వాహనాలు ఉన్నాయని..ఒక్కొక్కటిగా వాహనాలు పరిశీలించడం కుదరదని చెప్పుకొచ్చారు. ఎవరికీ వారే స్వయంగా వాహనాల ఫిట్‌నెస్ చూసుకోవాలని.. రోడ్డు నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు. వికారాబాద్ బస్సు ప్రమాదంలో ఎవరో చేసిన తప్పిదానికి అమాయకులు చనిపోయారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ విద్యార్థులు, ఇతర పాఠశాలల్లోని విద్యార్థులు రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు , అధికారులు, విద్యార్థులు అందరూ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో పాల్గొనాలని మార్గనిర్దేశం చేశారు. బ్లాక్ స్పాట్‌లను నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అతి వేగాన్ని కట్టడి చేసేలా కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ రోడ్ సేఫ్టీ మంత్‌పై లేఖ రాశారని ప్రస్తావించారు మంత్రి పొన్నం ప్రభాకర్. రోడ్ సేఫ్టీపై ప్రజలు, అన్ని విభాగాల అధికారులు భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా చర్యలు తీసుకుంటున్నామనే విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనని అన్నారు. గూడ్స్ ఆటోలకు , తేలికపాటి వాహనాలకు మాత్రమే త్రైమాసిక టాక్స్ నుంచి లైఫ్ టాక్స్‌లోకి తీసుకుంటున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ఈవీ పాలసీ తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు. దాదాపు రూ.1000 కోట్లు టాక్స్‌ను ప్రభుత్వం నష్టపోయిందని అన్నారు. హైదరాబాద్‌లో ఈరోజు ఎయిర్ క్వాలిటీ 300 దాటిందని తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఈవీ పాలసీ ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలు పెరుగుతాయని.. దీంతో కాలుష్యాన్ని అరికడుతున్నామని చెప్పుకొచ్చారు. స్క్రాప్ పాలసీ తీసుకొచ్చామని.. 15 ఏళ్లు దాటిన వాహనాలు ఈ స్క్రాప్ పాలసీలోకి వస్తాయని వెల్లడించారు.

# కన్నకూతురినే పొడిచిన తల్లిదండ్రులు దమ్మపేటలో సంచలన ఘటన

**-దమ్మపేట మండలం లో అమానుష ఘటన**

**తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 2**





మద్యం మత్తులో కన్న కూతురు పై కత్తితో దాడి చేసిన తల్లిదండ్రులు. తాగి వచ్చి గొడవ పడుతున్న తల్లిదండ్రులను వారించిన కూతురు. దమ్మపేట మండలం కొత్తూరు కాలనీ కి చెందిన కుంజా దుర్గారావు అతని భార్య ఇద్దరు రోజు మద్యం తాగి గొడవ పడుతుండటం తో వారిని గొడవ పడొద్దు అని వారించిన కూతురు కుంజా తిరుపతమ్మ(దుర్గ )వయస్సు 32 పై కత్తితో దాడి చేసి పారిపోయ్యారు. ఈ ఘటన గురువారం రాత్రి జరిగితే స్థానికులు శుక్రవారం ఉదయం గమనించి స్థానిక 108 కి కాల్ చేయగ 108 అంబులెన్స్ తీవ్రంగా గాయపడి ఉన్న భాదితురాలిని దమ్మపేట ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేశారు .వైద్య సిబ్బంది డాక్టర్ మణిదీప్ నర్సింగ్ఆఫీసర్ కవిత ప్రాథమిక చికిత్స అందించి మెరగైన వైద్యసేవలు నిమిత్తం అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రి కి పంపించడం జరిగింది. ఈ ఘటన లో కుంజా తిరుపతమ్మ (దుర్గ )తీవ్రంగా గాయపడ్డారు.

# రెవెన్యూ అధికారులపై ప్రజలకు నమ్మకం పెరగాలి

**– రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ కె హైమావతి సూచన**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి , జనవరి 02 (తెలంగాణ పత్రిక):**

రెవెన్యూ డిపార్ట్మెంట్ అధికారులపై అంటే గౌరవం, నమ్మకం మరింత పెరిగేలా ప్రజలకు సేవ చేయాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి రెవెన్యూ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం ((ట్రేసా)ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ట్రేసా క్యాలెండర్ ను ఆవిష్కరించి రెవెన్యూ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సేవా అవసరమైన ముందు సంప్రదించేది రెవెన్యూ అధికారులనేనని, మీపై నమ్మకంతో మీ వద్దకు వచ్చే ప్రజలకు పారదర్శకంగా సేవలందించి రెవెన్యూ డిపార్ట్మెంట్ కు మరింత మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు సమాధానంగా సేవలు అందించడంలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, ట్రేసా నాయకులు అబ్దుల్ రహమాన్, తదితర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.




# ఇర్కోడ్ లిఫ్ట్ పనులు పూర్తి చేయాలని మంత్రికి లేఖ

**– సిద్దిపేట జిల్లాలోని మల్లన్న సాగర్ ద్వారా మూడు నియోజకవర్గాలకు సాగు నీరు అందించే ఇర్కోడ్ లిఫ్ట్ పథకం..**

**– ఇర్కోడ్ లిఫ్ట్ పూర్తి అవుతే 17వేల ఎకరాలకు సాగు నీరు వస్తుంది.**

**– 21 గ్రామాలకు, 10వేల మంది రైతు కుటుంబాలకు మేలు జరుగుతుంది.**

**– రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ వ్రాసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 02 (తెలంగాణ పత్రిక):**

సిద్దిపేట మరియు దుబ్బాక నియోజకవర్గాల్లోని బీడు భూములను సస్యశామలం చేయడానికి కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా శ్రీ కొమురవెల్లి మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిర్మించడం జరిగిందని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే పన్నీరు హరీష్ రావు తెలిపారు. అందులో భాగంగా ఇర్కోడ్ లిఫ్ట్ నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని.. పనులు వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే హరీష్ రావు శు క్రవారం లేఖ రాశారు. మల్లన్న సాగర్ రిజర్వాయర్ పరిధిలో 2020 సంవత్సరం నుండి కొత్త ఆయకట్టును సృష్టించుకున్నామని. అయితే సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాల్లో రిజర్వాయర్ మట్టానికి ఎత్తులో ఉన్న 17,377 ఎకరాల భూమికి సాగు నీరు అందడం లేదని దీనికోసం మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇర్కోడు లిఫ్ట్ పనులను చేపట్టామని పేర్కొన్నారు. 2023 వరకు 95శాతం పనులు పూర్తి చేశాం... మరో 5శాతం పంపు హౌస్ పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని... ఈ లిఫ్ట్ పనులను పూర్తిచేస్తే సిద్దిపేట నియోజకవర్గం లోని 6 గ్రామాలు, 4వేల 244 ఎకరాల ఆయకట్టు, దుబ్బాక నియోజకవర్గం లో 13గ్రామాలు 11వేల 607 ఎకరాల అయకట్టు, గజ్వేల్ నియోజకవర్గం లో రెండు గ్రామాలు 1526 ఎకరాల ఆయకట్టు మొత్తం 21 గ్రామాలు 17 వేల 377 ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందుతుందని పేర్కొన్నారు. దాదాపు 10వేల మంది రైతులకు ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. బీడు భూములు పచ్చదనాన్ని సంతరించుకుంటాయని తెలిపారు. 'తక్కువ ఖర్చుతో ఎక్కువ సాగు' అని పదేపదే మీరు చెబుతున్న మాటలు నిజం కావాలంటే ఇర్కోడు లిఫ్టు పనులను వెంటనే చేపట్టి రైతులకు మేలు చేయాలని విజ్ఞప్తి చేశారు.




T. HARISH RAO
M.L.A.
33-Siddipet Assembly Constituency

# తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన టేకుమల్ మండలం బొడమటీపల్లి గ్రామ సర్పంచ్ తలారి అవినాష్ కుమార్

**సంగారెడ్డి జనవరి 02 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....**

సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం మండల్ తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన టేక్మాల్ మండలం బుడమటీ పల్లి గ్రామ సర్పంచ్ తలారి అవినాష్ కుమార్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా గారిని కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగినది. మంత్రి గారు శు భాకాంక్షలు తెలిపి సర్పంచ్ల సమస్యలను సకాలంలో పరిష్కరించే విధంగా నడుచుకోవాలని ఆయన తెలియజేశారు. నవ యువ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరూ ముందుకు రావడంతో యువకులందరూ పోటీపడి. వారి యొక్క అభివృద్ధి పదంపై అడగడం సహజం కానీ అందరికీ అయ్యే పని కాదని మండలంలో ఒకరికి దక్కే పని అని ఆయన తెలుపడం జరిగినది. ఇలాంటి అప్పుడు ఉన్న వాటిలో సరిపెట్టుకొని సర్పంచ్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన మండలం తలారి అవినాష్ కుమార్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు నడుచుకొని రాష్ట్ర ఫోరం సర్పంచులను ముందుకు నడిపేలా బాధ్యతలు వహించాలని, అలాంటప్పుడు ఆయనకు ఉన్నటువంటి బాధ్యతలు తెలుసుకొని ఇలా పనిచేయాలి ఏమి చేయాలి అనే ఆలోచనతో ముందుకు వచ్చి కలిసినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అనుకున్న దానికంటే ఎక్కువ పని చేసి చూపిస్తానని ఆయన మంత్రికి హామీ ఇవ్వడంతో సంతోషకరమైన వార్త విని ఆయన ఆనందపడ్డారు. ప్రతి విలేజ్ నుంచి వస్తున్నటువంటి ప్రజలకు అంత యువకులు కాబట్టి యువ సామ్రాజ్యం అందోల్ నియోజకవర్గం లో ఉండాలని నా యొక్క కోరిక మీరందరూ తీర్చాలని ఆయన వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, వినోద్, మహేష్ కుమార్ రెడ్డి. పాల్గొనడం జరిగింది.



## బాల వైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్రస్థాయికి ఎంపిక, అభినందనలు.

**-ఫ్యూచర్ సైంటిస్టులుగా ఎదగాలి**

**-ఎండి. సలీం షరీఫ్, మండల విద్యాధికారి, కోదాడ**



**కోదాడ : జనవరి 02(తెలంగాణ పత్రిక)**

సూర్యాపేట జిల్లా బాల వైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్రస్థాయికి ఎంపికైన పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడ విద్యార్థులను మండల విద్యాధికారి కోదాడ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్, జిల్లా సైన్స్ అధికారి ఎల్. దేవరాజు శుక్రవారం పాఠశాలలో ప్రాజెక్టు ప్రదర్శించిన విద్యార్థులు ఎస్ కె. రషీద్, సిద్దు, నాగేంద్ర కుమార్, సల్మాన్, రవి, పార్థు, అపాన్, నాగ తేజ, గైడ్ టీచర్ అశోక్ గౌడ్ లను సర్టిఫికెట్స్ మెమెంటోలను అందజేస్తూ అభినందనలు తెలిపినారు. విద్యార్థులు శాస్త్ర సాంకేతిక అంశాల పట్ల అభిరుచిని కనుపరుస్తూ, ఫ్యూచర్ సైంటిస్టులుగా ఎదగాలని, రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ కనబరిచి పాఠశాల కీర్తి ప్రతిష్టలు ఇనుమడింప చేయాలని కోరినారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. లింగయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

**-అభ్యంతరాలుక్లేయిమ్స్ కు ఈనెల 5వ తేదీ తుది గడువు**



**సంగారెడ్డిజనవరి 02(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....**

మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి గురువారం రాత్రి పట్టణ పరిధిలోని 38 వార్డులకు సంబంధించిన డ్రాఫ్ట్ ఎలక్ట్రోరల్ రోల్స్ జాబితాను మున్సిపల్ సిబ్బందితో కలిసి విడుదల చేశారు. ఇట్టి జాబితాను మున్సిపల్ కార్యాలయంలోనూ , సంబంధిత పోలింగ్ కేంద్రాల నోటీస్ బోర్డ్ లపై అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని సాధారణ ప్రజలు, నమోదైన ఓటర్లు తమ పేర్లు, చిరునామాలు, తదితర వివరాలను ఓటరు జాబితాలో పరిశీలించుకుని ఏవైనాఅభ్యంతరాలు, క్లెయిమ్స్,సూచనలు ఉన్నట్లయితే ఈనెల 5వ తేదీ లోపు తమ ఫిర్యాదులను సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.నిబంధనల ప్రకారం నిర్దేశించిన గడువులోపు దాఖలు చేయాల్సిందిగా కమిషనర్ కోరారు. ఓటర్ల తుది జాబితా ఈ నెల 10వ తేదీన ప్రకటించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటి లోని 38 వార్డులలో మొత్తం 83,948 మంది ఓటర్లు ఉన్నారని,అందులో 41,719 మంది పురుషులు, 42,221 మంది మహిళలు, 8 మంది ఇతరులు ఉన్నారని కమిషనర్ తెలిపారు.

## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

**-అండగా ఉంటానని దారా యుగంధర్ హామీ**



**తెలంగాణ పత్రిక ధర్మపేట జనవరి 2**

స్థానిక ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఈరోజు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. యూనియన్ ప్రెసిడెంట్ సంకు రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ప్రెసిడెంట్ దారా యుగంధర్ మరియు పెద్ద గొల్లగూడెం బిఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ ఆటో యూనియన్ ముత్తిని రామకృష్ణ ని ఘనంగా సత్కరించారు. ఆటో యూనియన్‌కు వారు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ, సంకు రమేష్ ఆధ్వర్యంలో దారా యుగంధర్ మరియు ముత్తిని రామకృష్ణలను శాలువాతో కప్పి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత దారా యుగంధర్ మాట్లాడుతూ.. ఆటో కార్మికుల కష్టసుఖాలు తనకు తెలుసని, యూనియన్ సభ్యులందరికీ ఏ ఆపద వచ్చినా ఎల్లప్పుడూ అండగా ఉంటానని మాట ఇచ్చారు. ముత్తిని రామకృష్ణ తనను సన్మానించినందుకు యూనియన్ సభ్యులకు ముత్తిని రామకృష్ణ కృతజ్ఞతలు తెలియజేస్తూ, యూనియన్ బలోపేతానికి తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మౌలాలి, హరి, రాంబాబు, బాబురావు, శ్రీరామ్మూర్తి, శివ ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## దమ్మపేట పట్టణంలో రహదారి గుంతల మరమ్మత్తులు వాహనదారులకు

**-ఉపశమనం కల్పిస్తున్న సర్పంచ్ పగడాల రమాదేవి, ఉపసర్పంచ్ అంగోతి శ్రీనివాసరావు**



దమ్మపేట తెలంగాణ పత్రిక జనవరి 2

దమ్మపేట పట్టణ కేంద్రంలోని పలు రహదారి కూడళ్ల వద్ద వాహన దారులకు ఇబ్బందిగా మారిన గుంతలను సిమెంట్ కాంక్రీటు తో పూడ్చి వాహనదారులకు ఎలాంటి అసాకర్యం లేకుండా పనులను దగ్గరుండి పరివేక్షిస్తున్న దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి మరియు ఉప సర్పంచ్ అంగోతు శ్రీనివాసరావు.

## పట్టణ ఓటర్ జాబితా పై అభ్యంతరాలను తెలియజేయాలి

**- 124 వార్డులలో 2 లక్షల 58 వేల 59 ఓటర్లతో డ్రాఫ్ట్ జాబితా సిద్ధం**
**- జనవరి 10న తుది ఓటర్ జాబితా ప్రచురణ**
**- పట్టణాలలో ఓటర్ జాబితా పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి, ప్రతినిధి జనవరి02 ( తెలంగాణ పత్రిక )

పట్టణ డ్రాఫ్ట్ ఓటర్ జాబితా పై అభ్యంతరాలు ఉంటే వెంటనే సంబంధిత మున్సిపల్ కార్యాలయంలో తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో ఉన్న 3 మున్సిపాలిటీలు (పెద్దపల్లి మంథని, సుల్తానాబాద్) 1 మున్సిపల్ కార్పొరేషన్ (రామగుండం) కలిపి మొత్తం 124 వార్డులలో 2 లక్షల 58 వేల 59 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా సిద్ధం చేశామని అన్నారు. ప్రతి ఓటరు తమ ఓటు సరైన వార్డులో ఉందా లేదా చెక్ చేసుకోవాలని లేని పక్షంలో వెంటనే సంబంధిత మున్సిపల్ కార్యాలయంలో తమ ఫిర్యాదు నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు.జనవరి 10న పట్టణ ప్రాంతాలకు సంబంధించి ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఓటర్ జాబితా తయారీపై జనవరి 5న మున్సిపల్ కార్యాలయా ల్లో, జనవరి 6న కలెక్టరేట్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కు దరఖాస్తులు ఆహ్వానం

**- జనవరి 21, 2026 గడువు లోగా దరఖాస్తు చేసుకోవాలి**
**- ఫిబ్రవరి 22, 2026న ప్రవేశ పరీక్ష నిర్వహణ**
**- గురుకులాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 02 ( తెలంగాణ పత్రిక )

గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నామని ,జనవరి 21, 2026 గడువు లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనారిటీ, జనరల్ గురుకుల బాలికల బాలుర పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి & 6 నుంచి 9వ తరగతులలో ఖాళీ సీట్లలో ప్రవేశం కొరకు (ఇంగ్లీష్ మీడియం) దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు.ఆసక్తి గలవారు జనవరి 21 ,2026 లోపు కుల సర్టిఫికెట్ ఆదాయ సర్టిఫికెట్, ఆధార్ కార్డు బర్త్ సర్టిఫికెట్ ఫోటోతో దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22న ఉంటుందని, వివరాలకు https://tgcet.cgg.gov.inను కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## జీవాలకు నట్టల మందును తప్పనిసరిగా వేయించాలి

**- తాండ్ర సర్పంచ్ కాయితీ ఆశాదీప్ రెడ్డి**



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

జీవాలకు నట్టల నివారణ మందులు తప్పనిసరిగా వేయించాలని రాష్ట్ర సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కల్వకుర్తి మండలంలోని తాండ్ర గ్రామంలో పశు వైద్య, సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నటల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి పలు జీవాలకు నట్టల నివారణ ద్రావణాన్ని వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని గొర్ల మేకల కాపరులు తమ జీవాలకు తప్పకుండా నట్టల నివారణ ద్రావణాన్ని వేయించు కోవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని గొర్ల మేకల కాపరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి వెటర్నరీ డాక్టర్ నాగరాజు, వార్డు సభ్యులు రామస్వామి, హరీష్, సిబ్బంది జె వి ఓ రాజు, ఆంజనేయులు, జంగయ్య ,బాలరాజు తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల విద్యా సామర్థ్యాల ను పరిశీలించిన కలెక్టర్

కామారెడ్డి, జనవరి 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లారామారెడ్డి మండలం గిద్ద గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శు క్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. తరగతి గదిలో విద్యార్థులతో బోర్డుపై గణితశాస్త్ర లెక్కలు వ్రాయించి, వారి విద్యా స్థాయిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థిని నీ అభినందించారు. విద్యార్థులు చదువుపై మరింత శ్రద్ధ చూపాలని, ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన అందించాలని సూచించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించి, తరగతి గదుల్లో విద్యార్థులతో పరస్పర చర్చ జరిపి, బోధనా



ప్రక్రియను గమనించారు. బోర్డుపై ప్రశ్నలు వ్రాయించి విద్యార్థులతో సమాధానాలు చెప్పిస్తూ వారి అవగాహన స్థాయిని అంచనా వేశారు. విద్యార్థుల్లో ప్రాథమిక నైపుణ్యాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా లక్ష్యంగా పెట్టుకుని చదవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఇందుకు ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, వారి లోపాలను గుర్తించి తగిన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి ప్రతిభను వెలికి తీసే విధంగా బోధన సాగించాలని, పరీక్షలకు పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని ఆయన పేర్కొన్నారు. అలాగే స్కూల్ ఆవరణలో పిచ్చి మొక్కలు, చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. కలెక్టర్ వెంట ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, ఆర్డీవోవీణ, డీఈవో రాజు, తహసిల్దార్ ఉమలత, ఎంఈఓ, తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ,జనవరి 2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

శుక్రవారం కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం గిద్ద గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా పర్యటించి, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారుడు నిర్మించుకుంటున్న ఇంటిని పరిశీలించారు. ఇంటి నిర్మాణ పనుల పురోగతిని గమనించిన కలెక్టర్, లబ్ధిదారుడితో మాట్లాడి పనుల వివరాలను తెలుసుకున్నారు. నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటివరకు ఇంటి నిర్మాణానికి అయిన ఖర్చు, తీసుకున్న రుణ వివరాలు, దశల వారీగా ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధుల కేటాయింపు పరిస్థితి, గతంలో నివసించిన ప్రాంతం, ప్రస్తుతం చేస్తున్న పని తదితర అంశాలపై లబ్ధిదారుడిని అడిగి



తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, నాణ్యతతో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం గిద్ద గ్రామంలో డ్రైనేజీ కాలువలు, రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కల తొలగింపు పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. గ్రామంలో పరిశుభ్రత, పారిశుధ్య పరిస్థితులను మెరుగుపర్చేందుకు చేపడుతున్న చర్యలను ఆయన గమనించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేయాలంటే పిచ్చి మొక్కలు, చెత్తను పూర్తిగా తొలగించాలని, గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా నిరంతరం శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్లకు ఇరువైపులా మొక్కల తొలగింపుతో పాటు నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, వీణ, తహసిల్దార్ ఉమలత, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# ఆమె మొదటి మహిళ గురువు

**- నేడు సామాజిక సంస్కర్త సావిత్రి బాయి పూలే జయంతి**
**- కవి, లెక్చరర్ ఉమాశేషారావు వైద్య**

కామారెడ్డి, జనవరి 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఆమె త్యాగాలు నిరూపమానం భారత దేశ చరిత్రలో మహిళ ఉద్యమ రాలుగా బడుగు బల హీన వర్గాల విద్యాభివృద్ధికి ఆమె చేసిన సేవలు నిరూపమానం చందసవాదం రాజ్యం ఏలుతున్న కాలంలో మహారాష్ట్రలోని నైగావ్ గ్రామంలో జనవరి 3, 1831లో సవిత్రిబాయి పూలే జన్మించారు.బాలికగా ఉన్నప్పుడే జ్యోతిరావు బాపులేతో వివాహం జరిగింది. ఆయన గురువుగా విద్యాభ్యాసం పూర్తి చేసి భర్త సహకారంతో ఉపాధ్యాయ శిక్షణ ను పూర్తి చేసింది.1848 లో పూణే లో మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ఆమె త్యాగం వెల కట్టలేంది. దీన్ని సహిం చని చందసవాదులు ఆమెను కోడి గుడ్లుతో కొట్టడం,నానా రకాలుగా మాటలతో హేళన చేయడం జరిగింది. అదనపు వస్త్రం తీసుకెళ్లి



మార్చుకొని బోధన చేసింది.ఆమె సంకల్పానికి నిదర్శనం. స్త్రీ విద్య, సామాజిక సమానత్వం, మానవ హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన తొలి మహిళ ఉపాధ్యాయురాలు. ఆమె జీవితం ఒక మహా పోరాట ఉద్య మదారిని ఆమె త్యాగాలు నేటి స్త్రీలకు దిశను దశను చూయిస్తాయి. సావిత్రిభాయిపులే విద్యతోనే పరిమితం కాలేదు. బాల్య వివహాలు, అనాథ మహిళలు సంరక్షణ, దళితుల హక్కుల కోసం ,అవాంఛిత గర్భల కారణంగా ప్రాణాలు కొల్పుతున్న శిశువులను రక్షించేందుకు ప్రత్యేక ఆశ్రమం ఏర్పాటు చేశారు. తనకు పిల్లలు లేకుంటే యశ్వంత్ అనే బ్రాహ్మణ కుర్రాణ్ణి దత్తత తీసుకొని విద్యాబుద్ధు లు చెప్పించారు. పూణేలో ప్లేగు వ్యాధి ప్రబలించి, దానితో ఇబ్బంది పడుతున్న ప్రజలకు సేవలు అందిస్తూ అదే వ్యాధి ఆమెకు సోకి 1897, మార్చి 10 బూబో నిక్ ప్లేగ్ వ్యాధితో మరణించారు. తన భర్త మరణం తర్వాత సత్యశోధక్ సమాజం బాధ్యతలు నిర్వహించారు. అయిననేటికి లింగవివక్ష, హింస, అసమాన తలు ఇంకా కొనసాగుతున్నాయి. సావిత్రి బాయి పూలే జీవితం మహిళలకు గొప్ప సందేశం ఇస్తుంది. విద్యే శక్తి చదువు ద్వారా ఆత్మవిశ్వాసం, స్వావలంబన సాధ్యమని నిరూపించారు. ధైర్యమేమార్పు, సమాజం ఎదురు తిరిగినా సత్యం కోసం నిలబడడం మహిళల కు అవసరం..ప్రతి మహిళ తమ హక్కుల కోసం నిలబడ్డప్పుడే, విద్యావంతురాలు అయినప్పుడే ఆమెకు నిజమైన నివాళి.

## మారుమూల విద్యార్థులకు వరం: ఇంద్రవెల్లిలో 'వ్యాస' నవోదయ శిక్షణ కేంద్రం

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ జనవరి 02:

ఇంద్రవెల్లి మండలంలోని అడ్మిషన్ల వేటలో వెనుకబడిన మారుమూల ప్రాంత విద్యార్థుల కలలకు ఇప్పుడు రెక్కలు రానున్నాయి. ఇంద్రవెల్లి మండలంలోని వ్యాస గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వేదికగా నవోదయ, సైనిక్, గురుకుల కోచింగ్ సెంటర్‌కు అంకురార్పణ జరిగింది. మార్కెట్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ ముఖడే, స్థానిక సర్పంచ్ మోహన్ నాయక్ ఈ కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించారు.

**స్థానికంగానే నాణ్యమైన శిక్షణ:**

ఇప్పటివరకు నవోదయ, సైనిక్ స్కూల్స్‌లో సీటు



సాధించాలంటే ఇక్కడి విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చేది. ఈ ఇబ్బందులను గమనించిన వ్యాస యాజమాన్యం, స్థానిక విద్యార్థుల కోసం ఈ శిక్షణ కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చింది. ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. "మారుమూల గ్రామాల విద్యార్థులకు ఈ కోచింగ్ సెంటర్ ఒక చక్కని అవకాశం. నాణ్యమైన శిక్షణ కోసం ఇకపై పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. తల్లిదండ్రులు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకొని విద్యార్థులను పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలి." ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వినోద్ నాయక్, అంబేద్కర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు జితేందర్ సోన్‌కంబ్లె, సర్పంచ్ రాజేష్ రావు, ప్రకాష్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పోలాసలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) జనవరి 2

జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాజరై ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని,సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధిలో ముందుకు వెళ్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలాస సర్పంచ్, ఉప సర్పంచ్ సంగ తిరుపతి, వార్డు సభ్యులు, అధికారులు, లబ్ధిదారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలు,పట్టణాల్లో వీధి కుక్కల్లో వ్యాపిస్తున్న వైరస్

**– తక్షణ చర్యల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి, నూతనంగా ఎన్నికైన సర్పంచులకు వినతి.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 2

తెలంగాన రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణాల్లో వీధి కుక్కలు వైరస్,చర్మ సంబంధిత వ్యాధుల బారిన పడి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాయి. అనేక చోట్ల కుక్కల శరీరంపై గజ్జి లక్షణాలు,వెంట్రుకలు రాలడం, చర్మంపై పుండ్లు కనిపిస్తున్నాయి. ఈ వ్యాధి ప్రభావం కేవలం కుక్కలకే కాకుండా,ఇతర జంతువులకు కూడా సోకే ప్రమాదం ఉంది.దీని వల్ల పశువులు,పెంపుడు జంతువుల పరిసర ప్రాంతాల్లో వ్యాధి వ్యాప్తి పెరిగే అవకాశం ఉంది.కావున ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ప్రతి గ్రామం,పట్టణంలో వెటర్నరీ లేదా జంతు సంక్షేమ శాఖ ద్వారా వీధి కుక్కలకు ఉచిత వ్యాక్సిన్, అవసరమైన ఇంజెక్షన్లు అందించాలి.వ్యాధి సోకిన కుక్కలకు చర్మ వ్యాధి నివారణ మందులు ఇవ్వాలి.వ్యాధి వ్యాప్తి నివారణపై గ్రామ,పట్టణ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.వీధి కుక్కల ఆరోగ్య సంరక్షణ కోసం దీర్ఘకాలిక పరిష్కార ప్రణాళిక రూపొందించాలి.ఈ సమస్యను ప్రభుత్వం మానవతా దృక్పథంతో, ప్రజారోగ్యం,జంతు సంక్షేమం కోణంలో పరిశీలించి,వీలైనంత త్వరగా తగిన చర్యలు తీసుకోవాలి.వాటి సంతాన నియంత్రణ చర్యలు తక్షణమే చేపట్టాలనీ గొల్లపల్లి మండల మున్నూరు కాపు అధ్యక్షులు, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు చెవుల రవీందర్ తెలిపారు.

# గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో వినూత్న కార్యశాల

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 2 తెలంగాణ పత్రిక

హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సన్నద్ధం చేసే లక్ష్యంతో ఈనెల 9వ తేదీ శుక్రవారం ‘శబ్దం నుంచి నిశ్శబ్దం వరకు  విజయం నుంచి ఆత్మపరిశీలన వైపు ఒక ప్రయాణం’ అనే అంశంపై ఒకరోజు వినూత్న కార్యశాలను నిర్వహించనుంది. ఈ విషయాన్ని కార్యశాల సమన్వయకర్త డాక్టర్ శ్రీకాంత్ గటాడి శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ప్రిన్స్ టన్ క్రోమాటోగ్రఫీ ఇంక్, స్వాస్థ్య హబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యశాలలో టారో హీలర్, సంఖ్యాశాస్త్ర నిపుణురాలు, జీవన లక్ష్య మరియు మనస్తత్వ కోచ్, ఎనర్జీ వెల్నెస్ మెంటార్ లిప్పీ భల్లా, అలాగే ప్రిన్స్ టన్ క్రోమాటోగ్రఫీ ఇంక్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నవీన్ కుమార్ కొట్టాక్కి ముఖ్య వక్తలుగా పాల్గొననున్నారు. స్వీయ అవగాహనతో కూడిన శాస్త్రీయ ఆలోచన, అంతర్గత సమతుల్యత, ఉత్పాదకత, నిర్ణయ సామర్థ్యం, వృత్తిపరమైన నైపుణ్యాలపై మానసిక స్థితి ప్రభావాన్ని అర్థం చేసుకునేలా ఈ కార్యశాల రూపొందించబడిందని డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. అనుభవపూర్వక కార్యక్రమాల ద్వారా మానసిక దృష్టి, శ్వాస నియంత్రణ, శక్తి అవగాహన, చేతన చర్యల వంటి అంశాలను విద్యార్థులు అన్వేషించనున్నారని చెప్పారు. అలాగే ఔషధాల్లో సమతుల్యత పునరుద్ధరణ, మనస్సులో సమతుల్యతను కాపాడుకోవడం మధ్య ఉన్న సారూప్యాలను విద్యార్థులు గుర్తించనున్నారని పేర్కొన్నారు. భావోద్వేగ భారాన్ని గుర్తించడం, శ్వాస ద్వారా దృష్టిని నియంత్రించడం, వ్యక్తిగత శక్తి నమూనాలను అర్థం చేసుకోవడం, ప్రతిచర్యల నుంచి బుద్ధిపూర్వక ప్రతిస్పందనల వైపు మారడం వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ఫార్మా ఫ్రేమ్‌వర్క్‌లో సాధన, సంపూర్ణ ఆరోగ్యం, చర్య, పునరావృత సాధన, శ్వాసపై ధ్యాస, లక్ష్యానుగుణంగా పనిచేయడం వంటి అంశాలను వివరించనున్నారని చెప్పారు. ఈ కార్యశాల ద్వారా విద్యార్థులు ఏకాగ్రత పెంపొందించుకోవడం, పరధ్యానాన్ని నియంత్రించడం, నిర్ణయాలపై శక్తి ప్రభావాన్ని గుర్తించడం, తార్కిక ఆలోచనను స్వీయ అవగాహనతో అనుసంధానించుకునే నైపుణ్యాలను పొందనున్నారని డాక్టర్ శ్రీకాంత్ వెల్లడించారు.

# బొల్లారం పోలీస్ స్టేషన్ రద్దుకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ ధర్నా

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 2 తెలంగాణ పత్రిక

బొల్లారం జిహెచ్ఎంసి డివిజన్ నంబర్272 పరిధిలోని గాంధీ బొమ్మ సమీపంలో బొల్లారం పోలీస్ స్టేషన్‌ను రద్దు చేసి అమీన్పూర్ పోలీస్ సర్కిల్ పరిధిలో విలీనం చేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం నిరసన ధర్నా చేపట్టారు. జిన్నారం జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. 40 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన బొల్లారం పోలీస్ స్టేషన్‌ను తొలగించడం అన్యాయమని వారు పేర్కొన్నారు. బొల్లారం పరిధిలో సుమారు 25 కాలనీలు, 70 వేల జనాభా, 350కు పైగా పరిశ్రమలు ఉన్నాయని, ఇలాంటి ప్రాంతానికి పోలీస్ స్టేషన్ లేకుండా చేయడం ప్రజల భద్రతకు ముప్పుగా మారుతుందని తెలిపారు. ప్రస్తుతం చిన్న విషయానికైనా అమీన్పూర్ పోలీస్ స్టేషన్‌కు





వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో 80 శాతం కంటే ఎక్కువగా వలస కుటుంబాలు నివసిస్తున్నాయని, ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు కూడా అధికంగా ఉండటంతో పోలీస్ రక్షణ అత్యంత అవసరమని నాయకులు పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ రద్దుతో భద్రతా లోపాలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఐడిఏ బొల్లారంలో పోలీస్ స్టేషన్‌ను పునరుద్ధరించాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీపీ కొలన్ రవీందర్ రెడ్డి, బొల్లారం మాజీ కౌన్సిలర్లు వి. వేణుపాల్ రెడ్డి, టీ. సాయి కిరణ్ రెడ్డి, బీరప్ప యాదవ్, సతీష్, శ్రీకాంత్ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు బి. జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రత్నం, యాదగిరి, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ వైన్స్ను వేరే చోటుకు తరలించాలి

**– జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కాలేజీ దగ్గరలో ఉన్న వైన్ షాప్ ని తొలగించాలి.**

**– బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు డిమాండ్.**

**– జమ్మికుంట ఎక్సైజ్ సిఐకి వినతి పత్రం.**

హుజురాబాద్ జనవరి 02 (తెలంగాణ పత్రిక)

కృష్ణ వైన్ షాప్ ప్రభుత్వ డిగ్రీ మరియు జూనియర్ కళాశాలకి కేవలం 90 మీటర్ల దూరంలో, కాకతీయ స్కూల్ గేటుకి 50 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయడం వలన కళాశాలకు వెళ్ళే విద్యార్థి, విద్యార్థిని లకు తాగుబోతుల ద్వారా వేదింపులు తప్పడం లేదని,అలాగే యువ విద్యార్థులు చెడు అలవాట్లకు అట్రాక్ట్ అయ్యే అవకాశం ఉందని, గీతామందిర్,



కన్యకాపరమేశ్వరి గుళ్ళకు వెళ్ళే మహిళా భక్తులకు కూడా ఇబ్బందులు తప్పడం లేదని తెలిపారు, ఇప్పటికైనా రాష్ట్ర రహదారికి అనుకొని, కళాశాలలకు దగ్గర ఉన్న కృష్ణ వైన్ షాప్ ను వేరే చోటుకు తరలించాలని జమ్మికుంట ఎక్సైజ్ సిఐకి పట్టణ కమిటీ తరుపున వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చ ప్రధానకార్యదర్శి ఆకుల రాజేందర్, దొంతుల రాజ్ కుమార్, రాజేష్ ఠాకుర్, కైలాసకొటి గణేష్, దాసరి రవిందర్, యాంసాని సమ్మయ్య, అప్పాల రవిందర్, కొండపర్తి ప్రవీణ్, మురికి మహేష్, ఇటుకాల స్వరూప, నిరుపమా రాణి, బచ్చు శివన్న, కొండ్లె నగేష్, దొడ్డే వేణుగోపాల్ , మెరుపురి రాజు, ఉడుగుల మహేందర్, పొనగంటి రవి,తూడి రవిచందర్,ఆవాంచ వెంకటేష్, ఆకుల పోచయ్య, తిరుపతి, సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలు అమలు చేయాలి

**– కార్మికుల తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ పిలుపు**

కరీంనగర్ టౌన్,జనవరి2(తెలంగాణ పత్రిక)



కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కార్మికుల శ్రమ దోపిడీ జరుగుతుంది అని కార్మిక చట్టాలు అమలు కావడం లేదని తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ మండిపడ్డారు. ఉమ్మడి జిల్లాలో మట్టి ఇటుక బట్టి ఇండస్ట్రీలో రైస్ మిల్ ఇండస్ట్రీ రంగంలో భవన నిర్మాణ ఇతర నిర్మాణ రంగంలో శ్రమ దోపిడి జరుగుతుందని ఆరోపించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని రంగాలలో వలస కార్మికులను తీసుకొని వచ్చి తక్కువ రేటుకు పని చేయించుకుంటూ వారికి ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా సామాజిక భద్రత లేకుండా అక్రమంగా లేబర్ కార్మికులతో పెట్టుబడి వ్యాపారాలు పనిచేయుచుకుంటున్నారని అన్నారు. భవన నిర్మాణ రంగంలో  లేబర్ మరియు కార్మికులకు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని కార్మిక సంక్షేమ బోర్డు నుండి వారికి వచ్చే లబ్ధి సరైన టైంలో అందడం లేదని ఆయన అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి జిల్లా అన్ని రంగాలలో కార్మికులను ఆదుకోవాలని కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే లేబర్ కార్మికుల పక్షాన నిలబడి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ హెచ్చరించారు.

## సదాశివపేట అయ్యప్ప మందిరంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం

**– వడ్ల శ్రీకాంత్ చారి కత్తి స్వామి**

సదాశివపేట, జనవరి 2, (తెలంగాణ పత్రిక )



సదాశివపేట పట్టణంలోని స్థానిక అయ్యప్ప మందిరంలో జనవరి 3వ తేదీన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించను న్నట్లు నిర్వాహకులు తెలిపారు. రేండ్లపల్లి సాయిబాబా సన్నిధానానికి చెందిన కత్తి స్వామి వడ్ల శ్రీకాంత్ చారి జరపబోతున్న ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొంది, తీర్థప్రసాదాలు స్వీకరించి, మహా పడిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



పాపన్నపేట, ప్రతినిధి జనవరి02:(తెలంగాణ పత్రిక):

పాపన్నపేట మండల పరిధిలోని పాత లింగాయిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అర్జున్ పీరమ్మ  కుటుంబ సభ్యులకు శుక్రవారం రోజు తమ వంతుగా కాంగ్రెస్ పార్టీ సభ్యులు కార్యకర్తలు రూ.15000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సిద్ధప్ప మాట్లాడుతూ పేద,బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లింగాయిపల్లి గ్రామ సర్పంచ్ నిమ్మలగారి సిద్దప్ప,ఉప సర్పంచ్ నీరుడి రాజు,కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు ఇట్టబోయిన దస్తయ్య,సెక్రటరీ మాదగల్ల సిద్దిరాములు, వార్డు మెంబర్లు మాదగాళ్ల రామరాజు, ఇట్టబోయిన రాములు,పెద్దోళ్ల రవికుమార్, కార్యకర్తలు బెస్త యాదగిరి, లక్ష్మపురం మల్లేశం, పట్లోళ్ళ ఉమాకాంత రెడ్డి, నిమ్మళగారి రవి, నిమ్మళగారి సాయిబాబా, మాదగల్ల సాయిలు,భూపతి సాయిబాబా, చింతకాయల రమేశ్, భూపతి బ్రహ్మం,తుమ్మల దస్తయ్య,బెస్త ప్రవీణ్,పెద్దోళ్ల దుర్గయ్య, భూపతి రమేష్, నీరుడి భాగయ్య, కలాలి సాయగౌడ్, చింతకాయల రాజేందర్, మాదగల్ల శేఖర్, తుమ్మల రమేశ్, నీరుడి బ్రహ్మం, చింతకాయల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యను పరిష్కరించిన పాలకవర్గం



భిక్కనూర్ జనవరి 02 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామంలో ఉన్న నీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని పిన్నకుంట్లలో గల బోరు బావిలో కొత్తమోటర్ ను దించడం జరిగింది, ఈబోర్ ద్వారా పలుగడ్డకు ఉన్న ట్యాంకు లోనికి త్రాగునీటిని పంపడం జరుగుతుంది, ఈ క్రమంలో గ్రామ సర్పంచ్ కోడూరి సాయ గౌడ్ ,వార్డు సభ్యులు వడ్ల శ్రీనివాస్ చారి, బుడ్డ సుగుణ సత్తయ్య, నట్ట లింగం, నడిపోల్ల శ్యామల రామస్వామి, పెద్దల అనిల్ కుమార్, బొంది గణేష్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి చిన్నారులతో నూతన సంవత్సర వేడుకలు

**– చిన్నారులతో కలసి కేక్ కట్ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి ,జనవరి 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం రామారెడ్డి మండలం గిద్ద గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలోని రిజిస్టర్లు, స్టోర్ రూమ్‌ను పరిశీలించి, అంగన్వాడి  కేంద్రంలో అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలని, మరమ్మత్తులు చేయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, సంబంధిత ఐసిడిఎస్సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండ కవికి అభినందనలు

కామారెడ్డి ,జనవరి 2,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ గుర్తింపు పొందిన సాహితి సంస్థ నిర్వహించిన చిత్ర కవిత పోటీల్లో పాల్గొని కామారెడ్డి మండలం దోమ కొండ కళాశాల కు చెందిన వైద్య.శేషారావు సమర్పించిన కవిత సృజన్త్ర నాత్మత,బావస్ఫూర్తితో 20 స్థానంలో నిలిచినందులకు ఆ సంస్థ కవి ముఖ చిత్రంతో కూడిన ప్రత్యేక ప్రశంస పత్రం అందించారు. జాతీయ కార్యదర్శి ఈశ్వరి భూషణం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్. టి.పార్థసారధి, సంస్థ ప్రతినిధుల కవిని ప్రత్యేకంగా అభినందించారు.

## ఉదయం 10 గంటలు దాటిన వదలని పొగ మంచు

- రోడ్డు సరిగ్గా కనిపించక అవస్థలు పడ్డ వాహనదారులు..

వీణవంక ప్రతినిధి, జనవరి 2 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల వ్యాప్తంగా శుక్రవారం 26 గ్రామాలలో దట్టమైన పొగ మంచుతో ఉదయం 10 గంటల వరకు సాధారణ జనజీవనం, వాహనదారులు అవస్థలు పడ్డారు. చలికాలంలో పొగ మంచు రావడం సాధారణం, కానీ ఉదయం ఆరు ఏడు గంటల వరకే ఉంటుంది. కానీ శుక్రవారం ఉదయం 10గంటల వరకు హిమాలయాలను తలపించిన పొగ మంచు దట్టంగా ఆవరించి ఉండటంతో, రైతు సోదరులు, రైతు కూలీలు, వాహనదారులు, సాధారణ జనజీవనం సైతం చాలా ఇబ్బందులు పడ్డారు.వాతావరణం సమతుల్యం వల్ల ప్రకృతిలో మార్పులు వచ్చాయని, ప్రకృతి వినాశనం వల్లే, ఇలాంటి వాతావరణ మార్పులు వస్తాయని, ప్రతి ఒక్కరూ ప్రకృతిని సంరక్షించాలని, మేధావులు, విద్యా వేత్తలు సాధారణ జనజీవనానికి హితవు పలుకుతున్నారు..

## వీణవంక పంట పొలాల్లో కొండచిలువ కలకలం..

వీణవంక ప్రతినిధి, జనవరి 2 ( తెలంగాణ పత్రిక)



వీణవంక మండలం బ్రాహ్మణపల్లి శివారులోని పెద్ద మోరి సమీపాన రైతు పంట పొలంలో 6 ఫీట్ల పొడుగు కలిగి కొండచిలువ కలకలం సృష్టించింది. రైతు సోదరులు పంట పొలాల్లో బిజీగా ఉన్న సమయంలో ఒడ్లు చెక్కుతుండగా ఒక్కసారిగా పార కొండచిలువపై పడగా, రైతు చాకచక్యంగా కొండచిలువ అని భావించి, వెంటనే సమీపంలో రైతులకు తెలియజేసి, రోడుపై వేయడం జరిగింది. రైతు మాట్లాడుతూ పొలంలో ఒడ్లు చెక్కుతుండగా, ఒడ్డు వెంట ఉన్న కొండచిలువ పారతో ఒడ్డును చెక్కుతుండగా, ఒకసారి బయటకు వచ్చిందని, దాన్ని గమనించి వెంటనే రోడ్డుపై వేయడం జరిగిందని, అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొండచిలువలు చెరువుల్లో చేరి, రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని అన్నారు.

## తహాశీల్దారును మర్యాదపూర్వకంగా కలుసుకున్న మామిడాలపల్లి సర్పంచ్ శ్రీరామోజు చంద్రమౌళి..



వీణవంక ప్రతినిధి, జనవరి 2 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ శ్రీరామోజు చంద్రమౌళి శుక్రవారం వీణవంక తహసిల్దార్ అనుపమ రావును మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సాహెబ్ హుస్సేన్, జగదీశ్వర్ రెడ్డి, వెంకటస్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

## కొలన్ హనుమంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 1:



నూతన సంవత్సరం 2026 సందర్భంగా ఏఐసీసీ సెక్రటరీ, ఒడిశా రాష్ట్ర ఇంచార్జి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి ని నిజాంపేట్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ కొలన్ హనుమంత్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి, పూల గుచ్ఛం అందజేశారు. అనంతరం నూతన సంవత్సరం లో ఆయన ఆయురా రోగ్యాలతో, ప్రజా సేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి అందరూ కలిసి సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

# ప్రయాణం చేసేటప్పుడు సీట్ బెల్ట్ విధిగా ధరించండి

- సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి, ప్రమాదాల్లో ప్రాణాలను కాపాడుతుంది.
- హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు.

హుజురాబాద్ జనవరి 02 (తెలంగాణ పత్రిక)



జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు సందర్భంగా హుజురాబాద్ పరకాల రోడ్డు క్రాస్ వద్ద సీట్ బెల్ట్ పై అవగాహన సదస్సు నిర్వహించిన హుజరాబాద్ వాహనముల తనిఖీ అధికారి కంచి వేణు. ఈ సందర్భంగా వెహికల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూప్రయాణంలో సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి, ఇది ప్రమాదాల్లో ప్రాణాలను కాపాడుతుంది, తీవ్రమైన గాయాల నుండి రక్షిస్తుంది, చట్టపరంగా కూడా ఇది తప్పనిసరి డ్రైవర్లు మరియు ప్రయాణీకులు (ముందు, వెనుక సీట్లలో ఉన్నవారు) అందరూ ప్రతి ప్రయాణంలో, ఎంత చిన్నదైనా సరే తప్పకుండా ధరించాలి ప్రాణాలను కాపాడుతుంది. ఇది మరణాలకు ప్రధాన కారణం కారు లోపలి భాగాలను ఢీ కొనకుండా, లేదా పక్కకు విసిరివేయబడకుండా కాపాడుతుంది, తీవ్రమైన గాయాల ప్రమాదాన్ని సగానికి పైగా తగ్గిస్తుంది.ఇది భారతదేశంలో మోటారు వాహన చట్టాల ప్రకారం తప్పనిసరి, ఉల్లంఘించిన వారికి జరిమానా విధిస్తారువెనుక సీటులో కూర్చున్న వారు కూడా సీట్ బెల్ట్ పెట్టుకోకపోతే ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయే అవకాశం ఎక్కువ, దీనిపై కొత్త నిబంధనలు వచ్చాయిఇది కేవలం డ్రైవింగ్ చేసేవారికి మాత్రమే కాదు, క్యాబ్స్, టాక్సీలు వంటి అద్దె వాహనాల్లో ప్రయాణించేవారికి కూడా వర్తిస్తుంది. ప్రయాణంలో, ప్రతిసారీ సీట్ బెల్ట్ పెట్టుకోవాలి. పిల్లలకు చిన్నప్పటి నుంచే అలవాటు చేయాలి, బూస్టర్ సీట్లు వాడాలి. సీట్ బెల్ట్ అలారాలు, నిబంధనలు మన భద్రత కోసమే, వాటిని విస్మరించకూడదు. సంక్షిప్తంగా, సీట్ బెల్ట్ అనేది చిన్నదిగా కనిపించినా, మీ ప్రాణాలను కాపాడే ఒక ముఖ్యమైన భద్రతా సాధనం.సీట్ బెల్ట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు:

ప్రాణాలను కాపాడుతుంది: ప్రమాదం జరిగినప్పుడు వాహనం నుండి బయటకు విసిరివేయబడకుండా నివారిస్తుంది మరియు సీటు బెల్ట్ ధరించినవారు సీట్ బెల్ట్ లేని వారి కంటే 45-60% సురక్షితంగా ఉంటారని గణాంకాలు చెబుతున్నాయి. సీటు బెల్ట్ మిమ్మల్ని సీటులో పట్టి ఉంచుతుంది, ఇది వాహనం అకస్మాత్తుగా ఆగినా, పక్కకు తగిలినా, లేదా బోల్తా పడినా ప్రాణాలను కాపాడుతుంది. భారతదేశంలో సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి, పాటించకపోతే జరిమానాలు విధించబడతాయి. ఎయిర్‌బ్యాగ్‌లతో కలిసి పనిచేస్తుంది. ఎయిర్‌బ్యాగ్‌లు ద్వితీయ రక్షణ వ్యవస్థ, సీట్ బెల్ట్ అనేది ప్రాథమిక రక్షణ వ్యవస్థ, రెండూ కలిసి పూర్తి భద్రతను అందిస్తాయి. ప్రతి ప్రయాణంలో ముఖ్యం. చిన్న దూరం ప్రయాణించినా, ముందు సీటులో కూర్చున్నా, వెనుక సీటులో కూర్చున్నా సీట్ బెల్ట్ తప్పనిసరి. వెనుక సీటులో కూర్చున్నవారు కూడా ప్రమాదాల్లో మరణించే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ నాగరాజు, హోంగార్డ్ బుర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోలూరు ఎస్ఐ ఏసీబీ వలలో పడ్డాడు

- రూ.20 వేల లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 2 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని కోలూరు పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎం. రమేశ్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు. శుక్రవారం (02-01-2026) పోలీస్ స్టేషన్ చాంబర్‌లో ఫిర్యాదిదారుడి నుంచి రూ.20,000 లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కోలూరు పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైం నంబర్ 508/2025 (BNSS సెక్షన్ 318(4), ఎస్సెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ సెక్షన్ 7) కేసులో ఫిర్యాదిదారుడి పేరును తొలగించేందుకు లంచం కోరినట్లు విచారణలో




వెల్లడైంది. ఇంతకుముందు ఈ కేసు విషయంలో ఎస్ఐ రూ.30 వేల లంచం డిమాండ్ చేయగా, అందులో భాగంగా 2025 డిసెంబర్ 17న రూ.5,000 ముందస్తుగా తీసుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. తాజాగా స్వీకరించిన రూ.20,000 లంచం నగదును స్వాధీనం చేసుకున్నారు. ప్రజాసేవకుడిగా ఉండి విధులను దుర్వినియోగం చేస్తూ అక్రమ లాభం పొందేందుకు ప్రయత్నించినట్లు ఏసీబీ పేర్కొంది. ఈ నేపథ్యంలో ఎస్ఐ ఎం. రమేశ్‌ను అరెస్ట్ చేసి హైదరాబాద్‌లోని స్పెషల్ జడ్జి (SPE & ACB కేసులు)II అదనపు కోర్టులో హాజరు పరిచారు. కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదిదారుడి వివరాలను గోప్యంగా ఉంచారు. ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేసినట్లయితే ప్రజలు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు సమాచారం ఇవ్వాలని ఏసీబీ తెలంగాణ విజ్ఞప్తి చేసింది.



## మున్సిపాలిటీలలో వార్డుల వారీగా ముసాయిదా ఓటర్ జాబితాను పునః పరిశీలించాలి

- జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 2:(తెలంగాణ పత్రిక):-

మున్సిపాలిటీలలో వార్డుల వారీగా ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాను పునః పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఆయన తన చాంబర్ లో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాలో ఏలాంటి తప్పులు లేకుండా నూటికి నూరు శాతం పారదర్శకంగా ఉండాలని, అందువల్ల ఈ నెల 1న మున్సిపల్ వార్డుల వారిగా ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాను మున్సిపల్ కమిషనర్లు, బి ఎల్ ఓలు, వార్డ్ ఆఫీసర్లు పునః పరిశీలన చేయాలని చెప్పారు. ప్రస్తుతం ప్రచురించిన ఓటరు జాబితా ఈసీఐ ఆదేశాలకు



మేరకు తయారు చేసిన ఓటరు జాబితాలో పురుష, మహిళ ఓటర్లు సరిపోయేలా ఉండాలని అన్నారు. ఆయా వార్డుల వారిగా రూపొందించిన ఓటరు జాబితాలో ఓటర్ల వివరాలు ఇంటి నెంబర్ల ప్రకారం ఉన్నాయో లేదో చూడాలన్నారు. ఒక వార్డులోని కుటుంబ సభ్యులు అదే వార్డులో ఉండేలా చూడాలని, ఒక వార్డులో నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువ ఓటర్లు లేకుండా చూడాలని, మున్సిపల్ ఎన్నికల సందర్భంగా గుర్తించిన రిటర్నింగ్ అధికారులు చురుకుగా పూర్తి అవగాహనతో ఉండేవారిని ఎంపిక చేయాలని, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి అవసరమైన ఇండెలిబుల్ ఇంక్ కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతమున్న ఓటరు జాబితాలో ఎట్టి పరిస్థితులలో సవరణకు అవకాశం లేదన్న విషయాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు, ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని ఆయన వెల్లడించారు. మున్సిపాలిటీలలో ప్రచురించిన ఓటరు జాబితా పై ఈనెల 5 వరకు అభ్యంతరాలను స్వీకరించాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితాకు సంబంధించి మున్సిపాలిటీలలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు.

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

- చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టిచాకిరి చేయిస్తే క్రిమినల్ కేసులు నమోదు.
- బాల కార్మికులు కనిపిస్తే 1098,డయల్ 100కు సమాచారం అందించండి.
- జిల్లా ఎస్పి రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 2

జనవరి 1 నుండి 31వ తారీఖు వరకు వరకు నిర్వహించే ఆపరేషన్ స్మైల్-XII లో భాగంగా పోలీస్ అధికారులు,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్,చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో ఈరోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సమావేశమయ్యారు. ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లాలోని ఐదు సబ్ డివిజన్లయిన కొత్తగూడెం,పాల్వంచ,భద్రాచలం,ఇల్లందు,మణుగూరు లో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమన్వయంతో విధులు నిర్వర్తించి,జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం కోసం కృషి జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఆపరేషన్ -స్మైల్ XII కి సంబంధించిన వివిధ శాఖల అధికారులతో




సమన్వయ సమావేశ నిర్వహణతో పాటు,వివిధ విభాగాల అధికారులతో కలిసి ఆపరేషన్ స్మైల్-XI, పోస్టర్లను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి ఆపరేషన్ స్మైల్ - XII కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, 18 సంవత్సరాల లోపు తప్పిపోయిన, కిరాణం షాపులు, మెకానిక్ షాపులలో,హోటళ్లలో, ఫ్యాక్టరీ లలో పని చేస్తున్న బాల కార్మికులను వదిలివేయబడిన పిల్లలను, రోడ్డు పై భిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి,వారికి అప్పగించడం లేదా చైల్డ్ కేర్ హోమ్ కు పంపించడం జరుగుతు ందన్నారు.చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన వెట్టి చాకిరీ చేయించిన వారిపై నూతన చట్టాలను అనుసరించి క్రిమినల్ కేసులు నమోదు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పి హెచ్చరించారు. బాలల హక్కుల సంరక్షణ ద్వారానే సంపూర్ణ మానవ అభివృద్ధి సాధ్యమవుతుందని ,ఆ దిశగా అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికుల కనిపిస్తే 1098,డయల్ 100కు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.చిన్నపిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి ముఖాల్లో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని భాద్యతగా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,డీసిఆర్బి సీఐ శ్రీనివాస్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము, బి డబ్ల్యు ఓ స్వర్ణలత లెనినా, సిడబ్ల్యుసి సభ్యులు అంబేద్కర్, సాదిక్ పాషా,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ షర్ఫుద్దీన్, డీసీపీవో హరి కుమారి,చైల్డ్ లైన్ కో-ఆర్డినేటర్ సందీప్,అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ మాధవ రావు, కే ఎస్ సి ఎఫ్ కో-ఆర్డినేటర్ రాజేష్,కమిటీ మెంబెర్స్ షీ టీం ఎస్సై రమాదేవి,ఎస్సైలు విజయ, రాజేష్, సమ్మిరెడ్డి,రాఘవయ్య,లక్ష్మణ్,జిల్లా పరిధిలో ఏర్పాటు చేయబడిన ఆపరేషన్ స్మైల్-XII ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవుల ఆధ్వర్యంలో జానంపేట ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం

తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ జనవరి 02 2026

మండల పరిధిలోని జానంపేట గ్రామంలో క్రైస్తవులు గ్రామ పంచాయతీ సర్పంచ్ వీరపోగు రాములు, ఉప సర్పంచ్ నాగరాజు, వార్డు మెంబర్లను మరియు సింగిల్ విండో డైరెక్టర్ నరసింహ యాదవ్ ను గురువారం శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రజా ప్రతినిధులు అందరూ ఆ యేసుని యొక్క కృప వల్ల జానంపేట గ్రామ ప్రజలను వాళ్లకుండే సమస్యల పట్ల వెంటనే చర్యలు తీసుకొని వాటిని తీర్చే విధంగా చూడాలని ఆ శక్తిని



వారికి ప్రసాదించాలని ఏసును జానంపేట చర్చినందు ప్రార్థనలు చేశారు. తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జానంపేట క్రైస్తవ సోదరులు



గ్రామ పెద్దలు యువకులు మహిళలు గ్రామంలో మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో బ్రైడల్ జ్యువెలరీ షో..

**– మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, 02 జనవరి నుండి 11 జనవరి,2026 వరకు..**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 02, (తెలంగాణ పత్రిక)

ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నమరియు అతి పెద్ద బంగారు నగల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ & డైమండ్స్, తమ బ్రైడల్ జ్యువెలరీ షోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, చందానగర్ షోరూంలో ప్రారంభించారు ఈ బ్రైడల్ జ్యువెలరీ షో 02 జనవరి నుండి 11 జనవరి, 2026 వరకు వరకు కొనసాగుతుంది. ఈ ప్రచారానికి ఎంపిక చేసిన ఇతివృత్తం (షో ది వే). ఈ ఇతివృత్తం ద్వారా భిన్న ప్రాంతాలు, విభిన్న సంస్కృతులు మరియు సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నవ వధువుల కోసం కళాత్మకంగా రూపొందించిన ఆభరణాలు ప్రదర్శించబడతాయి. భారత దేశంలో వివాహం అనేది రోజుల తరబడి చేసుకొనే అతి పెద్ద వేడుక. ఎన్నో కుటుంబాలు ఎందరో బంధువులు విచ్చేయడం, తమ ఆచార వ్యవహారాలతో ఒకరినొకరు గౌరవించుకోవడం, ఆలింగనాలు పలకరింపులతో కూడిన ఉద్విగ్న క్షణాలు, ఎటు చూసినా జన సందోహంతో అదొక పెద్ద వేడుక. ఈ అసాధారణ పరిస్థితిని సైతం సానుకూల మారంలో ముందుకు తీసుకెళ్తూ, నేటి వధువు కోసం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఒక సరికొత్త ధోరణి నెలకొల్పింది, తన వివాహం తనకెప్పటికీ



సుమధురమని భావించేలా షో ది వే సందేశంతో ముందుకు వచ్చింది. కొత్త పెళ్లికూతురి అందచందాల నుండి పొందిన ప్రేరణతో విస్మయపరిచే ఆభరణాల సేకరణలను ఈ ప్రచారంలో భాగంగా ప్రదర్శిస్తోంది మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్. అంతే కాకుండా, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఇతర బ్రాండ్లు అయిన భారతీయ వారసత్వ ఆభరణాలు మరియు హస్తకళారూపాల ఆభరణాల బ్రాండ్ డివైన్ వజ్రాభరణాల బ్రాండ్ మైన్, అన్ కట్ వజ్రాభరణాల బ్రాండ్ ఎరా మొదలైనవి కూడా ఈ ప్రచారంలో చోటుచేసుకున్నాయి. ఈ బ్రైడల్ జ్యువెలరీ షో సందర్భంగా ప్రతి కొనుగోలుపై ప్రత్యేక ఆఫర్లను పొందండి. బంగారం, రత్నాభరణాలు మరియు అన్ కట్ ఆభరణాల తరుగు చార్జీలపై 30% వరకు తగ్గింపు, వజ్రాభరణాల వజ్రాల విలువ పై 30% వరకు తగ్గింపు, 2026 జనవరి 18 వరకు మాత్రమే షరతులు వర్తిస్తాయి. మలబార్ గోల్డ్



అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు వజ్రాభరణాల పై 100% విలువ లభిస్తుంది. బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజీఐ మరియు జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది..

# జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం, పత్రికా ప్రచురుణార్థం

**– ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేసిన డి.ఎం.హెచ్.ఓ.**

తెలంగాణ పత్రిక జనవరి 2 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం పట్టణంలోని శ్రీజ ఫర్టిలిటీ సెంటర్, వైరా రోడ్, గుర్రం డెంటల్ కేర్ మరియు స్టార్ డయాజ్ఞాస్టిక్ ప్రైవేట్ ఆసుపత్రులను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి.రామారావు ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అందిస్తున్న వైద్యసేవలు, రికార్డుల నిర్వహణ, పారిశుధ్యం, సిబ్బంది హాజరు, వైద్యసేవల కోసం తీసుకుంటున్న ధరల పట్టిక, అందుబాటులో వున్న నిపుణులైన డాక్టర్ల వివరాలను తెలిపే పట్టికలను పరిశీలించారు. హాస్పిటల్ సేఫ్టీ పరికరాలను, వైద్య పరికరాలను, పేషంట్లకు త్రాగునీరు, వెయిటింగ్ హాల్ లో చైర్లు, సరైన సదుపాయాలు కల్పించాలని చెప్పారు. ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా ధరల జాబితా ను స్పష్టంగా ప్రదర్శించి, అదే ప్రకారం రుసుములు



వసూలు చేయాలని సూచించారు. ఇచట "లింగ నిర్ధారణ పరీక్షలు చేయబడవు ఇది పి.సి.పి.ఎన్.డి.టి. చట్టం ప్రకారం శిక్షార్హ నేరం" అనే బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించాల్సిందిగా ఆదేశించారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వాహణను నిబంధనల ప్రకారం సక్రమంగా చేపట్టాలని, స్కానింగ్ సేవలకు హాజరయ్యే రేడియోలాజిస్టుల పూర్తి వివరాలు డి.ఎం.హెచ్.ఓ. ఆఫీస్లో అందించాలని తెలిపారు. ఆసుపత్రుల్లో రిజిస్ట్రేషన్ సమయంలో సమర్పించిన నమోదిత వైద్యుల సేవలే అందించాలనీ, అనధికార వైద్యుల ద్వారా సేవలు అందించరాదని స్పష్టం చేశారు. చట్టనిబంధనలను ఉల్లంగించినట్లు గుర్తించినట్లయితే సంబంధిత ఆసుపత్రులపై క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం కఠిన చర్యలు చేపడతామని, ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన వైద్యసేవలు అందించాలని, ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, శ్రీజ ఫర్టిలిటీ సెంటర్ డా. కె. శ్వేత, గుర్రం డెంటల్ కేర్ హాస్పిటల్ డా.సునీల్ కుమార్ మరియు స్టార్ డయాజ్ఞాస్టిక్ ప్రైవేట్ ఆసుపత్రి డా. ప్రవీణ్ రెడ్డిలకు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ నియమ నిబంధనల గురించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు వివరించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి,ఖమ్మం.దీని ప్రతిని అన్ని దిన పత్రికలకు ప్రచురణార్థం జిల్లా పౌర సంబందాల అధికారి ద్వారా పంపనైనది.

# ఇషా పుట్టినరోజు వేడుక లో పాల్గొన్న నలబోల ప్రవీణ్ కుమార్ రెడ్డి, కరాటే వేణు



తెలంగాణ పత్రిక జనవరి 2 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

బోనకల్‌లోని శాంతి నిలయం వద్ద ఇషా పుట్టినరోజు వేడుకలను కేవలం సంబరంగా కాకుండా సేవా కార్యక్రమంగా నిర్వహించడం ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ముందుగా పుట్టినరోజు కేక్ కట్ చేసి, శాంతి నిలయంలో ఆశ్రయం పొందుతున్న అనాథ పిల్లలకు కేక్ పంపిణీ చేశారు. అనంతరం అక్కడ ఉన్న పిల్లలందరికీ మధ్యాహ్నం భోజనాన్ని ఏర్పాటు చేశారు.



కుటుంబ సభ్యులు స్వయంగా దగ్గరుండి పిల్లలకు భోజనం వడ్డిస్తూ మానవత్వం, సేవాభావాన్ని చాటుకున్నారు. పిల్లలతో కలిసి సమయం గడపడంతో వేడుక హృద్యంగా, ఆత్మీయంగా సాగింది. ఈ కార్యక్రమంలో పాప తల్లితండ్రులు వీరబాబు, ధనలక్ష్మి మానసిక వికలాంగులకు అన్నప్రసాద వితరణ చేసి, పుట్టినరోజును సేవా మార్గంలో అర్థవంతంగా మలిచారు. ఈ వేడుకలో తాత శ్రీనివాస్, అనసూయమ్మ, నాగేశ్వరరావు, మాధవి, దీక్షిత్‌తో పాటు సాదినేని చిరంజీవి,గిరిజ,శిరీష , హనుమంతు,నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కరాటే వేణు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సామాజిక బాధ్యతతో పాటు మానవీయ విలువలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని స్థానికులు విశేషంగా ప్రశంసించారు.

## మర్యాదపూర్వకంగా సి.ఐ. కలిసిన బిఆర్ఎస్ నేతలు

ఆత్మకూర్ : జనవరి 02, (తెలంగాణ పత్రిక):



ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆత్మకూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లేతకుల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు ఆత్మకూరు సిఐ ఆర్ సంతోష్ ని శాలువాతో సన్మానించి పూల బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఉప సర్పంచ్ భాష బోయిన పైడి ,మాజీ ఉపసర్పంచ్ రేవూరి సంపత్ రెడ్డి, ఫ్యాట్ మాజీ పాక్స్ డైరెక్టర్ నత్తి సుధాకర్, మాజీ వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బీరం రజనీకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జనగాం సాంబయ్య ,వార్డు సభ్యులు కొంపెల్లి రవి, మాజీ వార్డ్ సభ్యులు ఎవరు ప్రవీణ్ రెడ్డి, నాయకులు ఆంద్రు విశ్వేశ్వర్ రెడ్డి, భాషా బోయిన సదానందం ,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు అన్నప్రాసనలు



వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి 02 (తెలంగాణ పత్రిక):

మండల పరిధి చేరిలా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో శుక్రవారం అంగన్వాడి టీచర్లు దేవలత, లక్ష్మి ల ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు అన్నప్రాసనలు, అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచి బంజే లావణ్య రవి ఉప సర్పంచ్ బత్తుల నవీన్ పాల్గొని గర్భిణీ బాలింతలకు పలు సూచనలు సలహాలు చేశారు. అంగన్వాడి కేంద్రంలో అందజేసే పాలు గుడ్లు ఆకుకూరల ఒకపూట భోజనం చేసి ఆరోగ్యవంతులుగా ఉండాలని సూచించారు. క్రమం తప్పకుండా ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ సబ్ సెంటర్లో అందజేసి ఐరన్ మాత్రమే వేసుకోవాలని సూచించారు. అదనపు ఆహారాన్ని తీసుకొని పండంటి బిడ్డకు జన్మని ఇవ్వాలని సూచించారు. పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలనే తాగించాలన్నారు. ఆరు నెలల అనంతరం అనుబంధాహారాన్ని అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అనిత గ్రామ పెద్దలు బంజే రాములు వార్డు సభ్యులు సినింగి లింగం బండ నాగరాజు తో పాటు మరికొంతమంది ఉన్నారు..

## గ్రీన్ స్టార్ హాస్పిటల్ డైరీలు ఆవిష్కరణ.



నర్సంపేట జనవరి 02 తెలంగాణ పత్రిక

నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా నర్సంపేట పట్టణంలోని గ్రీన్ స్టార్ హాస్పిటల్ 2026 సంవత్సర డైరీలను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రీన్ స్టార్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి హాస్పిటల్ డైరెక్టర్లు శానబోయిన రాజ్ కుమార్,గోనె యువరాజు ,సుంకరి సంతోష్ రెడ్డి, ఎండి జమాలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్, ఎస్సైలకు సర్పంచ్‌ల సన్మానం




ముధోల్: 02 జనవరి (తెలంగాణ పత్రిక)

ముధోల్ మండలం చించాల సర్పంచ్ సర్వేష్, ఉప సర్పంచ్ పీసర సాయినాథ్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ముధోల్ లోని వివిధ శాఖల అధికారులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. తహసిల్దార్ కార్యాలయం తహసిల్దార్ శ్రీలత, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై బిట్ల పెర్సిస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అధికారుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణ, నాయకులు కన్నుల్ల రవి,గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్



## బీఆర్ఎస్ న్యూ ఇయర్ ఫ్లెక్సీల ధ్వంసం ప్రజాస్వామ్యం పై దాడి: ఆదర్శ్ రెడ్డి

పటాన్‌చెరు నియోజకవర్గం జనవరి 2 తెలంగాణ పత్రిక



పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని అమీన్‌పూర్ ప్రాంతాలు అలాగే జాతీయ రహదారుల వెంట ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ న్యూ ఇయర్ ఫ్లెక్సీలను అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చించివేయడం ప్రజాస్వామ్యం పై దాడి అని పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ ఫ్లెక్సీలను మాత్రమే లక్ష్యంగా చేసుకొని ఈ దాడులకు పాల్పడడం వెనుక స్పష్టమైన దురుద్దేశం కనిపిస్తోందని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా మాజీ మంత్రి హరీశ్ రావు ఉన్న ఫ్లెక్సీలపై దాడి యత్నం అసహ్యకరమని, ఇది రాజకీయ కక్ష సాధింపునకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఈ ఘటనపై పోలీసులు తక్షణమే స్పందించి బాధ్యులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా శాంతి భద్రతలు కట్టుదిట్టం చేయాలని కూడా ఆయన కోరారు.

## గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

- ముధోల్ ఎంపీడీవో లవ కుమార్



ముధోల్: 02 జనవరి (తెలంగాణ పత్రిక)

గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని ముధోల్ ఎంపీడీవో లవ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ముధోల్‌లోని మండల పరిషత్తు కార్యాలయంలో నూతన సర్పంచులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సర్పంచ్ లు గ్రామ అభివృద్ధికి అధికారుల సమన్వయంతో పనులను చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, నీటి సమస్య, వీధి దీపాలు తదితర సమస్యల పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదేవిధంగా దశలవారీగా పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రతి లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందే విధంగా చూడాలని పేర్కొన్నారు. నూతన సర్పంచ్‌లో గ్రామ సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ అశోక్ ఎంపీవో చంద్రశేఖర్ ఏపీఓ శిరీష తోపాటు పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల నూతన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్ లు పాల్గొన్నారు.

## పెట్టుబడి సాయం పై రైతుల హర్షం



ముధోల్: 02 జనవరి (తెలంగాణ పత్రిక)

కేంద్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం పై రూ .6వేల నుండి రూ. 10వేలకు పెంచడంతో బిజెపి నాయకులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని భగత్ సింగ్ చౌరస్తా వద్ద దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి మాజీ ఎంపీటీసీ దేవోజి భూమేష్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు మద్దతు ధరను ప్రకటించిందని ఘనత మోదికి సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని రైతు భరోసా గాని మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు రేణుక సాయినాథ్, మాజీ వార్డ్ సభ్యులు హంగిర్గ భోజన్న, మాధవరావు పాటిల్,దేవోజీ మారుతీ, వీడీసీ సభ్యులు ఆనంద్ పాటిల్,వెంకటపూర్ పోతన్న,శంకర్, భూమన్న, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలి: సర్పంచ్ దున్న శ్రీనివాస్

సూర్యాపేట జిల్లా కోదాడ నడిగూడెం మండలం జనవరి: 02 (తెలంగాణ పత్రిక)



నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని, ఆయురా రోగ్యాలతో విలసిల్లాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలో నూతన సంవత్సరం సందర్భంగా మహిళలతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని, మహిళలను కోటేశ్వరు లుగా చేయడం కోసం మహిళా సంఘాల సభ్యులకు పెట్రోల్ బంకులు, విద్యుత్ బస్సులను వారికి వారికి కేటాయిస్తుందన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు, మహిళలు సంతోషమ్మ, మేరమ్మ, రాజ్యం, రాములమ్మ, ఈదమ్మ, లక్ష్మి, కళ్యాణి, పుష్ప, అనూష, సుజాత, రేణుక, జానమ్మ, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ సంరక్షణ పై శంషారడ్డిపల్లి తండాలో అవగాహన సదస్సు

- జంతువులను వేటాడి చంపితే జైలు శిక్ష తప్పదు
- అటవీ భూములను అక్రమంగా ఆక్రమించడం చట్టరీత్యా శిక్షార్హులు
- అడవులను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తప్పవని
- ఫారెస్ట్ సెక్షన్ అధికారి శ్రీనివాస్ హెచ్చరించారు

వెల్దుర్తిమండల ప్రతినిధి, జనవరి 02 (తెలంగాణ పత్రిక):



అటవీ సంపదను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అడవులను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తప్పవని అటవీశాఖ అధికారులు ఫారెస్ట్ సెక్షన్ అధికారి శ్రీనివాస్, హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధి శంషా రెడ్డి పల్లి తండాలో అటవీ చట్టాలపై తండావాసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఫారెస్ట్ సెక్షన్ అధికారి శ్రీనివాస్ బీట్ అధికారి భరత్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అడవికి నిప్పు పెట్టడం అటవీ ప్రాంతాల్లో ఉద్దేశపూర్వకంగా మంటలు పెట్టడం వలన వన్యప్రాణులకు పర్యావరణానికి జరిగే నష్టాన్ని తెలియజేశారు. అటవీ జంతువులను వేటాడడం చట్టరీత్య నేరమని తెలిపారు. జంతువులను వేటాడి చంపితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. అటవీ భూములను అక్రమంగా ఆక్రమించడం చట్టరీత్య శిక్ష హర్వులుగా తెలిపారు. అటవీరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి గణేష్ ఫారెస్ట్ శిక్షణ అధికారి శ్రీనివాస్ బీటాధికారి భరత్ తండావాసులు పాల్గొన్నారు. అటవీ సంరక్షణలో తాము ఎప్పుడు ముందుంటామని ఈ సందర్భంగా తండావాసుల తో ప్రతిజ్ఞ చేయించారు.

# ఫుడ్ పాయిజన్ బాధితులను పరామర్శించిన ఎంపీ





తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి1:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని భవాని నగర్ వాసులు ఫుడ్ పాయిజన్ కారణంగా అస్వస్థతకు గురికావడంతో వారిని మల్లారెడ్డి హాస్పిటల్‌లో మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎంపీ, వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆసుపత్రి వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, ఎం.ఎస్. వాసు, రావుల పృథ్వి, భరత్ కుమార్, మంజునాథ్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# పేరుకే సర్కార్ సేవలన్నీ ప్రవేట్ నా?

- ప్రభుత్వ వైద్యులు కార్పొరేట్ హాస్పిటల్లో సేవలు?
- బాధితులు సహకారాలు లేకుండానే పేషెంట్ ను తరలింపు!
- అంబులెన్స్ డ్రైవర్లతో కుమ్మక్కై నా వైనం!
- గిరిజన నాయకులతో కలెక్టర్ కి ఫిర్యాదు ఆపై కేసు నమోదు?
- సూపర్నెంట్ ఉన్న పెత్తనం అంత తనదన్నట్లు చేస్తున్న వైనం?
- వైద్య వృత్తికి మచ్చ తెస్తున్న ప్రముఖ వైద్యులు

అశ్వారావుపేట ఆర్ సి,జనవరి 2, తెలంగాణ పత్రిక.





వైద్యమొ నారాయణ అన్నట్లుగా కొందరు సర్కార్ దవాఖానాలో చేయవలసిన సేవలు అన్ని ప్రైవేట్ హాస్పటల్లో నిర్వహించి కాసులు కూడా పెట్టుకుంటున్నారు. కొందరు బాధితులు సహకారాలు లేకుండానే పేషెంట్ ని తరలించే పనులు నిమగ్నమై అంబులెన్స్ డ్రైవర్లతో కుమ్మక్కై భారీ స్థాయిలో కమిషన్లను దండుకుంటున్న తీరుపై గిరిజన సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారైన డిఎంహెచ్ కి ఫిర్యాదు చేసినప్పటికీ మందలించి వదిలేయటం శిక్షించే పరిస్థితి కనిపించడం లేదని తెలుస్తుంది అయినా ప్రబుద్ధుడు బుద్ధి మారలేదని ఆయా ప్రాంతాల్లో గిరిజన సంఘాల నాయకులు సైతం గళం మెతుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలోని 30 పడకల ఆసుపత్రి నందు ఓ వైద్యులు విధులు నిర్వహిస్తున్నారు. చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో యాక్సిడెంట్ గానీ ఇతర వ్యాధిగ్రస్తుల కు కనిపించే సేవ ప్రభుత్వ ఉచిత వైద్య సేవలే! కావటంతో ప్రాంతాల నుండి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులకు రావడంతో సదరు వైద్యులు బ్రాంచ్ కార్యాలయానికి తరలించి పూర్తి ఆధునిక వైద్యాలను అందించడం కాకుండా క్లిష్టమైన పరిస్థితులలో తమ అనుసంధాల్లో కొనసాగుతున్న కార్పొరేట్ వైద్యశాల కు తరలించి వైద్యం నిర్వహించి భారీ స్థాయిలో కమిషనర్లను కూడా పెట్టుకోవడం వంటి తథంగాలపై కొందరు గిరిజన నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేత్ వి పటేల్ మరియు డి ఎం హెచ్ ఓ జిల్లా అధికారికి ఫిర్యాదు చేయడం సదర వైద్యుని మందలించి చిన్నపాటి కేసును నమోదు చేసి వదిలిపెట్టారే తప్ప పూర్తి స్థాయిలో శిక్షించలేదని ఆయా ప్రాంతంగా గిరిజనలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. అంతేకాకుండా హాస్పటల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సూపర్వైజర్ అనే వ్యక్తి సహకారాలు మరియు సూపర్నెంట్ సహకారాల తోని ఇటువంటి కార్యక్రమాలు కొనసాగటం జరుగుతుందని అశ్వారావుపేట దమ్మపేట మండల ప్రజలు భారీ స్థాయిలో విమర్శిస్తున్నారు.

**ఆసుపత్రి సూపర్నెంట్ ఉన్న లేనట్టే!**

పేట పట్టణంలోనే ఉన్న ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి నందు సుమారు 11 మంది ప్రభుత్వ వైద్యులు పనిచేస్తున్నారని పలు రాజకీయ నాయకులే కాకుండా పలు అధికారులు సైతం పదేపదే చెబుతున్న వైద్యం మాత్రం కార్పొరేట్ వైద్యశాలల్లోనే బాధితులకు వైద్యం అందిస్తున్నారు. ఇటువంటి హాస్పటల్ కు సూపర్నెంట్ గా ప్రభుత్వం ఒకరిని నియమించటం వారు మాత్రం సుధీర ప్రాంతంలో నివాసం ఉండటం వారానికి ఒక్కరోజు మాత్రమే పేటలో దర్శనం ఇవ్వటం వైద్యశాల పరిస్థితులు ఎప్పటికప్పుడు చరవాణిలో పర్యవేక్షించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారని భారీ స్థాయిలో విమర్శలు లేవనెత్తుతున్నాయి. అంతేకాకుండా హాస్పటల్ నందు పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ వర్కర్లు సూపర్నెంట్ గారికి అన్ని సహకారాలు అందించడం ఒకరు వచ్చిన మరొకరు రాకపోయినా! వచ్చినట్టే అన్ని నమోదు చేయించడం అన్ని సక్రమంగా జరుగుతున్నాయని నమ్మించడం వారికి వారే దిట్ట!

**యాక్సిడెంట్ కేసులు ఎక్కువగా బ్రాంచి లోనే వైద్యం అందిస్తున్నట్లు సమాచారం**

పట్టణ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు పనిచేస్తున్న వైద్యులు పక్క మండలం అయిన దమ్మపేట నందు ఓ కార్పొరేట్ వైద్యశాల నిర్వహించటం చర్చినియాంశంగా మారింది. అంతే కాకుండా చుట్టుపక్కల గ్రామాలలో యాక్సిడెంట్ గాని ఇతర ఇతర వ్యాధిగ్రస్తులు గాని ముందుగా ప్రభుత్వ దవాఖానాలో తూతూ మంత్రంగా వైద్యుని నిర్వహించి తదుపరి తమ అనుచరుల ద్వారా కార్పొరేట్ వైద్యశాలకు తరలించి భారీ స్థాయిలో కాసులు వసూలు పాల్పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అంతేకాకుండా బాధ్యత కుటుంబ సభ్యులతో సంబంధం లేకుండానే వైద్యం కోసం ఖమ్మం హైదరాబాదు వంటి ప్రాంతాలకు వెళ్లే లోపే తమ బంధువులకు తీవ్ర నష్టం జరుగుతుందని నమ్మబలికి 12 కిలోమీటర్ల పరిధిలో ఉన్న కార్పొరేట్ హాస్పటల్ కి తరలించామని మీరు త్వరగా వెళ్లి వారికి సహకారాలు అందించాలంటూ అనేక బాధిత కుటుంబాల సూచనలు సలహాలు ఇస్తున్నట్లు ఆయా ప్రాంతంలోని బాధితులు అనేకమంది మీడియా ముఖంగా తెలిపినట్లు విశ్వసనీయ సమాచారం.

**అంబులెన్స్ డ్రైవర్లే ప్రధాన పాత్రలు**

అశ్వారావుపేట, దమ్మపేట మండలాలకి ఒకే ఒక ప్రభుత్వ ఆంబులెన్స్ ఉండటం ప్రతి గ్రామానికి వెళ్లి సేవలు అందించడం సాధ్యపడదని కొందరు ప్రైవేటు అంబులెన్స్ డ్రైవర్లు స్థానిక ప్రభుత్వ హాస్పటల్ సిబ్బందితో ఓ ఒప్పందాన్ని కుదుర్చుకోవడం తదుపరి సంఘటన జరిగిన పెమట బాధితులు హాస్పిటల్ కి తరలించి ఆపై కార్పొరేట్ వైద్యశాలకి తరలించే విధంగా ఒప్పందం కుదుర్చుకొని డ్రైవర్లు చెప్పే దానినిబట్టి వైద్యులు వైద్యం కూడా చేస్తున్నట్లు కొందరు గిరిజన సంఘాల నాయకులు సైతం మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఇటువంటి డాక్టర్లను వెంటనే తొలగించి పూర్తి స్థాయిలో ప్రజలకు వైద్యం అందించే విధంగా సహకరించే వారిని నియమించాలని అశ్వారావుపేట దమ్మపేట ప్రజలు కోరుకుంటున్నారు.

# ఏపి డిప్యూటీ సిఎం కొండగట్టు పర్యటన కొరకు పకడ్బందీ ఏర్పాట్లు

-ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్..

తెలంగాణ పత్రిక జగిత్యాల జిల్లా ప్రతినిధి జనవరి 2



శనివారం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొండగట్టు పర్యటన సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మరియు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు పరిశీలించారు. డిప్యూటీ సిఎం పర్యటన సందర్భంగా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, సభా స్థల ఏర్పాట్లు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం హెలిప్యాడ్, శిలాపలకం మరియు గుడి ఆవరణ ప్రదేశంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. రేపటి పర్యటన నేపథ్యంలో కొడగట్టు ప్రాంతంలో ట్రాఫిక్ ఆంక్షలు, మరియు పోలీసు బందోబస్త్ ఉంటుందని తెలిపారు.

# అంతిమ యాత్రలో పాల్గొన్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు

-డాక్టర్ బానోతు సారంగపాణి

నల్లబెల్లి జనవరి 02 తెలంగాణ పత్రిక



దస్తగిరి పల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ అహ్మద్ పాష తండ్రి ఎండి. మైనొద్దీన్ నిన్న అనారోగ్యంతో మృతి చెందగా వారి భౌతిక దేహానికి పూల మాల వేసి, నివాళులు అర్పించిన, లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి, పాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఉడుగుల ప్రవీణ్ గౌడ్, గ్రామ సర్పంచ్ పులి రమేష్, ముచ్చింపుల్ల తండ సర్పంచ్ మచ్చిక రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బాషా బోయిన రాజు,మాజీ సర్పంచులు గానే రాంబాబు, ఊరటి అమరేందర్, పెండ్యాల సుధాకర్, గ్రామ పార్టీ ఉపాధ్యకులు సంఘీ సురేష్, వార్డు మెంబర్ గుంపుల రాజు, గుంపుల శ్రీను, పోతారబోయిన మహేందర్ , బావు ప్రశాంత్, బొల్లె నవీన్ లతో పాటు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, మండల, గ్రామ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు అంతిమయాత్ర లో పాల్గొన్నారు.

# హుజురాబాద్ సిఐ కరుణాకర్ కు ఘన సన్మానం

- సిఐ కరుణాకర్ కు ఉత్తమ సేవా పథకం రావడం పై పట్టణ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం.
- బీసీ ఆజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్మానం.
- బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాగర్, బీసీ జేఏసీ కన్వీనర్ సందెల వెంకన్న.

హుజురాబాద్ జనవరి 02, (తెలంగాణ పత్రిక)



హుజురాబాద్ సిఐ కరుణాకర్ కు ఉత్తమ సేవా పథకం వచ్చిన సందర్భంగా సిఐ కరుణాకర్ కు ఘన సన్మానం చేసిన బీసీ ఆజాది ఫెడరేషన్ నాయకులు. హుజురాబాద్ లో మంచి సేవలు, నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత, మహిళలు, పిల్లల రక్షణ, సైబర్ నేరాల నివారణ వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి హుజురాబాద్ పట్టణంలో శాంతిభద్రలు నెలకొల్పేందుకు పోలీస్శాఖ నిరంతరం కృషి చేస్తున్నారని గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం సిఐ కరుణాకర్ కు ఉత్తమ సేవా పథకం రావడం పట్ల హుజురాబాద్ ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు, పట్టణ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమం లో బీసీ ఆజాది ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, బీసీ జేఏసీ కన్వీనర్ సందెల వెంకన్న, మండల అధ్యక్షులు నడిగోటి రమేష్, ఉపాధ్యక్షులు కొలిపాక క్రాంతి కుమార్, హుజురాబాద్ 26 వార్డ్ కాంగ్రెస్ నాయకులు మంద బిక్షపతి (కె.ఆర్), ఎర్ర బజ్జ నారాయణ, పంజాల వెంకటేశ్వర్లు గౌడ్, రాజు, కందుకూరి భాస్కర్, తిరుపతి, రమేష్ తదితరులు పాల్గొని సిఐ కరుణాకర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేదల కడుపు కొట్టే కేంద్ర ప్రభుత్వ విధానాలను ఉద్యమాలతో తిప్పి కొట్టాలి

-రౌండ్ టేబుల్ సమావేశంలో జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 2:(తెలంగాణ పత్రిక):-





పేదల కడుపు కొట్టే విధంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని, వాటిని ఉద్యమాలతో తిప్పి కొట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆయా పార్టీలు, ప్రజాసంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాది హామి పథకాన్ని నీరు గార్చేందుకు వీబీజీ రాంజీ పథకం తీసుకొచ్చారని ఆరోపించారు. మహాత్మగాంధీ పేరును తొలగించి ఉపాది హామి పథకానికి నిధులు తక్కువ చేసి పేదలకు ఉపాది లేకుండా చేస్తున్నారని విమర్శించారు. పేదల కడుపు కొట్టే విధంగా కేంద్రం నిర్ణయాలు ఉన్నాయని ధ్వజమెత్తారు. ఉపాది హామి చట్టాన్ని కాపాడుకోవాలని, విద్యుత్ రంగంలో తీసుకొచ్చిన సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. విద్యుత్ను ప్రైవేట్పరం చేసి పేదలపై భారం మోపేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఉత్పత్తి రంగంలో కీలకంగా ఉండే కార్మికుల సంక్షేమం, అభివృద్ధిని తూట్లు పొడిచేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని ఆరోపించారు. పాత చట్టాలను రద్దు చేసి నాలుగు కొత్త చట్టాలను తీసుకొచ్చి కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. 8గంటల పని విధానానికి బదులు 12 గంటలు పనిచేయించుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. లేబర్కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై అన్ని రాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు, కార్మికులు, రైతులు వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున్న ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సైన్స్ విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మువ్వా రామారావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, డాక్టర్ జె.రాజు, ఎంసీపీఐయూ రాష్ట్ర నాయకుడు వస్కుల మట్టయ్య. డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, రవినాయక్, అంజయ్య, చాంద్పాషా, సీతారాములు, తిరుపతి రామ్మూర్తి, కోడిరెక్క మల్లయ్య, ఆయా పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు కృషి చేయాలి





-జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 2:(తెలంగాణ పత్రిక):-

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో భాగస్వాములై జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, సిబ్బంది, వివిధ ఉద్యోగ సంఘాలు, రైస్ మిల్లర్ల సంఘాల ప్రతినిధులతో ఆయన మాట్లాడారు.జిల్లా అధికారులు జిల్లా, మండల, గ్రామస్థాయిలో అందరినీ సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా అమలు చేయాలని కోరారు.పథకాల అమలులో క్షేత్రస్థాయిలో అందరికీ న్యాయం జరిగేలా చూడాలని, అప్పుడే జిల్లా సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ అన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్, ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా రవాణా కమిషనర్ వాణి, తదితరులు ఉన్నారు. కాగా విద్యార్థులకు ఉపయోగపడేలా జిల్లా అధికారులు, సిబ్బంది, గజిటెడ్, టీఎన్జీవో, రెవెన్యూ సర్వీసెస్, ట్రాన్స్పోర్ట్ తదితర సంఘాల ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కు నోట్ బుక్కులు, పెన్నులు, దుప్పట్లు, పూల మొక్కలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కేక్ ను కట్ చేశారు. అంతేకాక వివిధ ఉద్యోగ సంఘాల నూతన సంవత్సర క్యాలెండర్లు,డైరీలు ఆవిష్కరించారు.

# కలెక్టర్కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థినిలు



కామారెడ్డి, జనవరి 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నూతన సంవత్సరశీ సందర్భంగా కామారెడ్డిజిల్లా షెడ్యూల్ కులాల సమీకృత బాలికల వసతిగృహం విద్యార్థినులు జిల్లా కలెక్టర్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తమ సహచరులతో స్వయంగా తయారు చేసిన గ్రీటింగ్ కార్డులను కలెక్టర్ గారికి అందజేశారు. విద్యార్థినుల శుభాకాంక్షలను కలెక్టర్ ఆనందంగా స్వీకరించి, నూతన సంవత్సరంలో వారు విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమం నందు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీ పి.వెంకటేష్ , వసతిగృహ అధికారులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాలను సందర్శించిన సర్పంచ్ కృష్ణమూర్తి



దేవరుప్పుల, జనవరి 2 (తెలంగాణ పత్రిక):

దేవరుప్పుల మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ గిరిజన ఆశ్రమ బాలికల విద్యాలయాన్ని శుక్రవారం దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో అటెండెన్స్ రిజిస్టర్ ను, బాలికలకు అందించే ఆహార మెనూను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. విద్యార్థులు ఎదురుకుంటున్న సమస్యలపై ఎస్ ఓ సుకన్యతో మాట్లాడి తెలుసుకున్నారు. కస్తూరిభా గాంధీ విద్యాలయం అంటేనే పేద పిల్లలకు ఒక నిలయమని, ఈ విద్యాలయం పిల్లలకు ఒక దేవాలయమని, ఇంతకు ముందు ఒక లెక్క ఇప్పుడు ఒక లెక్క అని ఆయన అన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పిల్లల ఆహార విషయంలో నిర్లక్ష్యం తగదని ఆయన హెచ్చరించారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలున్నా తనకు తెలపాలని, తన వంతు సహకారం పాఠశాలకు అందిస్తానన్నారు. పిల్లలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులంతా భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు చిలుకూరి నర్సయ్య, తోటకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్యక్రమం ప్రారంభం చేసిన కీసర



మోతె , జనవరి 2 తెలంగాణ పత్రిక:

శుక్రవారం మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామం పంచాయతీ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యా తో పాటు బలవర్ధకమైన ఆహారం అందించి పిల్లలకు వారి మానసికమైన , శారీరకమైన ఎదుగుదలకు మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేసి మన పిల్లల కు సంవత్సరానికి రెండు జతల బట్టలు అందిస్తుందని అందుకు తల్లిదండ్రులందరూ తప్పకుండా మన ఊరి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పిల్లలు చదుకునేందుకు చేయుతనందించాలని కోరారు ఈ కార్యక్రమంలో రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కోల లింగయ్య గౌడ్ , రాఘవపురం గ్రామ సర్పంచ్ మద్ది మంజుల భాస్కర్ రెడ్డి , ఉప సర్పంచ్ లు , కార్యదర్శులు కె సంపత్ , పి రేణుక , వార్డు మెంబర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చౌదరిగుడలో గ్రామీణ భాగస్వామ్య మూల్యాంకణం కార్యక్రమం.



రాజేంద్రనగర్ ప్రతినిధి జనవరి 02 తెలంగాణ పత్రిక:

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని చౌదరిగుడ గ్రామంలో పిఆర్ఏ కార్యక్రమం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బీఎస్సీ ఈ, సామాజిక విజ్ఞాన కళాశాల హైదరాబాద్ నుండి ఆర్ ఏ డబ్ల్యు ఈ వారు గ్రామ అవగాహన అనుభవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌదరిగుడ గ్రామ సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం, చౌదరిగుడ గ్రామ ప్రజలు, కళాశాల అధ్యాపకులు డా " బి గాయత్రి, స్నేహలత, డా " ప్రెట్టి రాణి, డా " దీప అమోగ్ధ్, పాల్గొన్నారు. చౌదరిగుడ గ్రామంలో సామాజిక నిర్మాణం వనరులు, రవాణా మార్గాలు, సమస్యలు, కాల పట్టిక, గమన శీలత, పటం వంటి అంశాలపై పిఆర్ఏ పద్ధతుల ద్వారా లోతైన విశ్లేషణ చేపట్టబడింది. విద్యార్థులు ఈ పిఆర్ఏ ద్వారా గ్రామస్తులతో నేరుగా మమేకమై గ్రామ సమస్యలు, వనరులు, అభివృద్ధి అవకాశాలను అర్థం చేసుకున్నారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేయడానికి ఇది వారికి అమూల్యమైన అనుభవంగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామస్తులకు గ్రామ పెద్దలకు అధ్యాపకులకు శాస్త్రవేత్తలకు విద్యార్థులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## మాజీ ఎమ్మెల్యే 'కాటసాని'కి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన మల్లు సురేంద్రరెడ్డి



కూకట్‌పల్లి జనవరి 2 (తెలంగాణ పత్రిక)

ఏపీలోని బనగానపల్లె నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని శుక్రవారం వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్లు సురేంద్రరెడ్డితోపాటు వెంకటస్వామిరెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలసి ఆయనను శాలువాతో సత్కరించి నూతన ఆంగ్ల సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నూతన సంవత్సరం అందరికీ ఆరోగ్యం, ఆనందం, శుభఫలితాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నేత గోనె శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలిపిన నాయి బ్రాహ్మణులు



కూకట్‌పల్లి జనవరి 2 (తెలంగాణ పత్రిక)

కూకట్ పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోనె శ్రీనివాసరావును బాలాజీనగర్ డివిజన్ కు చెందిన పలువురు నాయి బ్రాహ్మణులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ కాలనీ క్షౌరశాలల యజమానులు యాదగిరి, మల్లేష్, దుర్గాప్రసాద్, స్వామి, అఖిల్, రాజేష్, పవన్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి జన్ శేకర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాచారం పాస్టర్లు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 2 తెలంగాణ పత్రిక



నూతన సంవత్సరం పురస్కరించుకొని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ ను వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన నాచారం డివిజన్లోని పాస్టర్స్ ఈ సందర్భంగా నూతన సంవత్సర కేకును కట్ చేయడం జరిగింది సాయిజెన్ శేకర్ డివిజన్ లోని క్రైస్తవులందరినీ ఏకం చేసి కలిసికట్టుగా ఉండేలా చేశారని తెలియజేశారు. పాస్టర్లందరూ కలిసి ప్రేయర్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాస్టర్ సామ్సన్ పాస్టర్ లాజరస్ పాస్టర్ ఏలియా పాస్టర్ స్వామి పాస్టర్ అభిషేక్ పాస్టర్ ప్రవీణ్ పాస్టర్ ప్రసాద్ పాస్టర్ ఇమ్మానియేల్ పాస్టర్ పాల్ పాస్టర్ జోసెఫ్ ప్రశాంత్ సుధీర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలి

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి , జనవరి 2,( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

గ్రామాల్లో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. ఈ మేరకు రామారెడ్డి మండలం గిద్ద గ్రామంలో శుక్రవారం పర్యటించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారుడు నిర్మించుకుంటున్న ఇంటిని పరిశీలించారు. ఇంటి నిర్మాణానికి అయిన ఖర్చు, తీసుకున్న రుణ వివరాలు, దశల వారీగా ప్రభుత్వం



మంజూరు చేస్తున్న నిధుల కేటాయింపు పరిస్థితి పై ఆయన సమీక్షించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, నాణ్యతతో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. అనంతరం డ్రైనేజీ పండ్లను కలెక్టర్ పరిశీలించాడు గ్రామంలో డ్రైనేజీ రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగింపు ఆయన పరిశీలించారు గ్రామాలలో పరిశుభ్రత పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరిచేందుకు చేపడుతున్న చర్యలను గమనించి సమ్మతిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేయాలంటే పిచ్చి మొక్కలు చెత్తను పూర్తిగా తొలగించాలన్నారు రోడ్లకు ఇరువైపులా మొక్కల తొలగింపు తో పాటు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

## రైతులకు తీరని యూరియా కష్టాలు పత్తాలేని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు..

**-యాసంగి పంటకు ఎంత యూరియా అవసరమో ఇప్పటివరకు అంచనా లేదు, సమీక్ష లేదు**
**-పొగ మంచులో తీవ్రచాలిలో రైతులు మహిళలు క్యూ లైన్**
**-జిల్లాలో ఏ గ్రామంలో చూసిన ఇదే పరిస్థితి**
**-స్వయంగా కలెక్టరే సాక్ష్యం**
**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

నర్సంపేట జనవరి 02 తెలంగాణ పత్రిక

నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ..ఈ సందర్భంగా మాట్లాడుతూ.....పొగ మంచులో తీవ్రచలిలో యూరియా కోసం రైతులు,మహిళలు క్యూ లైన్ లో ఉంటున్నారు,నర్సంపేట నియోజకవర్గంలో, వరంగల్ జిల్లాలో ఏ గ్రామంలో చూసిన ఇదే పరిస్థితి.. స్వయంగా కలెక్టర్ గారే క్యూ లైన్ లను పరిశీలించవలసిన పరిస్థితి... రైతులు, ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్న పట్టించుకోని పాలకులు.. పత్తాలేని అధికార పార్టీ, ఎమ్మెల్యేలు,జిల్లా మంత్రులు, నాయకులు.. రెండు సంవత్సరాలుగా రైతులకు తీరని యూరియా కష్టాలు మొద్దు నిద్రలో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.. యాసంగి పంటకు ఎంత యూరియా అవసరమో ఇప్పటివరకు సమీక్ష లేదు, అంచనా లేదు.. ఎమ్మెల్యేలు, మంత్రులు వ్యవసాయ అధికారులు జిల్లాలో ఒక్క సమీక్ష నిర్వహించలేదు ఇప్పటివరకు.. కెసిఆర్ ప్రభుత్వంలో నర్సంపేట నియోజకవర్గంలో, జిల్లాలో



ప్రతి సీజన్ కుసాగు అంచనాల పైన వ్యవసాయ అధికారులతో సమీక్షలు నిర్వహించి రైతులకు సరిపడా యూరియా నిల్వలను అందుబాటులో ఉంచేది వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు యూరియా ఉందని చెబుతారు ,కానీ గ్రామాలలో మాత్రం రైతులకు యూరియా సరిపడా ఇవ్వరు, ఈ ప్రభుత్వానికి యాసంగి సాగు పైన అంచనా లేదు, రైతులకు యూరియా సకాలంలో అందించే ఉద్దేశం లేదు..యాప్ పేరుతో కాలయాపన చేసినా ప్రభుత్వం, సరైన సమయానికి యూరియా అందక రైతులు పంట దిగుబడి కోల్పోయే ప్రమాదం ఉంది, ఇప్పటికే వానాకాలంలో యూరియా దొరకక రైతులు తీవ్రంగా నష్టపోయారు, యూరియా పంపిణీలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం..రైతులను ,మహిళలను వృద్ధులను ,చిన్నపిల్లలతో సహా కుటుంబాలను మొత్తం రోడ్డుమీద క్యూలైన్లో నిలబెడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం..యాసంగి పంట కాలం ప్రారంభంలోనే రైతుల పరిస్థితి ఈ విధంగా ఉంటే భవిష్యత్తులో పంటకు కావలసిన యూరియా అందుతుందా లేదా అనే ఆందోళన రైతుల్లో ఉంది మొన్నటి ఎన్నికలలో ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ నాయకులు ఈరోజు రైతులు యూరియా కోసం కష్టాలు పడుతుంటే మొఖం చాటేశారు.. కొనుగోలు కేంద్రాల వద్ద కాంటాల వద్ద, కమిషన్ల కోసం ముందున్న కాంగ్రెస్ నాయకులు ఈరోజు యూరియా పంపిణీలో ఎందుకు లేరు...యూరియా పంపిణీలో వ్యవసాయ అధికారులకు, ఎమ్మెల్యేలకు, మంత్రులకు, ముఖ్యమంత్రి కి సమన్వయం లేదూ, సరైన ప్రణాళిక లేదు.. వారి అసమర్థత అనలోచిత విధానాలతోనే రైతులకు ఈ దుస్థితి ఏర్పడింది. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు అన్ని కష్టాలే.రైతు భరోసా సరైన సమయంలో ఇవ్వలేదు, రైతులకు బోనస్ ఎగవేసినారు, కొనుగోలులో కాంగ్రెస్ నాయకులే స్వయంగా అక్రమాలు చేస్తున్నారు ఈరోజు యూరియా కూడా అందించలేకున్నారు..కాంట్రాక్టులు, కమిషన్ల కోసం తిరుగుతూ రైతులకు, నియోజకవర్గ ప్రజలకు దూరంగా ఉంటున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు ఇప్పటికైనా రైతుల గురించి ఆలోచించండి..

## ఎస్పీ కార్యాలయం ఆవరణలో పార్కింగ్ షెడ్ ప్రారంభించిన జిల్లాఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి, జనవరి 2,( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా పోలీస్ కార్యాలయంలోని వాహన విభాగంలో నూతనంగా వాహనాల పార్కింగ్ షెడ్డును నిర్మించారు. ఈ మేరకు ఎస్పీ రాజేష్ చంద్ర ఈ షెడ్కు శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్న పోలీస్ వాహనాలు ఎల్లవేళలా సిద్ధంగా ఉండేలా, క్రమబద్ధంగా నిలిపి



ఉంచేలా ఈ షెడ్డు నిర్మించినట్లు ఎస్పీ తెలిపారు. అలాగే వర్షం, ఎండ వంటి వాతావరణ ప్రభావాలకు లోనుకాకుండా పోలీస్ వాహనాలు భద్రంగా ఉండే విధంగా ఈ షెడ్డును నిర్మించినట్లు పేర్కొన్నారు. పోలీస్శాఖ సమర్థవంతంగా సేవలందించే విషయంలో వాహనాల భద్రత కూడా ముఖ్యమని ఎస్పీ పేర్కొన్నారు.

## రేపు గోదావరి నది హారతి జిల్లా కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం ( తెలంగాణ పత్రిక ప్రతినిధి) జనవరి 2

భద్రాచలంలో ఈరోజు పూర్ణిమ, శనివారంనాడు సాయంత్రం 5:30 గంటల నుండి భద్రాచల క్షేత్రంలో గోదావరి నది హారతి కార్యక్రమం నిర్వహించబడుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, తెలిపారు. మన దేశంలో నదులు ప్రజల జీవనానికి ఆధారంగా నిలిచి, నాగరికత అభివృద్ధికి మూలాధారంగా పనిచేశాయి. తరతరాలుగా నదులు ప్రజల జీవన విధానం, సంస్కృతి పర్యావరణంతో ముడిపడి ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అటువంటి నదుల్లో దక్షిణ భారతదేశంలో ప్రవహించే ప్రధాన నది గోదావరి. చరిత్రాత్మకంగా సాంస్కృతికంగా విశిష్టత కలిగిన గోదావరి నది తీరప్రాంతాలు అనేక సంప్రదాయాలు, కథనాలకు



కేంద్రంగా నిలిచాయి. భద్రాచలం ప్రాంతం కూడా గోదావరి నదితో విడదీయరాని అనుబంధాన్ని కలిగి ఉండి, కాలక్రమేణా ఒక ప్రముఖ సాంస్కృతిక ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందింది. ముక్కోటి ఏకాదశి సందర్భంగా నిర్వహించిన "ఏరు ది రివర్ ఫెస్టివల్"లో భాగంగా గత శనివారం నుండి గోదావరి నదికి నది హారతి కార్యక్రమాన్ని ప్రారంభించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నది హారతి కార్యక్రమాన్ని ఇకనుండి ప్రతి వారం భద్రాచలంలో నిర్వహించనున్నట్లు పౌరుల అభిప్రాయం మేరకు శనివారం రోజున వచ్చే ప్రతి శనివారం నిర్వహించాలని పేర్కొన్నారు. భద్రాచలం ప్రాంతంలో ప్రవహించే గోదావరి నది ఔన్నత్యాన్ని ప్రజలకు మరింతగా తెలియజేయడంతో పాటు, నది ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడం పర్యావరణ పరిరక్షణకు ప్రజలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని, గోదావరి నది సంరక్షణ పట్ల అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు దుస్తుల పంపిణీ

ఇల్లంతకుంట, జనవరి 02:

ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో శుక్రవారం అంగన్వాడి కేంద్రంలో దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల విద్య, ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులతో పాటు సమాజం మొత్తం బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లలకు అవసరమైన మౌలికసదుపాయాలు సమర్థవంతంగా అందేలా గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ సహకరిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్ బండారి మంగ, 3వ వార్డు సభ్యురాలు గోనపల్లి లావణ్య వెంకటేశం, 5వ వార్డు సభ్యుడు బట్టి క్రాంతి, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



# టిఫిన్‌లో బల్లి పునరావృతమవుతున్న నిర్లక్ష్యం

**అధికారుల అలసత్వమే ప్రజల ప్రాణాలకు ముప్పు**

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 2**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద ఉన్న ఓ టిఫిన్ సెంటర్‌లో చోటుచేసుకున్న ఘటన మరోసారి హోటళ్ల అపరిశుభ్రతను బయటపెట్టింది. టిఫిన్ చేస్తున్న మహిళ ప్లేట్‌లో బల్లి కళేబరం బయటపడటం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో ఆహారం తీసుకున్న మరో పది మంది వాంతులు,విరేచనాలతో అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ఇద్దరు చిన్నారులు ఉండటంతో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. బాధితులను వెంటనే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఇది మొదటిసారి కాదు,గతంలోనూ ఇలాంటి ఘటనలే జరిగాయని



ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా జగిత్యాల పట్టణంలో పలుమార్లు హోటళ్లలో అపరిశుభ్రత కారణంగా ఆహార విషపూరితం,కలుషిత ఆహార ఘటనలు చోటు చేసుకున్నాయని గుర్తు చేస్తున్నారు. అయితే అప్పట్లో అధికారులు కేవలం నామమాత్రపు చర్యలకే పరిమితమవడం వల్లే నేటికీ ఇలాంటి సంఘటనలు పునరావృతమవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. హోటళ్లపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాల్సిన ఆహార భద్రతా శాఖ అధికారులు,మున్సిపల్ అధికారులు బాధ్యతలు విస్మరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులు లేని హోటళు ,,పరిశుభ్రత పాటించని టిఫిన్ సెంటర్లు యథేచ్ఛగా నడుస్తుండటమే ఈ దుస్థితికి కారణమని స్థానికులు అంటున్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి సంబంధిత హోటల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని,అవసరమైతే సీజ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నూతన బోర్ వెల్ ప్రారంభిస్తున్న రఘునాథ్

**-మాటమీద నిల్చుండడమే బిజెపి లక్ష్యం.**

**-బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి**

**తెలంగాణ పత్రిక జనవరి,2 దండేపల్లి**

దండేపల్లి ఇచ్చిన మాటమీద నిల్చోవడమే బిజెపి లక్ష్యమని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘు నా థ్ వెరబెల్లి అన్నారు. శుక్రవారం దండేపల్లి మండలంలోని నాగసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని మోకాసిగూడ లో గత రెండు సంవత్సరాలనుండి నీటి సమస్య ఉండడంతో గ్రామ ప్రజలకు నీటి సమస్య ఉండకూడదని గ్రామస్తుల సౌకర్యార్థం నూతన బోర్ వెల్ వేయించారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని నందుర్క సుగుణ ను గెలిపిస్తే గ్రామాభివృద్ధి కోసం తన స్వంత నిధులు



రూ. 10లక్షలు ఇస్తానన్న మాట ప్రకారం 10 లక్షల తో పాటు, వచ్చేది వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని మొదట బోర్ వెల్ వేయించి గ్రామప్రజల దాహం తీర్చలనే ఉద్దేశ్యం తో మొందుగా బోర్ వెల్ వేసి గ్రామ అభివృద్ధికి శ్రీకారం చుట్టమన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్,నందుర్క సుగుణ,



ఉపసర్పంచ్ పూదరి రమణయ్య, వార్డు సభ్యులు, మామిడిపల్లి రఘు బిజెపి నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దోమకొండకేజీ బీవీ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో ప్రవీణ్ కుమార్

**కామారెడ్డి, జనవరి 2, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాదోమకొండ మండలంలోని కేజీబీవీ పాఠశాలను మన ప్రత్యేక అధికారిని జ్యోతి , ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ సందర్శించడం జరిగింది ఇందులో భాగంగా పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని సిలబస్ ప్రకారం విద్యను బోధించాలని సంబంధిత ప్రిన్సి పాల్కి తెలియజేయడం జరిగింది .చుట్టూ ఉన్న



పరిసరాలను కూడా పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించడం జరిగింది. తరువాత దోమకొండ ప్రాథమిక వ్యవసాయ పరపతి కేంద్రం ద్వారా సరఫరా జరుగుచున్న యూరియా విషయమై అట్టి కేంద్రాన్ని సందర్శించడం జరిగింది రైతులకు ప్రభుత్వం నుండి వస్తున్నటువంటి యూరియాను ఇలాంటి ఇబ్బంది లేకుండా ఇవ్వాలని సంబంధిత సెక్రటరీకి వ్యవసాయ అధికారిని ఆదేశించారు.

# పెబ్బేరులో అభివృద్ధి ఆగిపోయింది! రోడ్లు, డ్రైనేజీ, సెంటర్ లైటింగ్ ఎక్కడ?







**-నిధులు ఉన్నా పనులు పూర్తి కాలేదు లోపం ఎవరిదీ?**

**-స్థానిక ఎమ్మెల్యేకు పెబ్బేరు పట్టణ సమస్యలు కనిపించడం లేదా?**

**-రోడ్డు కటింగ్‘లో ఇల్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం ఆదుకోవాలి**

**-సుభాష్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ధర్నా**

**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జనవరి 02 పెబ్బేరు:**

పట్టణంలో నిధులు మంజూరై ఉన్నప్పటికీ అనేక అభివృద్ధి పనులు నెలల తరబడి ఆగిపోయాయని, వాటిని వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు శుక్రవారం పెబ్బేరు సుభాష్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, వనపర్తి జిల్లాలో ప్రధానమైన మున్సిపాలిటీలలో ఒకటైన పెబ్బేరు పట్టణాన్ని అధికారులు, స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో మౌలిక వసతులు క్షీణించిపోతుండగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెబ్బేరు నుండి వనపర్తికి వెళ్లే బీటీ రోడ్డు, డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్, కరెంట్ స్థంభాల షిఫ్టింగ్ పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలి, వనపర్తి రోడ్ విస్తరణలో ఇండ్లు కోల్పోయిన లబ్ధిదారులకు వెంటనే ఇండ్ల పట్టాలు ఇవ్వాలి లేదా డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. విలేఖరుల కాలనీ నుంచి వనపర్తి రోడ్ వరకు గల 6.30 ఎకరాల లే అవుట్‌ను డెవలప్ చేసి, రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు ప్లాట్ల పట్టాలు పంపిణీ చేయాలని తెలిపారు. పాత ఎన్‌హెచ్ రోడ్డు సుంకులమ్మ గుడి వద్ద కల్వర్టు మరియు బీటీ రోడ్డు పనులను వెంటనే చెప్పటలని, అంబేద్కర్ (కొల్లాపూర్ కమాన్) చౌరస్తా నుంచి శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం వరకు సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ పనులు తక్షణమే చేపట్టాలని కోరారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌కు అగ్రిమెంట్ అయిన పనులను వెంటనే ప్రారంభించాలని తెలిపారు. అమృత్2 పథకంలో ఆగిపోయిన అభివృద్ధి పనులను తక్షణమే పునఃప్రారంభించాలి, మున్సిపల్ క్రీడా మైదానాన్ని ప్రజల వినియోగంలోకి తేవాలని కోరారు. ఆగిపోయిన మున్సిపల్ వాహనాలను మరమ్మతులు చేసి వెంటనే వాడుకలోకి తేవాలి, ఆగిపోయిన మున్సిపల్ ఫిల్టర్ వాటర్ ప్లాంట్లను రిపేర్ చేసి ప్రజలకు తాగునీరు అందించాలి, అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు నాయకులు మాట్లాడుతూ, పెబ్బేరు పట్టణ కేంద్రంలో కొద్ది రోజుల్లోనే చౌదేశ్వరమ్మ ఉత్సవాలు జరగనున్నాయని, ఈ ఉత్సవాలకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివస్తారని తెలిపారు. అయితే ప్రధాన రహదారుల నిర్మాణ పనులు ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో పట్టణ ప్రతిష్ఠ దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. “ఇదే రోడ్డు వెంబడి నిత్యం ప్రయాణించే స్థానిక ఎమ్మెల్యేకు ఈ సమస్యలు ఎందుకు కనిపించడం లేదా?” అని ప్రశ్నించారు. పెబ్బేరు పట్టణ కేంద్రాని పట్టించుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. వినతిపత్రాలకు స్పందన లేదని ఆరోపణ ఈ సమస్యలపై పలు మార్లు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించినా, అలాగే పెబ్బేరు పట్టణ స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్న జిల్లా అదనపు కలెక్టర్‌కు కూడా సమస్యలు పరిష్కరించాలని పలు మర్లు విన్నవించినా ఎలాంటి ఫలితం కనిపించలేదని తెలిపారు. మున్సిపల్ కమిషనర్‌కు అనేకసార్లు తెలియజేసినా, ఒక్కసారి కూడా పట్టణ సమస్యలను పరిశీలించిన దాఖలాలు లేవని ఆరోపించారు. పాలకవర్గం లేక సంవత్సరం కాలంలో పట్టణంలో సమస్యలు పేరుకుపోతున్నాయని, ప్రజలు సతమతమవుతున్నారని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు ప్రారంభించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో పెబ్బేరు పట్టణంతో పాటు ఉమ్మడి పెబ్బేరు మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ సంపత్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 2 తెలంగాణ పత్రిక**



నూతన సంవత్సర సందర్భంగా శు క్రవారం మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బీజేవైఎం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్

## సీఎం రేవంత్ రెడ్డికి మేడికొండ కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 02:**



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం రాష్ట్ర సచివాలయంలో మేడికొండ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మేడికొండ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎలాంటి పరిస్థితుల్లోనూ పార్టీని వీడకుండా, పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. అలాగే పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి సమన్వయంతో పనిచేస్తున్నారని కొనియాడారు.

## ఇసుకను తరలించవద్దని తహసిల్దార్ కు బి ఆర్ ఎస్ వినతి పత్రం



**దేవరుప్పుల, జనవరి 2 (తెలంగాణ పత్రిక):**

దేవరుప్పుల వాగు లో అక్రమంగా తరలిస్తున్న ఇసుకను అరికట్టాలని దేవరుప్పుల బిఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం మండల తహసీల్దార్ అహమ్మద్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ మాట్లాడుతూ వాగు నుంచి కోట్లాది రూపాయల ఇసుక దుర్వినియోగం అవుతున్నదని, అటు ఇసుక తరలింపుకు అడ్డుకట్ట వేయాలని తహసిల్దార్ ను కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఇతర మండలాల లోని గ్రామాలకు ఇసుక కూపన్లు ఇవ్వవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. భూగర్భ జలాలు అడుగంటి రైతుల పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన వివరించారు. రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఇసుక తరలింపును నిలిపివేయాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బోధన్ మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుతాం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మే డపటే ప్రకాష్ రెడ్డి వడ్డీ మోహన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు




**తెలంగాణ పత్రిక బోధన్ మండలం. జనవరి 2.**

నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెడపాటి ప్రకాష్ రెడ్డి వడ్డీ మోహన్ రెడ్డి మునిసిపల్ ఎన్నికల్లో సత్తా చాటి చూపిస్తాం అంటూ ధీమా వ్యక్తం చేశారు రానున్న మున్సిపల్ ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మెడపాటి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిలర్స్ బోధన్ పట్టణంలో తమ పార్టీ వ్యక్తులను గెలిపించి తమ సత్తా చాటుకుంటామని మేడపాటి ప్రకాష్ రెడ్డి వడ్డీ మోహన్ రెడ్డి శుక్రవారం రోజు పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించారు ఇట్టి సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగాబోధన్ పట్టణ అధ్యక్షుడు గోపి కిషన్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్ల, పంపిణీ



మాడుగులపల్లి/నల్గొండ/జనవరి 2:(తెలంగాణ పత్రిక):-
ఈరోజు మాడుగులపల్లి మండలం భీమనపల్లి యూత్ ఆధ్వర్యంలో నంద్యాల శ్రీను చర్లగూడెం పాఠశాల విద్యార్థిని విద్యార్థులందరికీ నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు విద్యార్థుల అందివడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలు దృశ్య వృధా ఖర్చు చేయకుండా విద్యార్థినీ విద్యార్థులకు వారికి అవసరమయ్యే సామాగ్రిని బహూకరించాలని యువ నాయకుడు నంద్యాల శ్రీనివాస్ అన్నారు. అదేవిధంగా విద్యార్థులు గురువులు బోధించే పాఠాలను విని బాగా చదువుకోవాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జానయ్య, టి రాజేష్, నంద్యాల ప్రవీణ్, నంద్యాల జయంత్, ఎం .అభిలాష్, నంద్యాల రాజ్ కుమార్, కె.పవన్, కె.రాజు పాల్గొన్నారు. గవర్నమెంట్ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ చేసినందుకు పాఠశాల తరపున నంద్యాల శ్రీను ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం. నిరంజన్ రెడ్డి, యం. శ్రీనివాస్ రెడ్డి, జి మమత పాల్గొన్నారు.

## గ్రామానికి అండగా నేనున్నానంటున్న గ్రామ సర్పంచ్ కలకొండ సరోజన మధుకర్ రెడ్డి..



వీణవంక ప్రతినిధి, జనవరి 2 ( తెలంగాణ పత్రిక).
వీణవంక మండలం మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ కలకొండ సరోజన మధుకర్ రెడ్డి పాలనలో దూసుకుపోతున్నారు. గ్రామం లో ఉన్న సమస్యలను నెరవేర్చుతూ ముందుకుపోతున్నారు.. బ్రాహ్మణపల్లి నుంచి మల్లన్నపల్లి గ్రామం వరకు రోడ్డుకు ఇరువైపుల చెట్ల పొదలతో వాహనదారాలు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో తన స్వంత ఖర్చులతో జేసీబీ పెట్టి ఇరువైపుల ఉన్న చెట్లను తొలిగించి తమ ఉదారతాను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నో రోజులుగా ఇబ్బంది పడ్డ గ్రామస్తులు సమస్యను సర్పంచ్ పరిష్కరించడంతో వాహనదారులు అభినందించారు.

## ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డిసిసి అధ్యక్షులు, తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 2
**తెలంగాణ రాష్ట్ర మంత్రులు పోన్నం ప్రభాకర్ ,అడ్లూరి లక్ష్మణ్, శ్రీధర్ బాబు కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య,తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.**







## ఆకస్మిక వరదలు..17 మంది మృతి

-మొదటిపేజీ **తరువాయి :** సోమవారం నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో పలు ప్రాంతాలు అతలాకుతలమవుతున్నాయి. మధ్య, ఉత్తర, దక్షిణ, పశ్చిమ ప్రాంతాల్లో నష్టం అధికంగా జరిగినట్లు అధికారులు తెలిపారు. వరదలు కారణంగా పశువులు కూడా చనిపోయాయి. వరద ప్రభావం 1,800 కుటుంబాలపై పడిందన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని.. వరద తీవ్రతను అంచనా వేయడానికి బృందాలను పంపించినట్లు ప్రభుత్వం తెలిపింది. దేశవ్యాప్తంగా చాలా కాలంగా వర్షాలు లేక కరువు పరిస్థితులు ఎదుర్కొంటుంది. భారీ వర్షాలు కురిసిప్పటికీ ఆకస్మిక వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలు పరిస్థితి మరింత దారుణంగా మారింది.

## మాంజా పంజా.. తస్మాత్ జాగ్రత్త

-మొదటిపేజీ **తరువాయి :** ఆకాశంలో ఎగిరే గాలిపటం ఆనంద హేతువైతే, అదే రోడ్డుపై పడే మాంజా దారం మృత్యవకు కారణం అవుతోంది. ఇది శోచనీయం. మనుషులు, జంతువులు, పక్షుల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తోంది. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మియాపూర్ ? చందానగర్ ప్రధాన రహదారి, మాదాపూర్, హైటెక్ సిటీ, కూకట్‌పల్లి, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో ఇటీవలి కాలం లో ద్విచక్ర వాహనదారుల మెడలకు చైనీస్ మాంజా చిక్కి తీవ్ర గాయాలపాలైన ఘటనలు కలకలం రేపాయి. బాలానగర్ రహదారిపై ట్రాఫిక్ మధ్యలో ద్విచక్ర వాహనదారుడి మెడకు దారం తగలడం వలన మెడకు తీవ్ర గాయమయ్యింది. అపార్ట్ మెంట్లు, మేడలపై నుంచి గాలిపటాలు ఎగురవేయడం కారణంగా మాంజా చెట్ల కొమ్మలకు, విద్యుత్ తీగలకు చిక్కి రోడ్డుపై వేలాడటం కారణం గా ప్రమాదాలకు దారి తీస్తోంది. చైనీస్ మాంజా నైలాన్, సింథటిక్స్ ÷బైర్‌తో తయారవడంతో పాటు గాజుపొడి, లోహచూర్ణం పూత ఉండటంతో అత్యంత పదునుగా, ప్రమాదకరంగా మారుతోంది. ఈ మాంజా ఒక్కసారిగా వేగంగా మెడకు చుట్టుకుంటే తీవ్ర రక్తస్రావం జరిగి ప్రాణాపాయం ఏర్పడే ప్రమాదం ఉంది. మానవులకే కాదు, పక్షులు, ఇతర మూగజీవలకూ ఈ మాంజా వల్ల తీవ్రంగా నష్టపోతున్నాయి. పిచ్చుకలు, కాకులు, గద్దలు, రెక్కలకు దారాలు చిక్కి ఎగరలేక మృతి చెందుతున్న ఘటనలు నమోదవుతున్నాయి. వీధి కుక్కలు, పశువుల కాళ్లకు దారాలు చుట్టుకుని గాయాలవుతున్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రజల భద్రత దృష్ట్యా మాంజా అమ్మినా, వినియోగించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సైరాబాద్ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. సైబరాబాద్ లో ఈ సంవత్సరం చైనీస్ మాంజా విక్రయదారులపై 53 కేసులు నమోదయ్యాయి. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు తనలిఖీలు చేపట్టారు. చైనీస్ మంజా అమ్మకాలపై నిషేదం ఉందని, అమ్మితే కఠినచర్యలు తప్పవవని సైబరాబాద్ పోలీసుల సూచనలు చేశారు. చైనీస్ మాంజా, నైలాన్, గాజు లేదా మెటల్ కోటింగ్ ఉన్న చైనీస్ మాంజాను అమ్మవద్దు, కొనవద్దన్నరు. చైనీస్ మాంజా విక్రయం, నిల్వ, రవాణా చట్టవిరుద్ధమని హెచ్చరించారు. ఇంటి పైకప్పులు, టెర్రస్ ల పై గాలిపటాలు ఎగరవేసేటప్పుడు అదనపు జాగ్రత్తలు తప్పనిసరి. గోడ అంచులు లేని మి-దదె పై నుంచి కింద పడే ప్రమాదాలు పొంచి ఉన్నాయి. పిల్లలు గాలిపటాలు ఎగరవేసే సమయంలో ప్రమాదాలు జరగకుండా తల్లిదండ్రులు లేదా పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షించాలి. రోడ్లు, ప్రధాన రహదారులు, ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో గాలిపటాలు ఎగరవేయ కూడదు.విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లు, సెల్ టవర్ల సమీపంలో గాలిపటాలు ఎగరవేయడం ప్రమాదకరం. విస్తృతమైన బహిరంగ ప్రదేశాలు, మైదానాలను మాత్రమే గాలిపటాలు ఎగురవేయడానికి అనువైనవి. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. తద్వారా ప్రమాదలను కొంతవరకు నివారించవచ్చు. రోడ్డుపై వేలాడుతున్న గాలిపటాల దారాలు కనిపిస్తే వెంటనే జీహెచ్‌ఎమ్ సీ అధికారులకు సమాచారం ఇవ్వాలి. తెగిపోయిన గాలిపటాల దారాలను రోడ్లు, చెట్లపై కనిపిస్తే సురక్షితంగా సేకరించి జాగ్రత్తగా డిస్పోజ్ చేయాలి. చెట్లపై లేదా విద్యుత్ తీగలపై చిక్కుకున్న దారాలను స్వయంగా తొలగించే ప్రయత్నం చేయకూడదు.వాహనదారులు గాలిపటాల సీజన్‌లో మితవేగంతో ప్రయాణించాలి.చిన్న పిల్లలను రోడ్లపై లేదా జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో గాలిపటాలు ఎగరవేయడానికి అనుమతించకూడదు. చైనీస్ మాంజా విక్రయిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. చట్టవిరుద్ధంగా చైనీస్ మాంజా వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాలో పలు అంశాలపై చర్చించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

తెలంగాణ పత్రిక ప్రతినిధి:
నూతన సంవత్సర సందర్భంగా ముఖ్యమంత్రిని కలిసిన సందర్భంగా జిల్లా ప్రజల తరపున శుభాకాంక్షలు తెలియజేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్న తీరుపై సంగీతం శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక వసతుల బలోపేతం, యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు అందుతున్న ప్రభుత్వ సహాయం వంటి అంశాలపై ముఖ్యమంత్రితో సవివరంగా చర్చించారు. ప్రజా పాలనను మరింత బలోపేతం చేస్తూ, ప్రతి పేదవాడి జీవితంలో వెలుగులు నింపేలా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూడ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా పని చేస్తోందని, తెలంగాణ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తామని స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు సంబంధించి అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ భేటీలో నూతన సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజలందరికీ శాంతి, సమృద్ధి కలగాలని ఆకాంక్షించారు.



## రజాకార్లను ఎదిరించి పోరాడిన సమరయోధుడు మొగిలయ్య గౌడ్

-గౌడ జనహక్కుల పోరాట సమి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతల రమేష్ గౌడ్
నర్సంపేట జనవరి 02 తెలంగాణ పత్రిక
ఒకేసారి వంద మంది రజాకార్లను ఎదిరించి చంపిన ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు బత్తిని మొగిలయ్య గౌడ్ అని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. వరంగల్ పట్టణం లోని బత్తిని మొగిలయ్య గౌడ్ స్మారక భవనం లో శుక్రవారం107 వ జయంతి కార్యక్రమం జరిగింది. మొదట మొగిలయ్య గౌడ్ చిత్ర పటానికి అనంతుల రమేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం రమేష్ గౌడ్ మాట్లాడుతూ



బడుగు,బలహీన వర్గాల కుటుంబం నుంచి జన్మించి, నిజాం రజాకార్ల ఆగడాలు, అణచివేతలకు మొగిలయ్య గౌడ్ ఎదురొడ్డి పోరాడాన్నారు.ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం అలుపెరుగని పోరాటం చేసి తన ప్రాణాలను దేశానికి అర్పించిన వీరుడు మొగిలయ్య గౌడ్ అని పేర్కొన్నారు. జయంతి సందర్భంగా వారి త్యాగభరిత జీవితం, వీరోచిత పోరాటాలను స్మరిస్తూ ఈ దేశ స్వాతంత్ర్యానికి వారు చేసిన అపార సేవలకు హృదయ పూర్వకంగా ఘన నివాళులు అర్పించాలన్నారు.అణగారి న వర్గాలకు ఆశాజ్యోతి వెలిగించిన మహనీయుడు బత్తిని మొగిలయ్య గౌడ్ పోరాట స్ఫూర్తి తరతరాలకు ఆదర్శంగా నిలవాలని రమేష్ గౌడ్ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో గుర్రం ప్రభాకర్ గౌడ్.గండు రాంబాబు గౌడ్, కక్కెర్ల శరత్ గౌడ్, సంపత్ గౌడ్, రాకేష్ గౌడ్, సురేష్ గౌడ్, సదానందం గౌడ్, సోమయ్య గౌడ్, సాంబయ్య గౌడ్, అభిరామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అటెండర్ గాలెంకి యాదయ్య కు పదవి విరమణ సందర్భంగా ఘన సత్కారం

-యాదయ్య క్రమశిక్షణ అంకిత భావం గల ఉద్యోగి ప్రభుత్వ సిబ్బందికి ఆయన స్ఫూర్తిదాయకం
-ఉప్పల్ తాసిల్దార్ ఎల్ పూల్ సింగ్ చౌహాన్ ప్రశంస
మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 2 తెలంగాణ పత్రిక
ఉప్పల్ మండల రెవెన్యూ కార్యాలయంలో పదవీ విరమణ చేసిన అటెండర్ గాలెంకి యాదయ్యను తాహసీల్దార్ ఎల్. పూల్ సింగ్ చౌహాన్ డిప్యూటీ తాహసీల్దార్ డీ.సునీల్ కుమార్ లు శుక్రవారం ఘనంగా సన్మానించారు ఉప్పల్ మండల రెవెన్యూ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో యాదయ్యను పూలమాలలు శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా తాహసీల్దార్ ఎల్ పూల్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ యాదయ్య క్రమశిక్షణ సమయపాలన అంకితభావం గల ఉత్తమ ఉద్యోగి అని ప్రశంసించారు. అధికారులు సిబ్బందితో ఎంతో స్నేహపూర్వకంగా ఉంటూ అందరి మన్ననలు అందు కున్నారని అన్నారు యాదయ్య లాంటి ఉద్యోగులు చాలా అరుదుగా ఉంటారని అతని వ్యక్తిత్వం అందరికీ నచ్చుతుందని చెప్పారు అధికారుల ఆదేశాలను సూచనలు తప్పక పాటించే వారని అన్నారు యాదయ్య అధికారులతో పాటు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సేవలు అందించడం ద్వారా వారి మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ప్రశంసించారు యాదయ్య ప్రభుత్వ సిబ్బందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని కొనియాడారు మంచాల ఘట్ కేసర్ ఉప్పల్ కార్యాలయాల్లో 33 సంవత్సరాలుగా యాదయ్య అందించిన సేవలు ప్రశంసనీయమని అన్నారు డిప్యూటీ తాహసీల్దార్ డీ. సునీల్ కుమార్ మాట్లాడుతూ యాదయ్య గత 33 సంవత్సరాలుగా అటెండర్ గా సేవలు అందించి అందరివాడుగా గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ తాసిల్దార్ ఎల్ పూల్ సింగ్ చౌహాన్ డిప్యూటీ తాసిల్దార్ డి సునీల్ కుమార్ ఆర్ ఐలు ఎం.అశ్విని గౌడ్ ఏ వీరేంద్ర సాయి స్వర్ణలత,పి. శ్రీదేవి ప్రియాంక జూనియర్ అసిస్టెంట్లు ఎం,అనంత రాములు,ఎం అలివేలు,పి,వెంకన్న,ఎం,వనిత,ఎం,స్వాతి,సాయినాథ్ రెడ్డి, లక్ష్మి,సర్వేర్ వెంకన్న,బి, జ్ఞానేశ్వర్,జి,సత్యనారాయణ, రెవెన్యూ సిబ్బంది సంజీవ కె.సునీత కె.ప్రవీణ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు 33 ఏళ్ల సేవలు.. క్రమశిక్షణకు మారుపేరు యాదయ్య 1992లో మంచాల మండల రెవెన్యూ కార్యాలయంలో అటెండర్ గా చేరిన గాలెంకి యాదయ్య 33 సంవత్సరాలుగా నిరంతరం సేవలు అందించారు మంచాల ఆ తర్వాత ఘట్ కేసర్ ఉప్పల్ మండల రెవెన్యూ కార్యాలయాల్లో సేవలు అందించారు రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం కుంట్లూరు గ్రామానికి చెందిన యాదయ్య మంచితనానికి మానవత్వానికి మారు పేరని పలువురు కార్యాలయ సిబ్బంది ఆయన చేసిన సేవలను కొనియాడారు అందరితో చనువుగా ఉంటూ అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ విధి నిర్వహణలో అంకిభావంతో పని చేయడం ఆయన నైజం. అధికారులు సిబ్బందికి అవసరమైన సేవలను అందించడంలో యాదయ్య తనకంటూ ఓ ప్రత్యేకతను నిలుపుకున్నారు దీంతో ఆయన అందరి మన్ననలు అందుకున్నారు.




Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# అసంపూర్తిగా ఉన్న పాఠశాలల్లోని టాయిలెట్లను వెంటనే పూర్తి చేయాలి

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి, జనవరి 2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మాణ దశల్లో పెండింగ్ లో ఉన్న టాయిలెట్లను త్వరగా పూర్తి చేయాలి అని కలెక్టర్ అధికారులకు సూచించారు.

పాఠశాలల టాయిలెట్ల నిర్మాణంపై సమీక్ష సమావేశం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. పాఠశాలల టాయిలెట్ల నిర్మాణంపై శుక్రవారం డీఈఓ, సీపీఓ, డీఆర్డీఓ, ఏపీడీ, ఈఈ పీఆర్ (కామారెడ్డి) బాన్సువాడ అధికారులతో సమావేశం నిర్వహించి,పెండింగ్ లో ఉన్న పాఠశాలల టాయిలెట్ల నిర్మాణానికి సంబంధించిన జాబితా పై ఆరా తీశారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో



టాయిలెట్ల నిర్మాణ పనుల పురోగతి వేగవంతం చేయాలని అన్నారు పెండింగ్లో ఉన్న టాయిలెట్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల పురోగతిపై ప్రతిరోజూ నివేదిక సమర్పించాలని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు చేపట్టాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. పెండింగ్లో ఉన్న పనులను వెంటనే ప్రారంభించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించి, పాఠశాలల్లో పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణకు మరుగు దొడ్ల నిర్మాణం అత్యంత కీలకమని, ఈ విషయంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణ పనుల పురోగతిపై ప్రతిరోజూ సంబంధిత అధికారులు సమగ్ర నివేదికను సమర్పించాలని ఆదేశించారు. పెండింగ్ పనులు, పూర్తైన పనులు, ఎదురవుతున్న సమస్యలు, పరిష్కార చర్యలను నివేదికలో స్పష్టంగా పొందుపరచాలని సూచించారు.

# ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర ఆహ్వాన వేడుకలు

**- స్థానికుల ప్రశంసలు పొందుతున్న దమ్మపేట పోలీస్ శాఖ**

అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 1, తెలంగాణ పత్రిక.

డిసెంబర్ 31 అనగానే యువత తల్లిదండ్రుల మనసుల్లో ఒక రకమైన గుబులు మొదలవు తుందన్నది అందరికీ తెలిసిన విషయమే. గత సంవత్సరాల్లో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా చోటు చేసుకున్న అనేక బాధాకర ఘటనలు ఇప్పటికీ ప్రజల జ్ఞాపకాలలో తాజాగానే ఉన్నాయి. రాత్రివేళల్లో యువత అతి ఉత్సాహం, మద్యం మత్తు, అల్లర్లు, ప్రమాదాలు ఇవన్నీ తల్లిదండ్రులను భయాందోళనకు గురి చేసేవి. అయితే గత రెండు సంవత్సరాలుగా దమ్మపేట మండలంలో ఆ పరిస్థితికి పూర్తిగా భిన్నమైన వాతావరణం కనిపించింది. నూతన సంవత్సర ఆహ్వాన వేడుకలు పూర్తిగా ప్రశాంతంగా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా జరగడం మండల చరిత్రలో ఒక మైలురాయిగా స్థానికులు అభివర్ణిస్తున్నారు. ఈ ఘనత అంతా దమ్మపేట పోలీస్ స్టేషన్ ఎస్సై సాయి కిషోర్ రెడ్డి కే దక్కుతుందని మండల ప్రజలు ముక్తకంఠంగా అభిప్రాయపడుతున్నారు. ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి సాయి కిషోర్ రెడ్డి తనదైన ప్రత్యేక శైలితో పోలీస్ వ్యవస్థను కట్టుదిట్టం చేశారని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా నూతన



సంవత్సరం, పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో ఎలాంటి అడ్డూ అదుపు లేకుండా వ్యవహరించే వ్యక్తులకు ఆయన ఓ సింహ స్వప్నంగా మారారని అంటున్నారు. గతంతో పోలిస్తే దమ్మపేట మండలంలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందంటే, ఆ ఘనత ఎవరిది అనే విషయం జగమెరిగిన సత్యమేనని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు. అక్రమ మద్యం, మారకద్రవ్యాలు, నిషేధిత కార్యకలాపాలు, ఆన్లైన్ బెట్టింగ్, పేకాట, కోడి పందేలు వంటి వాటిపై ఎస్సై సాయి కిషోర్ రెడ్డి ఉక్కుపాదం మోపారని స్థానికులు కొనియాడుతున్నారు. ఎటువంటి నేరాలు చేయాలన్న "ఒక్కసారి వెనక్కి తిరిగి చూస్తే కిషోర్ రెడ్డి కనిపిస్తాడన్న భయం అక్రమ కార్యకలాపాలు నిర్వహించే వారికి వెన్నులో వణుకు పుట్టిస్తోంది" అని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా ప్రణాళిక రూపొందించి, కీలక ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. చెక్పోస్టులు, గస్తీ, వాహన తనిఖీలు మాత్రమే కాకుండా యువతకు కౌన్సిలింగ్ ఇస్తూ ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించడం విశేషం. అనుక్షణం పరిస్థితిని పర్యవేక్షిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో ముందడుగు వేయడం వల్లే ఈ ఏడాది వేడుకలు ప్రశాంతంగా ముగిశాయని ప్రజలు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఎస్సై సాయి కిషోర్ రెడ్డికి స్థానిక పోలీస్ సిబ్బంది పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారని, ఆయన క్రమశిక్షణతో పోలీస్ బృందాన్ని నడిపిస్తున్న తీరు స్పష్టంగా కనిపిస్తోందని మండల ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఇటీవలి కాలంలో లా అండ్ ఆర్డర్ విషయంలో ఆయన చూపిస్తున్న అప్రమత్తత, నిబద్ధతకు గాను ఎస్పీ స్థాయి నుంచి డీజీపీ స్థాయి వరకు ప్రత్యేక అభినందనలు అందుకోవడం ఆయన పనితనానికి నిదర్శనమని స్థానికులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలు ఎస్సై సాయి కిషోర్ రెడ్డికి, ఆయనతో పాటు దమ్మపేట పోలీస్ సిబ్బందికి ప్రత్యేక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇలాంటి క్రమశిక్షణ, శాంతియుత వాతావరణం భవిష్యత్తులో కూడా కొనసాగాలని ఆకాంక్షించారు.

# విభాగ్ స్థాయి ఖేల్ ఖూద్ కు సర్వం సిద్ధం

ముధోల్:జనవరి02(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో శ్రీ విద్యాపీఠం తెలంగాణ ప్రాంతం ఆధ్వర్యంలో ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల ( విభాగ్ స్థాయి ) ఖేల్ కూద్ (ఆటలు పోటీలు )లకు సర్వం సిద్ధమహినట్లు నిర్వాహకులు తెలిపారు. నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి సుదర్శన్ మాట్లాడుతూ...ఈ ఖేల్ కూద్ లో నిర్మల్,ఆదిలాబాద్ జిల్లాలలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలల నుండి సుమారుగా 600 మంది విద్యార్థులు పాల్గొనున్నారు. ఈ ఖేల్ కూద్ శనివారం రోజున మధ్యాహ్నం 2:00 గం.లకు ఉద్ఘాటన కార్యక్రమానికి అతిథులుగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్, నిర్మల్ జిల్లా



విద్యాధికారి దర్శనం భోజన్న, శ్రీ సరస్వతి విద్యాపీఠం విభాగ్ అధ్యక్షులు భజరంగ్ లాల్ అగర్వాల్ పాల్గొననున్నారు. ఖేల్ ఖూద్ ప్రముఖ్ వర్ని వెంకట రమణ మాట్లాడుతూ... శిశు మందిరాల విద్యార్థులు సంకులం స్థాయి, జిల్లా స్థాయిలో గెలిచి విభాగ్ స్థాయిలో పోటీపడేందుకు విద్యార్థులు వస్తున్నారన్నారు. ఈ ఖేల్ ఖూద్ లో 17 రకాల ఆటలలో పోటీ జరుగును. రెండు రోజుల ఆటల పోటీలలో రెండు జిల్లాల నుండి వస్తున్న క్రీడాకారుల కోసం వసతి ఏర్పాటు చేశామన్నారు. ఈ ఖేల్ కూద్ ను వీక్షించడానికి ముధోల్ మండల కేంద్రములోని ప్రజలతో పాటు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలకు ఇదే మా ఆహ్వానంగా భావించి విచ్చేయాలని పాఠశాల సమితి, ప్రబంధకారిణి సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి సుదర్శన్, పాఠశాల అధ్యక్షులు కొండావార్ సంజీవ్, ఖేల్ ఖూద్ సహ ప్రముఖ్ చక్రపాణి, పిఈటి లు,వ్యవస్థ ప్రముఖ్ లు, పాఠశాల కార్యదర్శి వేదపాఠక్ నిశికాంత్, ప్రధానాచార్యులు సారథి రాజు, ఉపాధ్యాయులు , తదితరులు పాల్గొన్నారు.

# మూడవ సంవత్సరంలోకి అడుగు పెట్టిన గాంధీజీ ఫౌండేషన్ సేవలు

**- ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తాం**

**- గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ కోడి శ్రీనివాసులు...**

**- గాంధీజీ ఫౌండేషన్ వారి 25వ నెల సరుకుల పంపిణీ**

**- ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం**

**- డాక్టర్ కోడి శ్రీనివాసులు**

చండూరు జనవరి 2 తెలంగాణ పత్రిక

రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు 2024వ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం శుక్రవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 25వ నెల నిత్యావసర



సరుకులను పంపిణీ చేయడం జరిగింది. వీళ్ళందరికీ రెండు సంవత్సరములు నిత్యావసర సరుకులు ఇస్తామని గతంలో చెప్పిన ప్రకారంగా రెండు సంవత్సరములు పూర్తయినది కానీ, ఈ 30 మంది నిరుపేదలు ఇంకా కొంతకాలం మాకు నిత్యవసర సరుకులు ఇవ్వాలని డాక్టర్ కోడి శ్రీనివాసులకు కోరగా మరో ఆరు నెలలు ఈ సరుకుల పంపిణీ మీకు అందజేస్తానని తెలియజేశారు. ఆరు నెలల తర్వాత కొత్త వారితో నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, నిత్యావసర సరుకులు అందుకుంటున్న పేదలు మీరిచ్చే సరుకులు నెల రోజులు సరిపోతున్నాయని, ఆ సరుకులతో వంటలు చేసుకుని తింటూ, ఆరోగ్యంగా జీవిస్తున్నామని ఆనందభాష్పాలతో తెలియజేస్తున్నారని, నిరుపేదల కండ్లల్లో ఆనందాన్ని చూడడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ భార్గవ్, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, బోడ సాయిరామ్, బుషిపాక యాదగిరి,బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో న్యూ ఇయర్ వేడుకలు



సూర్యాపేట జిల్లా కోదాడ నడిగూడెంమండలం: జనవరి 02 (తెలంగాణ పత్రిక)

నడిగూడెం మండలం సిరిపురం ప్రాథమిక పాఠశాల-రెండు. నందు శుక్రవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బుర్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ- నూతన సంవత్సరంలో విద్యార్థులు కొత్త ఆలోచనలు, కొత్త నడవడిక, విద్య పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి,మంచి భవిష్యత్ కోసం అహర్నిశలు కష్టపడి చదివి,మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వి.జ్యోతి, కె.సుజాత, అంగన్వాడీ టీచర్ కె.శైలజ,పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ ( టీజీ టీ ఏ)

**- తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్(టీ జి ఆర్ ఎస్ ఏ) క్యాలెండర్లు, డైరీల ఆవిష్కరణ.**



పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 2 ( తెలంగాణ పత్రిక )

తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్(టీజిటీఏ,) తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్(టీ జి ఆర్ ఎస్ ఏ) క్యాలెండర్లు డైరీ లను స్థానిక పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ.డి.వేణు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జే.అరుణశ్రీ సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీటీఏ జిల్లా అధ్యక్షులు డి. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బండి ప్రకాశ్, అసోసియేట్ ప్రెసిడెంట్ పి.సంపత్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ దత్తు ప్రసాద్,రమేష్ ట్రెజరర్ ఆర్.పద్మావతి, తహసీల్దార్లుటీజీ ఆర్ ఎస్ ఏ డా. రాపెల్లి రాముడు, ప్రధాన కార్యదర్శి సి.హెచ్.అనిల్ కుమార్, మహిళా అధ్యక్షురాలు బి.లక్ష్మి, కోశాధికారి నుగూరి విజయ్ ఇతర కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కోటగిరిలో అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ బర్ల మధుకర్.



కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 2.

కోటగిరి మండల కేంద్రంలోని బ్రాహ్మణ గల్లిలో గల అంగన్వాడి కేంద్రాన్ని కోటగిరి సర్పంచ్ బర్ల మధుకర్ సందర్శించారు. కేంద్రంలోని నిత్య అవసర సరుకులను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు బాలింతలకు బాల అమృతాన్ని అందజేశారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ మెనూ ప్రకారం బాలింతలకు గర్భిణులకు భోజనాన్ని అందజేయాలని సూచించారు. ప్రతిరోజు సెంటర్ నందు గర్భిణీలు బాలింతలు భోజనం చేసే విధంగా అవగాహన కల్పించాలన్ని అంగన్వాడి టీచర్ కు ఆదేశించారు. చిన్నారులకు ప్రతిరోజు పౌష్టిక ఆహారాన్ని తినే విధంగా తల్లిదండ్రులకు పలు సూచనలు చేయాలన్నారు. కేంద్రం నందు భోజనశాలను పరిశీలిస్తూ నాణ్యమైన భోజనాన్ని అందజేయాలని సూచించారు. భోజనశాలలో పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ కొమరవ్వ అంగన్వాడి టీచర్ కృష్ణ కుమారి కళావతి సావిత్రి సుజాత ఏఎన్ఎం లలిత ఆశా వర్కర్లు సుజాత గ్రామపంచాయతీ ఈవో ముజాఫర్ బేగ్ వార్డు మెంబర్ బాలింతలు గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి రైల్వేస్టేషన్లో రైళ్లు ఆగవు.

మందమర్రి టౌన్ జనవరి 02 (తెలంగాణ పత్రిక)



మందమర్రి రైల్వేస్టేషన్లో భాగ్యనగర్ ఎక్స్ ప్రెస్, కాజీపేట ప్యాసింజర్, ఇంటర్సిటీ ఎక్స్ ప్రెస్ గత రెండు రోజుల ముందు నుంచి ఫిబ్రవరి 14వ తేదీవరకు మందమర్రి రైల్వే స్టేషన్లో ఏ రైళ్లు ఆగవు. మూడో రైల్వే లైన్ పనుల కారణంగా కేవలం మందమర్రి రైల్వే స్టేషన్ లో మాత్రమే ఫిబ్రవరి 14వ తేదీ వరకు ఏ రైళ్లు ఆగవు. రైల్వే స్టేషన్ లోని నోటీస్ బోర్డులో కూడా అంటించారు. మందమర్రి మరియు పరిసర ప్రాంతాల వారు ,బెల్లంపల్లి లేదా మంచిర్యాల లేదా రవీంద్రఖని రైల్వే స్టేషన్ ల లో ఏ రైల్వే స్టేషన్ మీకు అందుబాటులో ఉంటే ఆ రైల్వే స్టేషన్ కు వెళ్లి వెళ్ళగలరని అధికారులు ఈ సందర్భంగా అధికారులు విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

## నామినేషన్ దాఖలు చేసిన గుడికందుల రమేష్



మందమర్రి టౌన్ జనవరి 02 (తెలంగాణ పత్రిక)

మందమర్రి పాత బస్టాండ్ వ్యాపారస్తుల అధ్యక్ష ఎన్నికల సందర్భంగా పాత బస్టాండ్‌లోని రాజేష్ టెంట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో అధ్యక్ష అభ్యర్థి గుడికందుల రమేష్ వ్యాపారస్తులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు పాత బస్టాండ్‌లోని జయ శంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం, పెద్ద ఎత్తున ర్యాలీగా నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భం గా గుడికందుల రమేష్ మాట్లాడుతూ, వ్యాపారస్తులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. త్వరలోనే ప్రత్యేక మ్యానిఫెస్టోను విడుదల చేయను న్నట్లు ప్రకటించారు. యువకులకు అవకాశం ఇస్తే మరింత ఉత్సాహం గా, బాధ్యతాయుతంగా పనిచేస్తారని పేర్కొన్నారు. వ్యాపారస్తులకు సమస్యలు వచ్చినప్పుడు, కష్టకాలంలో పరిష్కారం చూపే వారు కొరతగా ఉన్నారని అన్నారు. భవిష్యత్తులో సీనియర్ వ్యాపారస్తుల సలహాలు, సూచనలతో ముందుకు సాగుతూ, ముఖ్యంగా యువ వ్యాపారస్తులకు మంచి అవకాశాలు కల్పించి సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిటీ ఇంచార్జ్ రాజేష్, ఈసీ సభ్యులు, పెద్ద సంఖ్యలో సీనియర్ వ్యాపారస్తులు మరియు యువ వ్యాపారులు పాల్గొన్నారు

## ఉదయం పొగ మంచుతో అవస్థలు పడ్డ వాహనదారులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 2



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట వ్యాప్తంగా శుక్రవారం రోజున మండలంలోని 22 గ్రామాలలో దట్టమైన పొగ మంచుతో ఉదయం 10 గంటల వరకు సాధారణ జనజీవనం, వాహన దారులు అవస్థలు పడ్డారు. చలికాలంలో పొగ మంచు రావడం సాధారణం, కానీ ఉదయం ఆరు ఏడు గంటల వరకే ఉంటుంది. కానీ శుక్రవారం ఉదయం 10 గంటల వరకు హిమాల యాలను తలపించిన పొగ మంచు దట్టంగా ఆవరించి ఉండటంతో, రైతు సోదరులు, రైతు కూలీలు, వాహనదారులు, సాధారణ జనజీవనం సైతం చాలా ఇబ్బందులు పడ్డారు. వాతావరణం సమతుల్యం వల్ల ప్రకృతిలో మార్పులు వచ్చాయని, ప్రకృతి వినాశనం వల్లే, ఇలాంటి వాతావరణ మార్పులు వస్తాయని, ప్రతి ఒక్కరూ ప్రకృతిని సంరక్షిం చాలని, మేధావులు, విద్యావేత్తలు సాధారణ జనజీవనానికి హితవు పలుకుతున్నారు.

## జనవరి 4వ తేదీన రాచబాట శతకం పుస్తకావిష్కరణ




గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 2

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు,కవి శ్రీ కాల్వ రాజయ్య రచించిన రాచబాట శతకం పుస్తకావిష్కరణ జనవరి నాలుగవ తేదీ ఆదివారం రోజున ఉదయం పదిగంటలకు సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి గంగారాం తెలిపారు రాచబాట శతకం పుస్తకావిష్కరణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి విశిష్ట అతిథిగా యువ అవధాని అవుసుల భాను ప్రకాష్ అతిథులుగా ఐతా చంద్రయ్య, గరిపల్లి అశోక్, మామిండ్ల ఐలయ్య యాదవ్, ఉంద్రాళ్ళ రాజేశం, ఎన్నవెల్లి రాజమౌళి, కొండి మల్లారెడ్డి, సింగీతం నరసింహారావు, పొన్నాల బాలయ్య, సరస్వతీ రామశర్మ, నరసింహారెడ్డి, వెంకటేశ్వర్లు, మహేంద్రారెడ్డి, లక్ష్మయ్య, మల్లికార్జున్ యాదవ్, అనిల్ యాదవ్, రాజ్ కుమార్ తదితరులు హాజరవుతారని, ఇట్టి కార్యక్రమంలో మండలంలోని పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులందరు రచయితలు సాహితీ ప్రియులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరుతూ కార్యక్రమ సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,పుస్తక రచయిత పాఠశాల ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే అసత్య ఆరోపణలు మానుకో

- ఎమ్మెల్యే దొంతిపై దుష్ప్రచారం తగదు
- కమీషన్లు తీసుకునే సంస్కృతి మీది
- బహిరంగ విచారణకు సిద్ధం
- మాజీ ఎమ్మెల్యే పెద్దిపై ఆగ్రహం వ్యక్తం చేసిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్
- ఇకనైనా అసత్య ఆరోపణలు మానుకోవాలి

నర్సంపేట జనవరి 02 తెలంగాణ పత్రిక






నర్సంపేట మున్సిపాలిటీకి చెందిన 25వ వార్డులో దాదాపు 50 లక్షల రూపాయలతో చేపట్టుతున్న సీసీ రోడ్డు, సైడ్ కాలువల నిర్మాణ పనులను ప్రారంభించిన సందర్భంగా పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ, ఇకనైనా అసత్య ఆరోపణలు మానుకోవాలని ఎమ్మెల్యే దొంతిపై దుష్ప్రచారం తగదని, కమిషన్లు తీసుకుని సంస్కృతి మీదని బహిరంగ విచారణకు సిద్ధమని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు, నర్సంపేట నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్న అభివృద్ధి పనులను మరిచి కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడానికే ప్రస్తుత ఎమ్మెల్యే ప్రజా నాయకుడు శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పై మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అసత్య ఆరోపణలు చేయడం జరుగుతుందని అన్నారు. దానికి ఉదాహరణ ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి పట్టణానికి విచ్చేసిన సందర్భంగా స్వయంగా వారి చేతుల మీదుగా రూ..608 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకొని పనులు ప్రారంభించుకున్న విషయాన్ని ప్రతిపక్ష నాయకుడికి గుర్తు చేయడం జరుగుతుందని, అదే విధంగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి శాసనసభ్యుడిగా ఎన్నికైన వెంటనే నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను నిరుపేదలకు అందించి నేడు దాదాపు ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు, నియోజకవర్గం లో విద్యా వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు శాసనసభ్యులు దొంతి సహకారంతో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, మెడికల్ కాలేజ్ నిర్మాణం కొరకు 150 కోట్లు, నర్సింగ్ కాలేజ్ నిర్మాణం కొరకు 25 కోట్లు, 40 కోట్లతో పంచాయతీరాజ్ శాఖ నుండి అన్ని మండలాల్లో బీటీ రోడ్ల నిర్మాణాలు, =&దీ శాఖ నుండి 12,85 కోట్లతో జల్లి నుండి లింగగిరి వరకు, 17 కోట్లతో చెన్నారావుపేట నుండి కేసముద్రం వరకు, 16 కోట్లతో నెక్కొండ నుండి సంగెం వరకు డబల్ రోడ్ల నిర్మాణం, నర్సంపేట నుండి వరంగల్ వరకు ఫోర్ లైన్ రోడ్, అదే విధంగా నియోజకవర్గంలో అనేక డబుల్ రోడ్లు, ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా 15 కోట్లతో అన్ని గ్రామాల్లో సీసీ రోడ్డు సైడ్ కాలువల నిర్మాణాలు చేపడుతున్నామని, శుక్రవారం రోజు నర్సంపేట మున్సిపాలిటీలో 30కోట్లతో నిధులతో సీసీ రోడ్లు సైడ్ కాలువల నిర్మాణాలు చేస్తున్నామన్నారు, అదేవిధంగా ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన మా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నర్సంపేట మున్సిపాలిటీ కొరకు ప్రత్యేకంగా 40 కోట్ల నిధులు మంజూరు కోరగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని మరో మారు మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి గుర్తు చేయడం జరుగుతుందని అన్నారు, నర్సంపేటలో ఇటీవల జరిగిన సీఎం రేవంత్ రెడ్డి సభలో వివిధ అభివృద్ధి పనుల పై స్థానిక శాసనసభ్యులు దొంతి మాట్లాడుతూ నియోజకవర్గానికి అదనంగా 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కోరగా ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా హామీని ప్రతిపక్ష నాయకుడు మర్చిపోవద్దన్నారు, నియోజకవర్గ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలనే గొప్ప సంకల్పంతో పనిచేస్తున్న శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పై అనవసరమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు, అనేక హామీలతో పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నియోజకవర్గానికి తీసుకురాని మీకు, ఎమ్మెల్యే దొంతి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో కమిషన్లు దళిత బంధు పథకంలో కమిషన్లు, బీసీ బందు కమిషన్లు, మైనార్టీ బందు కమిషన్లు, అక్రమ భూదందాల్లో కమిషన్లు, అక్రమ మొరం దందాలల్లో కమిషన్లు, తీసుకున్న మీరా మా నాయకుడు గురించి మాట్లాడేది, దాతలు పేద ప్రజలకు కేటాయించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థలాన్ని కూడా అక్రమంగా మీ సొంత నాయకుల పేర్లపై మార్చుకొని అమ్ముకోని సొమ్ము చేసుకున్న విషయాన్ని మర్చిపోయి కమిషన్లు తీసుకునే సంస్కృతిపై మీరు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదని పెండెం రామానంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, సీనియర్ నాయకులు కాట ప్రభాకర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు మాదాసి రవి, పంబి వంశీకృష్ణ, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ ముత్తినేని వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కీసరి వెంకటేశ్వర్లు, చింతల కార్తీక్ రెడ్డి, మెరుగు కిరణ్, భూక్య గణేష్, తదితరులు పాల్గొన్నారు..

# పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి

- ఎస్. కనకయ్య, టీపీటీఎఫ్ అధికారిక మాస పత్రిక ఉపాధ్యాయ దర్శిని రాష్ట్ర సంపాదకవర్గ సభ్యుడు.

నంగునూరు జనవరి 2(తెలంగాణ పత్రిక):




కంట్రిబ్యూటరీ పింఛన్ విధానాన్ని తొలగించి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని టీపీటీఎఫ్ అధికారిక మాస పత్రిక ఉపాధ్యాయ దర్శిని రాష్ట్ర సంపాదక వర్గ సభ్యుడు ఎస్.కనకయ్య డిమాండ్ చేశారు. టీపీటీఎఫ్ సిద్దిపేట జిల్లా నంగునూరు మండల అధ్యక్షుడు పొన్నమల్ల హరికృష్ణ అధ్యక్షతన నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డితో కలిసి శుక్రవారం టీపీటీఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉపాధ్యాయ దర్శిని రాష్ట్ర సంపాదక వర్గ సభ్యుడు ఎస్.కనకయ్య మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల ఆర్థికపరమైన సమస్యలపై ప్రభుత్వం స్పందించి బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపును కల్పించాలని కోరారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో పాల్గొన్న ఉపాధ్యాయు లందరికీ సీసీఎల్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు జిల్లా కార్యదర్శి ఎ.సత్యనారాయణ, జిల్లా కౌన్సిలర్ కె.రవి, అశోక్, త్రివిక్రమశర్మ, గఫూర్, సత్యనారాయణ, ప్రభాకర్ రెడ్డి, భాగ్యలక్ష్మి, గణేష్ , మంగ, రఫీక్, సీఆర్పీ రేణుక తదితరులు పాల్గొన్నారు.

# టెట్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి.

- అభ్యర్థులకు పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 2



జిల్లాలో నిర్వహించనున్న ఉపాధ్యాయ అర్హత పరీక్షలు (టెట్) అభ్యర్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న కీలక పరీక్షలుగా, పకడ్బందీగా, పారదర్శకంగా, ఎలాంటి లోపాలకు తావులేకుండా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ పరీక్షలు కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించబడతాయి కాబట్టి, అన్ని కేంద్రాల్లో కంప్యూటర్లు, సాంకేతిక సదుపాయాలు, ఇంటర్నెట్ కనెక్టివిటీ, పవర్ బ్యాకప్ మొదలైన ఏర్పాట్లు పూర్తిగా సిద్ధం చేయబడ్డాయి అని, సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ప్రతి కేంద్రంలో టెక్నికల్ సిబ్బందిను నియమించామని కలెక్టర్ తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు గంటన్నర ముందుగానే పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవాలని, పరీక్ష సమయానికి పది నిమిషాలు ముందుగా గేట్లు మూసివేయబడతాయని అనంతరం ఎవరిని అనుమతించబోరని స్పష్టం చేశారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు ప్రభుత్వ గుర్తింపు కార్డు (ఫోటో ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడి మొదలైనవి) తీసుకురావాలి అని నిషితంగా పరిశీలించిన అనంతమే పరీక్షా కేంద్రాల్లోనికి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, కాలిక్యులేటర్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు పూర్తిగా నిషేధించబడ్డాయని, అభ్యర్థులు తమ వెంట తీసుకువచ్చే వ్యక్తిగత సామాగ్రికి తాము పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్ పరీక్ష విధానాన్ని ముందుగానే తెలుసుకోవాలి పరీక్ష ప్రారంభానికి ముందు సిబ్బంది ప్రశ్నాపత్రం విధానం, సమాధానాలు నమోదు చేసే పద్ధతిని వివరించనున్నారు. పరీక్ష సమయంలో అధికారుల సూచనలను పాటిస్తూ ప్రశాంతంగా పరీక్ష రాయాలని కలెక్టర్ కోరారు. పరీక్ష కేంద్రాల్లో ప్రవేశ సమయాలు ఉదయం సెషన్‌కి 7.30 గంటల నుండి 8.50 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్‌కి 12.30 నుండి 1.50 గంటల వరకు ఉంటాయి ఉదయం సెషన్ అభ్యర్థులను 11.30 గంటలకు, మధ్యాహ్నం సెషన్ అభ్యర్థులను 4.30 గంటలకు మాత్రమే పరీక్ష పూర్తయిన తర్వాత బయటకు పంపుతారు. అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందుగానే గుర్తించుకోవాలని, పరీక్ష పూర్తయ్యే వరకు ఎవరికీ బయటకు వెళ్ళడానికి అనుమతి ఉండదని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# మున్సిపాలిటీలలో ఓటర్ జాబితాలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా తయారు చేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

తెలంగాణ పత్రిక సూర్యాపేట జనవరి 2






సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫిరెన్స్ హాల్‌లో శుక్రవారం మున్సిపల్ కమిషనర్లు, సిబ్బంది తో ఓటర్ జాబితా తయారు పై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటీలలోని 141 వార్డులలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ జాబితాను రూపొందించి గురువారం వార్డుల వారీగా ప్రకటించటం జరిగిందని ఈ ముసాయిదా జాబితాపై ఏమైనా అభ్యంతరాలుంటే స్వీకరించి అధికారులు అభ్యంతరాలను వచ్చినవి వచ్చినట్టుగా పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా జాబితాల పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నేతలతో 5వ తేదీన మున్సిపాలిటీలలో, 6వ తేదీన జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహించి వారి నుంచి వచ్చే అభ్యంతరాలను పరిశీలించి ఈనెల 10వ తేదీన మున్సిపాలిటీ వారీగా తుది ఓటర్ జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు. ఓటర్ జాబితాలో నమోదు అయి నివసిస్తున్న చిరునామా ప్రకారం ఒకే కుటుంబంలోని సభ్యుల ఓట్లు అని ఒకే వార్డులో వచ్చే విధంగా క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. ప్రతి మున్సిపాలిటీలో ఎలక్షన్ సెల్ ఏర్పాటు చేసి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తూ,సందేహాలు నివృత్తి చేయాలని ఓటర్ జాబితా సజావుగా రూపొందిస్తే ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ కె సీతారామారావు, ప్రొవిషన్ డిప్యూటీ కలెక్టర్లు అనూష, రవితేజ,డి పి ఓ యాదగిరి మున్సిపల్ కమిషనర్లు హనుమంత రెడ్డి, రమాదేవి,శ్రీనివాస్ రెడ్డి అశోక్ రెడ్డి,మున్వర్ ఆలీ, సి సెక్షన్ సూపర్డెంట్ సంతోష్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు హాజరైనారు.

# తహసీల్దార్ కార్యాలయం ఎదుట దేవరుప్పుల సర్పంచ్ ధర్నా

- ఇసుక కోసం ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్
- ఇసుక దోపిడీ చేయాలని చూస్తే సహించేది లేదు
- దేవరుప్పుల సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి

దేవరుప్పుల, జనవరి 2 (తెలంగాణ పత్రిక):



దేవరుప్పుల వాగు నుంచి ఇసుకను ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పేరిట తరలించేందుకు ఇస్తున్న ఇసుక అనుమతులను వెంటనే రద్దు చేయాలనే డిమాండ్ తో శుక్రవారం మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరిట ఇతర మండలాలలోని గ్రామాలకు ఇసుక తరలింపు కూపన్లు ఇవ్వవద్దని ఎంత చెప్పినా అధికారులు పెడచెవిన పెడుతూ కూపన్లు జారీ చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇసుక తరలింపు వల్ల గ్రామంలోని రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఇందిరమ్మ ఇళ్ల తరలింపుకు కూపన్లు ఇవ్వద్దని విజ్ఞప్తులు చేస్తూ మొరపెట్టుకున్నప్పటికీ అధికారులు ఉత్సాహం చూపుతున్నారని ఆయన ఆరోపించారు. గ్రామపంచాయతీ తీర్మానం లేకున్నప్పటికీ అధికారులు ఉత్సాహం చూపడంలో అంతర్యమేమిటి అని ప్రశ్నించారు. వందల సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయితే, వేల సంఖ్యలో ట్రాక్టర్ల ఇసుక ట్రిప్పులు తరలుతున్నదని ఆయన అన్నారు. కోట్లాది రూపాయల ఇసుక దోపిడికి గురవుతుందని ఆయన వెల్లడించారు. ప్రభుత్వం ఇటీవల జిపి ఎన్నికలు నిర్వహించగా తాము ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యామని, జిపి అనుమతి లేకుండా గ్రామంలోని వాగులో నుంచి ఇసుకను తరలించేందుకు అధికారులు కూపన్లు జారీ చేస్తే, ప్రజలు ఎన్నుకోబడిన మేము ఇక ఎందుకని ఆయన నిలదీశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అహ్మద్ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకే ఇసుక టాక్టర్లకు పర్మిషన్ లు ఇచ్చామని సమాధానం ఇచ్చారు. ఏదైనా ఉంటే కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళి కలెక్టర్‌తో మాట్లాడాలని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో సిబ్బందితో కలిసి తహసీల్దార్ కార్యాలయానికి దేవరుప్పుల ఎస్సై సృజన్ కుమార్ చేరుకొని కలెక్టర్ ఆదేశాలతో కూపన్లు జారీ చేశారని ధర్నా విరమించుకోవాలని కోరారు. కార్యాలయం వద్ద ధర్నా చేయవద్దని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అడ్డుగా ఉండొద్దని ఎస్ఐ సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణమూర్తి మాట్లాడుతూ పర్మిషన్లు రద్దుచేయించి ఇసుక ట్రాక్టర్లను వాగులోకి రాకుండా చేసేవరకు ఇక్కడినుంచి కదిలేది లేదని తెల్చి చెప్పారు. ఇసుక తరలింపు వల్ల రైతులకు సమస్య ఏర్పడి ఇబ్బందులు పడుతుంటే ఇట్టి సమస్యను పరిష్కరించకుండా అడ్డు తప్పుకొమ్మని అంటున్నారు ఎందుకని ప్రశ్నించారు. ఇసుక అనుమతులకు కూపన్లు ఇవ్వమని జిల్లా కలెక్టర్ పంపిన జీవో కాపీని చూపించమని తహసిల్దార్ ను అడుగగా అలాంటిదేమీ లేదని నోటిమాట చెప్పారని ఆయన వివరణ ఇచ్చారు. అయితే కలెక్టర్ నే తమ గ్రామపంచాయతీ వద్దకు వచ్చి ప్రజా సమక్షంలో రైతుల పరిస్థితులను పరిష్కరించాకే ఇసుక అనుమతులు ఇవ్వాలని సర్పంచ్ కృష్ణమూర్తి తెలిపారు. తాము వద్దన్నప్పటికీ ఇసుక కూపన్లు ఇస్తే పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోకోకు దిగుతామని ఆయన హెచ్చరించారు. సుమారు గంటన్నరసేపు సర్పంచ్ గ్రామ ప్రజలు, రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు.

# “రహదారి భద్రతే లక్ష్యం విద్యార్థులు, వాహనదారుల్లో విస్తృత అవగాహన

- రహదారి భద్రత మాసోత్సవం రెండో రోజు కార్యక్రమాలు విజయవంతం

సంగారెడ్డిజనవరి 02(తెలంగాణపత్రిక) న్యూస్ ప్రతినిధి...





రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా రెండవ రోజైన శుక్రవారం జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించడంతో పాటు, రహదారి నిబంధనలు, ట్రాఫిక్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించడం, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అధిక వేగంతో వాహనాలు నడపరాదని, వాహనం నడుపుతూ మొబైల్ వినియోగం చేయరాదని వంటి ముఖ్య అంశాలపై విద్యార్థులకు వివరించారు. వట్టిపల్లి మండలం మర్వెల్లి జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రైమరీ స్కూల్, నిర్జిప్ల ప్రాథమిక పాఠశాలలో ఏఎంవీఐలు గౌతమ్ రాజ్, వెంకటేశులు విద్యార్థులు, ఉపాధ్యాయులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. కంది మండలం చేర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏఎంవీఐ శ్రీనికిత, కొర్పోల్ హై స్కూల్, ప్రైమరీ స్కూల్, సుల్తాన్‌పూర్ హై స్కూల్‌లలో ఏఎంవీఐ చందన్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా జోగిపేటలోని మైనార్టీ బాలికల మరియు బాలుర పాఠశాలలలో ఏఎంవీఐ శిరీష, సంగారెడ్డి మండలం పోతిరెడ్డిపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో ఎఎంవిఐ స్రవంతి రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సదాశివపేట మండల కేంద్రంలో జిల్లా రవాణా అధికారి అరుణ, ఎంవిఐ మహేష్ కుమార్ వాహన దారులకు సీట్ బెల్ట్ వినియోగం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. రహదారి భద్రతా నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఈ సందర్భంగా వారు తెలిపారు. రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, చిన్న వయసు నుంచే అవగాహన కల్పించడం ద్వారా సురక్షిత సమాజాన్ని నిర్మించవచ్చని అధికారులు పేర్కొన్నారు.

# డిఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ని సన్మానించిన ఇంజనీర్ యూనియన్ నేతలు

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 2:(తెలంగాణ పత్రిక):-



నల్లగొండ జిల్లగ్రామీణఅభివృద్ధి సంస్థ అధికారి వై శేఖర్ రెడ్డి ని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ఇంజనీర్ యూనియన్ నల్లగొండ జిల్లా కమిటీ అధ్యక్షుడు రూపావత్ బాలునాయక్, ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం శు క్రవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి శేఖర్ రెడ్డి ని ఇంజనీర్ యూనియన్ ఆధ్వర్యంలో పూల మొక్కను అందించి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం డి ఆర్ డి ఓ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిఆర్ డి ఓ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని యూనియన్ నాయకులు డిఆర్ డి ఓ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు తుల్చానాయక్, జిల్లా కోశాధికారి సమీర్, జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు లక్ష్మి, అనిత, రాంబాబు, నాగరాజు, చారి, జుల్ఫికర్ అలీ, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# నట్టల మందును జీవాలకు తప్పనిసరిగా వేయించాలి

- కొత్తపల్లి సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 2

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో శు క్రవారం రోజున పశు వైద్యాధికారి రామానుజదాస్ ఆధ్వర్యంలో సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్ చేతుల మీదుగా జీవాలకు నట్టల నివారణ మందులు వేశారు అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని గొర్ల మేకల కాపరులు తమ జీవాలకు తప్పకుండా నట్టల నివారణ ద్రావణాన్ని వేయించాలని తెలుపుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని గొర్ల మేకల కాపరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బాల్ రెడ్డి తోపాటు గ్రామస్తులు శ్రావణ్ యాదవ్ శ్రీనివాస గౌడ్ రవి యాదవ్ చింత అనిల్ దేవయ్య మోహన్ రెడ్డి పెద్దూరి దేవయ్య గొర్రె పెంపకదారులు కొమ్ము దేవయ్య పొన్నమేని మల్లేశం తదితరు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ




పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)

స్థానిక విద్యా వనరుల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ నూతన డైరీ, క్యాలెండర్‌ను మండల విద్యాధికారి బుచ్చయ్య శుక్రవారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణతో పాటు ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం టీఎస్ యుటిఎఫ్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి నాగమల్లయ్య మాట్లాడుతూ...సీనియర్ ఉపాధ్యాయుల సేవలను పరిరక్షించాలని, టెట్ నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధ్యాయులకు స్పష్టమైన సర్వీస్ రూల్స్ రూపొందించి, పర్యవేక్షణ అధికారులను నియమించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు రఫీ, చైతన్య, ఉపాధ్యక్షులు మల్లయ్య, రాధాదేవి, కోశాధికారి యాకేందర, సాధికా సుల్తానా, కార్యదర్శులు మహేష్, మమత, సీనియర్ ఉపాధ్యాయులు నారాయణ, స్రవంతి, చిత్రాంజలి, ప్రేమ్‌చంద్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక, ఎస్సీ కాలనీ రోడ్డు సరిగా లేక ఇబ్బందులు పడుతున్న గ్రామ ఎస్సీ కాలనీ ప్రజలు.




అనంతగిరి : జనవరి 02(తెలంగాణ పత్రిక)

అనంతగిరి మండల పరిధిలోని పాలారం ఎస్సీ కాలనీ నుండి స్మశాన వాటిక కు దహన సంస్కారాలకు వెళ్లే రోడ్డు మార్గం మధ్యలో గుంతలు ఇరువైపులా కంప చెట్లు విపరీతంగా ఉండడంతో ఆ దారి గుండా వెళ్లాలంటే పాములు తేళ్లు అనేక విష పురుగులు తిరుగుతుంటాయి. స్మశాన వాటికకు దహన సంస్కారాలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిందని, పిల్లలు స్కూల్ కి వెళ్లాలన్న ఆ దారి గుండా వెళ్ళాలి, ఆ దారి గుండా వెళ్లాలంటేనే ఆ కాలని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి ఆ కంప చెట్లను ముళ్ల పొదలను తొలగించి సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామ ఎస్సీ కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## సర్పంచ్ ఉప సర్పంచ్ లకు పౌర సన్మానం



కామారెడ్డి, జనవరి 2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఈసన్న పల్లి గ్రామంలో నూతన సర్పంచ్ గా దోకి లచ్చయ్య, ఉప సర్పంచ్ తుమ్మల రమేష్ వీరు గెలవడం గెలిచినందుకు కాంగ్రెస్ పార్టీ గ్రామ బిసి సెల్ అధ్యక్షులు చింతల రవీందర్ తదితరులు వీరికి మర్యాదపూర్వకంగా శాల్వాతో సన్మానం చేయడం జరిగింది కావున ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ సీఐ నర్సింహరాజుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు




తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి2:

నూతన సంవత్సరం సందర్భంగా హెచ్.ఏ.ఎల్ పరిశ్రమకు చెందిన యూనియన్ నాయకులు బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. నర్సింహా రాజుని పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహారాజు ని శాలువాతో సత్కరించి, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) డైరీని బహూకరించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు కర్క నాగరాజు, హిందూస్థాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కూతాడి కృష్ణ, జాయింట్ సెక్రటరీ వడ్డే నాగార్జున, ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రిషిత జ్ఞాపకార్థంగా ఇంటి నిర్మాణానికి రూ10 వేల రూపాయలు చేయూత



తెలంగాణ పత్రిక జనవరి 2 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

కూసుమంచి మండల కేంద్రంలో నివాసం ఉంటున్న దామళ్ళ గోపినాధ్ తండ్రి వెంకన్న ఇటీవల సొంత ఇంటి కల కోసం నిర్మాణం చేపట్టారు. వారికి చేయూతని అందించాలని దామళ్ళ రాజకుమార్ తండ్రి సీతారాములు (బండి) తన కుమార్తె ఐన దామళ్ళ రిషిత జ్ఞాపకార్థంగా ఇంటి నిర్మాణం కొరకు దామళ్ళ పాపారావు (టీచర్ ) ఆధ్వర్యంలో శుక్రవారం గోపినాధ్ కుటుంబానికి రూ 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

## 12000 కోసం దారుణ హత్య

- హత్యకు పాల్పడ్డ ఇద్దరు నిందితుల అరెస్ట్.వివరాలు వెల్లడించిన పట్టణ సిఐ కరుణాకర్.



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 2

జగిత్యాల పట్టణంలోని గోవిందుపల్లికి చెందిన కొలగాని అంజయ్యను పట్టణానికి చెందిన బాసోజి శ్రీనివాస్, ఇతని కొడుకు వేణు చారీలు కలిసి డిసెంబర్ 31న దాడి చేసి చంపినట్టు పట్టణ సిఐ కరుణాకర్ తెలిపారు. శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో హత్యకు సంబందించిన వివరాలు వెల్లడించారు మృతుడు అంజయ్యకు నిందితుడు శ్రీనివాస్ చిట్టి డబ్బులు 12000ల రూపాయలు ఇచ్చేది ఉండగా అట్టి డబ్బులు ఇవ్వమన్నందుకు నిందితులు ఇద్దరు పథకం ప్రకారం పిలిపించుకుని దాడికి పాల్పడ్డారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని పట్టణ సీఐ తెలిపారు.

## అటెండర్ గాలెంకి యాదయ్య కు పదవి విరమణ సందర్భంగా ఘన సత్కారం

- యాదయ్య క్రమశిక్షణ అంకిత భావం గల ఉద్యోగి ప్రభుత్వ సిబ్బందికి ఆయన స్ఫూర్తిదాయకం
- ఉప్పల్ తాసిల్దార్ ఎల్ పూల్ సింగ్ చౌహాన్ ప్రశంస

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 2 తెలంగాణ పత్రిక

ఉప్పల్ మండల రెవెన్యూ కార్యాలయంలో పదవీ విరమణ చేసిన అటెండర్ గాలెంకి యాదయ్యను తాహసీల్దార్ ఎల్. పూల్ సింగ్ చౌహాన్ డిప్యూటీ తాహసీల్దార్ డీ.సునీల్ కుమార్ లు శుక్రవారం ఘనంగా సన్మానించారు ఉప్పల్ మండల రెవెన్యూ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో యాదయ్యను పూలమాలలు శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా తాహసీల్దార్ ఎల్ పూల్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ యాదయ్య క్రమశిక్షణ సమయపాలన అంకితభావం గల ఉత్తమ ఉద్యోగి అని ప్రశంసించారు. అధికారులు సిబ్బందితో ఎంతో స్నేహపూర్వకంగా ఉంటూ అందరి మన్ననలు అందు కున్నారని అన్నారు యాదయ్య లాంటి ఉద్యోగులు చాలా అరుదుగా ఉంటారని అతని వ్యక్తిత్వం అందరికీ నచ్చుతుందని చెప్పారు అధికారుల ఆదేశాలను సూచనలు తప్పక పాటించే వారని అన్నారు యాదయ్య అధికారులతో




పాటు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సేవలు అందించడం ద్వారా వారి మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ప్రశంసించారు యాదయ్య ప్రభుత్వ సిబ్బందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని కొనియాడారు మంచాల ఘట్ కేసర్ ఉప్పల్ కార్యాలయాల్లో 33 సంవత్సరాలుగా యాదయ్య అందించిన సేవలు ప్రశంసనీయమని అన్నారు డిప్యూటీ తాహసీల్దార్ డీ. సునీల్ కుమార్ మాట్లాడుతూ యాదయ్య గత 33 సంవత్సరాలుగా అటెండర్ గా సేవలు అందించి అందరివాడుగా గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ తాసిల్దార్ ఎల్ పూల్ సింగ్ చౌహాన్ డిప్యూటీ తాసిల్దార్ డి సునీల్ కుమార్ ఆర్ ఐలు ఎం.అశ్విని గౌడ్ ఏ వీరేంద్ర సాయి స్వర్ణలత,పి. శ్రీదేవి ప్రియాంక జూనియర్ అసిస్టెంట్లు ఎం,అనంత రాములు,ఎం అలివేలు, పి,వెంకన్న, ఎం,వనిత, ఎం,స్వాతి, సాయినాథ్ రెడ్డి, లక్ష్మి,సర్వేర్ వెంకన్న,బి, జ్ఞానేశ్వర్,జి,సత్యనారాయణ, రెవెన్యూ సిబ్బంది సంజీవ కె.సునీత కె.ప్రవీణ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు 33 ఏళ్ల సేవలు..

క్రమశిక్షణకు మారుపేరు యాదయ్య 1992లో మంచాల మండల రెవెన్యూ కార్యాలయంలో అటెండర్ గా చేరిన గాలెంకి యాదయ్య 33 సంవత్సరాలుగా నిరంతరం సేవలు అందించారు మంచాల ఆ తర్వాత ఘట్ కేసర్ ఉప్పల్ మండల రెవెన్యూ కార్యాలయాల్లో సేవలు అందించారు రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం కుంట్లూరు గ్రామానికి చెందిన యాదయ్య మంచితనానికి మానవత్వానికి మారు పేరని పలువురు కార్యాలయ సిబ్బంది ఆయన చేసిన సేవలను కొనియాడారు అందరితో చనువుగా ఉంటూ అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ విధి నిర్వహణలో అంకిభావంతో పని చేయడం ఆయన నైజం. అధికారులు సిబ్బందికి అవసరమైన సేవలను అందించడంలో యాదయ్య తనకంటూ ఓ ప్రత్యేకతను నిలుపుకున్నారు దీంతో ఆయన అందరి మన్ననలు అందుకున్నారు

## తెలంగాణ పత్రిక కథనానికి స్పందించిన అధికారులు..

- అక్రమ ఇసుక దందా పై వీణవంక పోలీసుల ఉక్కుపాదం
- 15 ట్రాక్టర్ ల ఇసుకను డంపులు సీజ్
- కొండపాకపోతిరెడ్డిపల్లిహిమ్మత్‌నగర్ శివార్లలో 15 ట్రాక్టర్‌ల ఇసుక డంపులు సీజ్

వీణవంక ప్రతినిధి, జనవరి 2 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలో మానేరు తీరం గ్రామాలలో అక్రమ ఇసుక దందా ఇటీవల తెలంగాణ పత్రిక పేపర్లో కోడికూతతో మొదలవుతున్న అక్రమ ఇసుక రవాణా కునుకు తీస్తున్న అధికారులు అనే శీర్షికన కథనం ప్రచురితం కాగా, అధికారులు స్పందించి, శుక్రవారం కొండపాక, పోతిరెడ్డిపల్లి, హిమ్మత్‌నగర్ గ్రామాల శివార్లలో అక్రమంగా ఇసుక నిల్వ చేసి తరలించేందుకు సిద్ధంగా ఉన్నారనే సమాచారం మేరకు వీణవంక పోలీస్ అధికారి ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన దాదాపు 15 ట్రాక్టర్‌ల మేర ఇసుక డంపులను పోలీసులు సీజ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలను




ఉల్లంఘిస్తూ ఇసుకను అక్రమంగా నిల్వ చేసి, రాత్రి వేళల్లో తరలించి అధిక ధరలకు విక్రయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. సీజ్ చేసిన ఇసుక డంపులకు సంబంధించిన పంచనామా నిర్వహించి, తదుపరి చట్టపరమైన చర్యల కోసం తహసీల్దార్‌కి అప్పగించారు అక్రమ ఇసుక తవ్వకాలు, నిల్వలు, రవాణాపై మైనింగ్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, వాహనాలను జప్తు చేస్తామని వీణవంక పోలీసులు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఆవుల తిరుపతి మాట్లాడుతూ... "అక్రమ ఇసుక




దందాపై ఎలాంటి రాజీ ఉండదు. ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే చర్యలను కట్టడి చేస్తాం. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు.ఇసుక అక్రమ రవాణాపై నిరంతర నిఘా కొనసాగుతుందని, ప్రజలు సహకరించి సమాచారం అందించాలని ఆయన కోరారు. తెలంగాణ పత్రిక కథనానికి స్పందించిన అధికారులకు మండల ప్రజలు, మేధావులు, ప్రకృతి ప్రేమికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## వాగులో మహిళ మృతి.. తల్లిగా గుర్తించిన కుమారుడు

ఇల్లంతకుంట జనవరి 2 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలం జవారిపేట గ్రామ శివారులోని వాగులో గుర్తుతెలియని మహిళ శవం ఉన్నట్లు శుక్రవారం ఉదయం సమాచారం అందింది. ఘటనాస్థలికి చేరుకున్న ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహానికి సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో విడుదల చేశారు. ఈ ఫోటోలను చూసిన కరీంనగర్ పట్టణం రామ్‌నగర్‌కు చెందిన భోజ రాజ్‌కుమార్, ఫోటోలలో ఉన్న మహిళ తన తల్లి అని గుర్తించి ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మృతురాలు భోజ భారతి (60), భర్త ఎల్లయ్యగా పోలీసులు గుర్తించారు. మృతురాలు గత కొంతకాలంగా మానసిక అస్వస్థతతో బాధపడుతూ కరీంనగర్‌లో చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇటీవల 15 రోజులుగా గన్నేరువరం గ్రామంలో నివసిస్తున్న తన చిన్న కుమారుడు భోజ మల్లికార్జున్ వద్ద ఉంటూ చికిత్స తీసుకుంటున్నట్లు వెల్లడించారు. డిసెంబర్ 28 మానసిక స్థితి సరిగా లేక ఇంటి నుంచి వెళ్లిపోయిన ఆమె అప్పటి నుంచి కనిపించకుండా



పోయిందని పేర్కొన్నారు.మృతురాలి కుమారుడు భోజ రాజ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

## తాగారు.. చిక్కారు.. కూకట్‌పల్లిలో 163 మంది పై డ్రంకెన్ డ్రైవ్ కేసులు

- ముందే హెచ్చరించిన పోలీసులు
- పట్టించుకోని ప్రజలు

జనవరి 2 తెలంగాణ పత్రిక

మద్యం తాగి వాహనాలు నడపొద్దు.. ప్రమాదాల బారిన పడద్దొంటూ పోలీస్ యంత్రాం గం ఎంత చెప్పిన కొందరు పెడచెవిన పెట్టారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఫుల్‌గా మందు తాగారు. పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డారు. డిసెంబరు 31న జరిపిన వాహన తనిఖీల్లో కూకట్‌పల్లి ట్రాఫిక్ పీఎస్ పరిధిలో 67, కేపీహెచ్‌పీ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో 52, బాలానగర్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో 44, మొత్తం కూకట్‌పల్లి నియోజకవర్గంలో 163 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

**అర్ధరాత్రి వరకు తనిఖీలు..**

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందుస్తు చర్యలు తీసుకున్నారు. కూకట్‌పల్లి నియోజక వర్గంలోని కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, బాలానగర్ ట్రాఫిక్ పోలీసులు బుధవారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అర్ధరాత్రి 12 గంటల వరకు మద్యం దుకాణాలకు అనుమతి ఇవ్వడంతో యువత, పెద్దలు మరింత జోష్‌తో మందు తాగారు. మందుబాబుల ఆగడాలను అరికట్టేందుకు పోలీసులు డ్రంకెన్ డ్రైవ్



టెస్టులు నిర్వహించారు. కూకట్‌పల్లి ట్రాఫిక్ సీఐ తిమ్మప్ప ఆధ్వర్యంలో కైత్లాపూర్‌తో పాటు, ముంబాయి జాతీయ రహదారిలో ఉన్న సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వద్ద ట్రాఫిక్ పోలీసులు డ్రంకన్ డ్రైవ్ చేపట్టారు. కైత్లాపూర్‌లో 28వాహనాలు, కూకట్‌పల్లి సౌత్ ఇండియా వద్ద 6 కార్లు, 1 ఆటో, 59 ద్విచక్రవాహనాలు మొత్తం 67 మంది వాహనదారులపై డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. అదే విధంగా కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో జేఎన్‌టీయూ సర్కిల్ వద్ద, బాలానగర్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో నర్సాపూర్ చౌరస్తా, కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేశారు. కేపీహెచ్‌బీలో 52, బాలానగర్‌లొ 44 మంది మందు తాగి పట్టుబడ్డారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం తాగి వాహనాలు నడపకూడదని పోలీసులు తెలిపారు.

# ఘనంగా మహమ్మద్ అబ్దుల్ కబీర్ నాలుగవ సంస్మరణ సభ

-కబీర్ సేవలను కొనియాడిన వక్తలు

తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 2

దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకుడు దివంగత నేత మహమ్మద్ అబ్దుల్ కబీర్ నాలుగోవ సంస్మరణ సభ మండల కేంద్రంలోని ఉలవల రాంబాబు హోటల్ వద్ద శుక్రవారం కబీర్ స్నేహితులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు కబీర్ ఉదార స్వభావాన్ని గురించి ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు ఈ క్రమంలోనే స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు మాట్లాడుతూ మరణించినా ప్రజల హృదయాలలో జీవించే వ్యక్తులు కొందరే ఉంటారని మరణించిన వ్యక్తికి సంస్మరణ సభలను ఏర్పాటు చేసి ఆయన జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం లోనే ఆయన గొప్పతనం పలువురికి అర్థం అవుతుందని అన్నారు నమ్ముకున్న సిద్ధాంతం కోసం వెనకడుగు వేయని మహా నాయకుడు కబీర్ అని అన్నారు



అనంతరం మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు మాట్లాడుతూ ఆయనను నమ్ముకున్న వారి కోసం తుది శ్వాస వరకు ఆదరాభిమానాలతో జీవించిన మహా నాయకుడు మహమ్మద్ అబ్దుల్ కబీర్ అని అన్నారు వ్యవసాయ రంగంలో ఎందరికో ఆదర్శంగా నిలిచిన మహమ్మద్ అబ్దుల్ కబీర్ కుటుంబానికి పెద్దదిక్కుగా కడవరకు నిలిచారని ఆయన చేసిన సేవలను ఆదర్శంగా తీసుకొని ప్రస్తుతం ఉన్న యువకులు ముందుకు సాగాలని అన్నారు తొలుత కార్యక్రమంలో పాల్గొన్న పలువురు కబీర్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించి పుష్పాంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు షేక్ రహీం, మండల కాంగ్రెస్ నాయకులు చిన్న శెట్టి యుగంధర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అత్తులూరి వెంకట రామారావు, గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీను, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, సేవాదళ్ నాయకులు ఉలవల రాంబాబు, పాస్టర్ దేవయ్య, పాకనాటి శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు షేక్ గోరే, ఎస్సీ సెల్ నాయకులు కందుల వెంకటేశ్వరరావు, ఎలికే ఏసు పాదం, మాజీ సర్పంచ్ సోయం రాజు, వార్డు సభ్యులు ఉయ్యాల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# విప్లవాత్మక నిర్ణయాలకు ఇదే సమయం !

తెలంగాణ పత్రిక :

క్యాలెండర్లు మారుతూ ఉంటాయి. అయితే ప్రజల జీవితాలు ఏ మేరకు మారాయి..ఎంతమేరకు మనం చేసిన పాలన ప్రజల ఇతోధిక అభివృద్ధికి దోహదపడిందో అన్నది పాలకులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఏటేటా ప్రజల జీవనం ఛిద్రం అవుతున్నా, సరైన నిర్ణయాలు తీసుకోక పోవడం వల్ల దేశం నానాటికీ దిగజారి పోతోంది. అన్ని రంగాలు కుదేలవుతున్నాయి. ప్రధానంగా విద్య,వైద్యరంగాల్లో పెనుమార్పులు ఏవీ కానరావడం లేదు. ఇదంతా కేవలం పాలకుల లోపభూయిష్ట నిర్ణయాల కారణంగానే చూడాలి. ప్రభుత్వాలు వస్తున్న ఆదయాలను అభివృద్ధి వైపు కాకుండా ఓటు బ్యాంక్‌కు ఉయోగపడే పథకాలకు మళ్లించడం వల్ల అప్పుల్లో కూరుకుపోతున్నాం. దేశం యావత్తూ ఇదే పరిస్థితి ఉంది. సంక్షేమం పేరుతో చేస్తున్న విన్యాసాల కారణంగా పురోగమనం తగ్గింది. కనీసం రోడ్లు వేయలేని దురవస్థలు చూస్తున్నాం.తెలుగు రాష్ట్రాల్లోనూ పరిస్థితులు ఆందోళనకరంగానే ఉన్నాయి. పరిశ్రమల ఏర్పాటుకానీ, ఉపాధి కల్పన కానీ ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగాలేవు. దీంతో ప్రజల జీవన ప్రమాణాలు ఏమాత్రం పెరగడం లేదు. మరోవైపు పరిశ్రమల పేరు చెప్పి, కార్పొరేట్లకు భూ సంతర్పణ కొనసాగుతోంది. గిట్టుబాటు ధరలు లేక రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రభుత్వ వైద్య రంగాన్ని కార్పొరేట్లకు అప్పచెప్పడానికి పాలకులు పరుగులు తీస్తున్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరించే కుట్రలు ఆగలేదు. 2025లో జరిగిని తీరును చూస్తూ 2026లో ఏదో అద్భుతం జరుగుతుందని అనుకోవడానికి లేదు. నూతన సంవత్సరం 2026లోకి అడుగుపెట్టాం. గత కాలపు అనుభవాలు పాఠాలుగా మార్చుకోవడానికి, గుణపాఠాలు నేర్చుకుని ముందుకు అడుగు వేయడానికి ఇది సరైన సమయం! 2025వ సంవత్సరం మన ముందుంచిన కఠోర వాస్తవాలు నూతన సంవత్సరానికి స్పష్టమైన హెచ్చరికగా నిలుస్తున్నాయి. అసమానతలు ప్రమాదకర స్థాయికి చేరడం, నిరుద్యోగం తీవ్రమవ్వడం, కార్పొరేట్ దురాశలతో ప్రజల జీవనాధారాలు కుదేలవడం, పాలకుల రాజకీయాలు కార్పొరేట్ల లాభాల ఆశలతో జత కలవడం ఇవన్నీ గత ఏడాది సాధారణ ప్రజల జీవితాన్ని నేరుగా ప్రభావితం చేసిన అంశాలు. దేశ సంపదలో నలభై శాతం కేవలం ఒక్క శాతం మంది వద్ద కేంద్రీకృత మవ్వడం, మరోవైపు కోట్లాది మంది కూడు,గూడు,గుడ్డ,విద్య-వైద్యం వంటి మౌలిక అవసరాలు కూడా తీరని దుస్థితి నెలకొంది. ఈ సమస్యలను పరిష్కరించాల్సిన పాలకులు దానికి భిన్నంగా తమ పాలన సాగిస్తున్నారు. విద్య, ఉపాధి రంగాలు అత్యంత దయనీయ స్థితికి చేరాయి. ఇప్పటివరకు అంతో, ఇంతో విశ్వాసం పొందిన న్యాయ వ్యవస్థ గత కాలపు ఖ్యాతి మసకబారుతుండటం ఆందోళనకర పరిణామం. నూతన విద్యావిధానం పేరుతో మూతబడిన బడులు మళ్లీ తెరుచుకోవాలని, చరిత్ర, విజ్ఞానశాస్త్రాలను పెంపొందించాలని, విద్యారంగం శాస్త్రీయ భావనలతో కొత్త పుంతలు తొక్కాలని, వేయి ఆలోచనలు వికసించి భావి తరాల ప్రగతికి బాటలు వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజల జీవనోపాధికి గ్యారంటీ ఇచ్చే ఉద్యోగ, ఉపాధి రంగాలు కొత్త సంవత్సరంలోనైనా పూర్తిస్థాయిలో విరాజిల్లాలన్నది ప్రజల ఆకాంక్ష! గణాంకాల మాయాజాలం కాకుండా, తమ గౌరవాన్ని కాపాడే నిజమైన అభివృద్ధి జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆర్థిక సంస్కరణలతో ఇప్పటికే అరకొరగా మారిన కార్మిక హక్కులను లేబర్‌కోడ్‌లతో పూర్తిగా దిగమింగడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఎపి రాజధాని అమరావతి నగర నిర్మాణం ఇంకా భూమి చుట్టే తిరుగోతంది. రెండేళ్లు కావస్తున్నా ఉన్న భూమితో సరిపెట్టుకోకుండా రియల్ వ్యాపారం వైపు చంద్రబాబు పరుగులు తీస్తున్నారు. వెనుకబడిన ప్రాంతాలకు నిధులు, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం వంటివి జవాబులేని ప్రశ్నలుగానే మిగిలాయి. ఈ వైఫల్యాలను ప్రశ్నించి, ప్రజలకు న్యాయం కోసం గళమిప్పే శక్తుల గొంతు నొక్కడానికి ప్రభుత్వం బరితెగించడం చూస్తున్నాం. ఇకపోతే దేశంలో దళితులు, ఆదివాసులు, మహిళలు ఎదుర్కొంటున్న దాడులకు ముగింపు పలికి, సమానత్వం నిజంగా అమలుకావాలన్నది ప్రజల ఆకాంక్ష. జల్, జంగల్, జమీన్‌పై కార్పొరేట్ ఆక్రమణలు ఆగాలి. అటవీ భూముల రక్షణ, గిరిజనుల హక్కుల పరిరక్షణ జరగాలి. పట్టణాల్లో కాలుష్యం, కొండల విధ్వంసం, ప్రక తి వనరుల దోపిడీ వంటివి కేవలం పర్యావరణ సమస్యలు కావు. ఇవి జీవన, సామాజిక న్యాయ సమస్యలు. సామాన్యులను పట్టం కట్టే పర్యావరణ న్యాయంవైపు దేశం మళ్లాల్సింది. దేశ ఎన్నికల ప్రక్రియ నూతన ఏడాదిలోనైనా నిజమైన, నిష్పక్షపాతపు ప్రజాస్వామ్యంగా మార్చాలి. దొంగ ఓట్లను, చోరబాటుదారుల ఓట్లను తొలగించాల్సిందే. అలాగే ఉచిత పథకాలను తగ్గించి, అభివృద్ధికి నిధులు వెచ్చించాలి. అదేపనిగా లెక్కుకు మించి పెన్షన్లు, తెల్ల రేషన్ కార్డులను తొలగించాలి. కొత్త సంవత్సరం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ఆశావహ మలుపు తీసుకునేలా కార్యాక్రమాలను విస్తరించాలి. కేవలం పేదలకు మాత్రమే నేరుగా పథకాలు అందించాలి. దుబారా పథకాలను తగ్గించాలి. అప్పుడే దేశం బాగుపడగలదు.

# ఇవిఎంలపై దుమారం వేళ కర్నాకలో ఊహించని షాక్

-ఇవిఎంల పనితీరుపై జనం సంతృప్తి వ్యక్తం

-రాహుల్ తరచూ విమర్శలపై బిజెపి ఫైర్

తెలంగాణ పత్రిక :

ఇవిఎంలపై దుమారం రేపుతున్న కాంగ్రెస్‌కు అశనిపాతం లాంటి అనుభవం ఎదురయ్యింది. అది కూడా తమ పార్టీ అధికారంలో ఉన్న కర్నాటక నుంచే రావడం విశేషం. ఎన్నికల పక్రియలో విశ్వసనీయత, ఈవీఎంల పనితీరుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తరచూ విమర్శలు వ్యక్తం చేస్తోన్న వేళ.. కర్ణాటకలో చేపట్టిన ఓ ప్రభుత్వ సర్వే ఫలితాలు చర్చనీయాంశంగా మారాయి. ఆ సర్వేలో రాష్ట్రంలోని మెజార్టీ ప్రజలు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ లను విశ్వసిస్తున్నట్లు తేలింది. దీంతో రాహుల్ గాంధీపై భాజపా విమర్శలు గుప్పించింది. ఇవిఎంలను తప్పు పట్టడం ద్వారా రాహుల్ రాజకీయం బయటపడిందని విమర్శలకు పదను పెట్టింది. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికలపై కర్ణాటక ప్రభుత్వ ఏజెన్సీ కేఎంఈఏ కర్ణాటక మానిటరింగ్ అండ్ ఎవల్యూషన్ అథారిటీ గతేడాది ఆగస్టులో సర్వే నిర్వహించింది. ఆ రిపోర్ట్‌ను తాజాగా విడుదల చేసింది. దీని ప్రకారం..ఈవీఎంలు విశ్వసించదగినవేనని 83.61శాతం మంది వెల్లడించినట్లు తేలింది. ఇక, ఈ యంత్రాలు కచ్చితమైన ఫలితాలను ఇస్తాయని

69.39 శాతం మంది అంగీకరించినట్లు నివేదిక తెలిపింది. దేశవ్యాప్తంగా ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిగాయని 91.31 శాతం విశ్వసించినట్లు సర్వే పేర్కొంది. ఈ సర్వేలో 102 అసెంబ్లీ నియోజవర్గాలకు చెందిన దాదాపు 5,100 మంది పాల్గొన్నారు. బెంగళూరు, బెళగావి, కలబురగి, మైసూరు డివిజన్లలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలను సర్వే చేసి ఈ నివేదిక రూపొందించారు. ఈ సర్వే ఫలితాలపై కర్ణాటక ప్రతిపక్ష నేత, భాజపా నాయకుడు ఆర్.అశోక్ స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, ఈవీఎంలు నమ్మదగినవి కావని గత కొన్నేళ్లుగా రాహుల్ గాంధీ ఒకే పాట పాడుతున్నారు. మన సంస్థలను ఆయన విశ్వసించడం లేదు. కానీ, ఆయన మాట తప్పని కర్ణాటక రుజువు చేసింది. ఎన్నికలను, ఈవీఎంలను, మన ప్రజాస్వామ్య పక్రియను ప్రజలు నమ్ముతున్నారు. ఈ సర్వే కాంగ్రెస్‌కు చెంపపెట్టు. ప్రజాభిప్రాయం ఎలా ఉందో తెలిసినా.. సిద్ధరామయ్య ప్రభుత్వం మాత్రం స్థానిక ఎన్నికలను బ్యాలెట్ విధానంలో నిర్వహిస్తామని ప్రకటించడం హాస్యాస్పదం అన్నారు.

## త్రాగు నీటి కోసం అల్లాడుతున్న ఒకటో వార్డు ప్రజలు

చిలుకూరు జనవరి02: ( తెలంగాణ పత్రిక )



మండల కేంద్రం లోని ఒకటవ వార్డు లోని మొదటి బజారు ప్రజలు త్రాగు నీరు లేక శు క్రవారం బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. గత రెండు నెలలుగా నీటి సరఫరా సక్రమంగా రావడం లేదు నీళ్ల కొరతతో ప్రజలు అల్లాడుతున్నారు దానికి తోడు మిషన్ భగీరథ నీళ్లు కూడా గ్రామానికి రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య అధికారుల దృష్టికి వెల్లిన ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు ఇప్పటికైనా నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ మరియు వార్డు నుండి ఎన్నుకోబడిన సభ్యుడు ఉప సర్పంచ్ ఈ సమస్య గురించి ఇప్పటికైనా అధికారుల స్పందించి తక్షణమే తాగునీటి సదుపాయం కల్పించాలని వార్డు ప్రజలు డిమాండ్ చేశారు.

## శబరిమల బంగారం చోరీ వ్యవహారం

-దొరికింది తక్కువే అన్న అనుమానంలో సిట్

-మరింత లోతుగా దర్యాప్తునకు రంగం సిద్ధం



తెలంగాణ పత్రిక :

శబరిమల ఆలయ పునరుద్ధరణ పనుల్లో చోరీకి గురైన బంగారంలో ఇప్పటివరకు దొరికినదానికంటే ఇంకా ఎక్కువే పోయి ఉంటుందని ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ అనుమానిస్తోంది. ఇప్పటి వరకుఎ రికవరీ జరిగిన సొత్తు విలును అంచనా వేస్తున్నారు. ఇంకా ఎక్కడెక్కడ ఉందా అని ఆరా తీస్తున్నారు. ముగ్గురు నిందితుల్ని తమ కస్టడీకి అప్పగించాల్సిందిగా కోరుతూ కొల్లం విజిలెన్స్ కోర్టుకు సమర్పించిన దరఖాస్తులో సిట్ ఈ అనుమానం వ్యక్తం చేసింది. 2019లో బంగారం పూత పూసిన రాగి రేకులను ఎలక్ట్రో ప్లేటింగ్ కోసం స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు అప్పగించారని సిట్ తన పిటిషన్‌లో పేర్కొంది. ఆ ప్లేట్ల మొత్తం బరువు 42.100 కేజీలు కాగా ఎలక్ట్రోప్లేటింగ్ పక్రియ పూర్తైన తర్వాత మిగిలిన బంగారాన్ని నిందితులు మింగేశారని అభియోగం. ద్వారపాలక విగ్రహాల నుంచి, వాటికి సమీపంలోని రెండు స్తంభాల నుంచి బంగారం పూసిన రేకుల్ని తొలగించారని, గర్భగుడి ద్వారం నుంచి ఇలాంటి ఏడు రేకులు తొలగించి వాటికి బంగారు పూత తిరిగి పూశారని సిట్ కోర్టుకు తెలిపింది. గర్భగుడి నుంచి తొలగించిన ప్లేట్లలో రెండింటిపై విష్ణుమూర్తి దశావతారాలు చెక్కి ఉన్నాయని వివరించింది. ఎలక్ట్రోప్లేటింగ్ అనంతరం ఉన్నికృష్ణన్ పొట్టి తనకు 474.90 గ్రాముల బంగారం ఇచ్చాడని గోవర్ధన్ అనే మరో నిందితుడు తెలియజేసి ఆమేరకు సిట్‌కు బంగారం అప్పగించాడు. ద్వారపాలక విగ్రహాలపై ఉన్న బంగారు పూసిన రాగి ప్లేట్లపై వాస్తవానికి ఇంకా ఎక్కువ పరిమాణంలో బంగారం ఉందని సిట్ వెల్లడించింది. ఈ కేసులో బంగారాన్ని దొంగిలించిన వ్యక్తి, కొన్న వ్యక్తి కూడా కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీని ఎలా కలవగలిగారని ముఖ్యమంతి పినరయి విజయన్ ప్రశ్నించారు. ఈ కేసు దర్యాప్తు కేరళ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతోందని, కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నట్లు తన కార్యాలయ జోక్యమేమీ లేదని స్పష్టంచేశారు. సిట్ దర్యాప్తుపై ఇంతవరకు ఎలాంటి ఫిర్యాదులు లేవన్నారు.

## పుతిన్ నివాసంపై డ్రోన్ దాడులు

-అమెరికాకు ఆధారాలు సమర్పించిన రష్యా

-ట్రంప్ చర్యలకు విఘాతంగా మారిన పరిస్థితులు

తెలంగాణ పత్రిక :

యుద్ధం ముగించేందుకు ప్రయత్నాలు జరుగుతుండగా.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇల్లే లక్ష్యంగా డ్రోన్ దాడులు జరగడం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఇది ఉద్రిక్తతలను మరింత పెంచేదిగా మారింది. ఉక్రెయిన్ దళాలు ఈ దాడికి పాల్పడ్డాయంటూ రష్యా ఆరోపించిన సంగతి తెలిసిందే. వీటిని పలు దేశాలు ఖండిస్తున్న నేపథ్యంలో.. దాడి నిజమేనని నిరూపించుకునే పనిలో పడింది రష్యా. ఇందులోభాగంగా దాడికి సంబంధించి లభ్యమైన కొన్ని ఆధారాలను అమెరికాకు అందజేసింది. ఈ మేరకు ఆ దేశ రక్షణ మంత్రిత్వశాఖ ఓ వీడియో విడుదల చేసింది. రష్యా సైనిక నిఘా సంస్థ అధిపతి అడ్మిరల్ ఇగోర్ కోస్ట్యుకోవ్ మాస్కోలోని యూఎస్ మిలిటరీ అటాచ్ అధికారులతో భేటీ అయ్యారు. ఈసందర్భంగా కోస్ట్యుకోవ్ మాట్లాడుతూ.. దాడికి ఉపయోగించిన మానవరహిత విమానం శకలాలను తాము కనుగొన్నట్లు తెలిపారు. తమ దళాలు కూల్చివేసిన అనేక డ్రోన్లలోని నేవిగేషన్ వ్యవస్థలు చెక్కుచెదరకుండా ఉన్నాయన్నారు. వీటిని తమ ప్రత్యేక నిపుణులతో పరిక్షించగా.. డ్రోన్ల దాడి లక్ష్యం నోవ్‌గొరొడ్ ప్రాంతం లోని పుతిన్ నివాసమేనని నిర్ధరణ అయ్యిందన్నారు. ఈ సందర్భంగా ఆ వివరాలన్నింటినీ కోస్ట్యుకోవ్ అమెరికాకు అప్పగించారు. ఇక, ఉక్రెయిన్ ఈ దాడి చేసిందంటూ రష్యా చేస్తున్న ఆరోపణలను ఆ దేశం ఖండించింది. నాటో దేశాలు కూడా మాస్కోకు మద్దతివ్వలేదు. మరోవైపు కీవ్ దాడికి యత్నించినట్లు ఎలాంటి ఆధారాలు లేవని యూఎస్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ కూడా వెల్లడించినట్లు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో దాడి ఆధారాలను రష్యా అమెరికాకు ఇవ్వడం గమనార్హం. ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం ముగించడానికి చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఈ దాడితో అమెరికాకు కూడా మింగుడుపడడం లేదు. ఇది ట్రంప్ తీసుకున్న చర్యలకు విఘాతంగా మారనుంది.